పేజీలు :12
వేల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 121 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) ఆదివారం 02-8-2026 పేజీలు 12 వేల 5/-

## స్వాతంత్ర్యం అంటే అపరిమిత స్వేచ్ఛ కాదు

### ఎన్ఎస్ఏ అజిత్ దోభాల్ వ్యాఖ్య

**న్యూఢిల్లీ, జులై 1మీడియా టుడే**



నీట్ పేపర్ లీక్‌పై జెన్ జీ నిరసనల నేపథ్యంలో జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) అజిత్ దోభాల్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. స్వాతంత్ర్యం అంటే ఇష్టారీతిన వ్యవహరించగలిగే అపరిమిత స్వేచ్ఛ కాదని అన్నారు. పూణెలో హోంమంత్రి అమిత్ షా చేతుల మీదుగా లోకమాన్య తిలక్ జాతీయ అవార్డు స్వీకరించిన అనంతరం దోభాల్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. స్వాతంత్ర పోరాటం నాటి త్యాగాలు, విలువలకు యువత ప్రతిబింబంగా నిలవాలని అన్నారు. వ్యక్తులకు స్వేచ్ఛతో పాటు సమాజం, దేశం విషయంలో బాధ్యతలు కూడా ఉంటాయన్న విషయాన్ని అర్థం చేసుకోవాలని అన్నారు. 'భారత్ గతంలో కూడా ఇలాగే ఉండేదని కొందరు యువత అనుకుంటూ ఉండవచ్చు. లేదా స్వాతంత్ర్యం అంటే ఇష్టారీతిన వ్యవహరించగలిగే అపరిమిత స్వేచ్ఛ అని పొరపాటుపడుతూ ఉండొచ్చు. కానీ స్వాతంత్రం అంటే అది కాదు' అని అన్నారు. ప్రజాస్వామిక స్వేచ్ఛతో పాటు దేశం పట్ల బాధ్యత కూడా కలిగి ఉండాలని సూచించారు. స్వాతంత్ర సమర యోధుడు బాల గంగాధర్ తిలక్ జీవితం నుంచి యువత స్ఫూర్తి పొందాలని సూచించారు. 'ఆయన చెప్పిన విషయాల గురించి యువత లోతుగా ఆలోచించాలి. భారత భవిష్యత్తు, జాతి నిర్మాణం గురించి ఆయనకున్న ఆలోచనల గురించి తెలుసుకోవాలి' అని అన్నారు. అవార్డు ప్రదానం సందర్భంగా హోం మంత్రి అమిత్ షా అజిత్ దోభాల్‌పై ప్రశంసలు కురిపించారు. భారత విదేశాంగ విధానం, జాతీయ భద్రతా విధానాలను ఆయన బలోపేతం చేశారని అన్నారు. జాతీయ భద్రతకు సంబంధించి ప్రధాని తీసుకునే ప్రతి నిర్ణయం వెనుక దోభాల్ పాత్ర, సూచనలు ఉంటాయని అన్నారు. చరిత్రలో దోభాల్‌కంటూ ఒక బంగారు పేజీ ఉంటుందని వ్యాఖ్యానించారు.

## భోగాపురం విమానాశ్రయం ప్రారంభం

- మోదీ చేతుల మీదుగా ప్రారంభోత్సవం
- ఉత్తరాంధ్రకు అంతర్జాతీయ గేట్వే
- బొబ్బిలి వీణతో ప్రధానికి సత్కారం
- థింసా నృత్యం ప్రత్యేక ఆకర్షణ



**భోగాపురం, ఆగస్టు 1: మీడియా టుడే**

ఉత్తరాంధ్ర అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలిచే భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాసవర్మ, అశోక్ గజపతిరాజు తదితరులు పాల్గొన్నారు. విమానాశ్రయ ప్రారంభోత్సవం అనంతరం ప్రధాని మోదీ టెర్మినల్ భవనాన్ని సందర్శించి అక్కడ ఏర్పాటు చేసిన ఆధునిక సౌకర్యాలను పరిశీలించారు. విమానాశ్రయం నిర్మాణ విశేషాలు, ప్రయాణికులకు అందుబాటులో ఉంచిన సదుపాయాలు, భవిష్యత్ విస్తరణ ప్రణాళికల గురించి జీఎంఆర్ గ్రూపు ఛైర్మన్ జి. మల్లిఖార్జునరావు, బిజినెస్ ఛైర్మన్ జీబీఎస్ రాజు ప్రధానికి వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉత్తరాంధ్ర సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచే బొబ్బిలి వీణను ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి బహూకరించి ఘనంగా సత్కరించారు. ఉత్తరాంధ్ర కళా సంప్రదాయాన్ని ప్రతిబింబించే ఈ కానుక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అంతకుముందు సభా ప్రాంగణానికి ఓపెన్ టాప్ జీపులో చేరుకున్న ప్రధాని మోదీ మార్గమధ్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలను వీక్షించారు. గిరిజన సంప్రదాయ కళారూపాలతో కళాకారులు, విద్యార్థులు ఆకట్టుకోగా, ప్రధాని వారికి అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఇటీవల గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన థింసా నృత్య ప్రదర్శన ఈ కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. వేలాది మంది గిరిజన యువతులు ఏకకాలంలో ప్రదర్శించిన థింసా నృత్యాన్ని ప్రధాని ఆసక్తిగా వీక్షించి అభినందించారు. కార్యక్రమానికి హాజరైన ప్రజలు చప్పట్లతో కళాకారులను ప్రోత్సహించారు. భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభంతో ఉత్తరాంధ్రలో పారిశ్రామిక, పర్యాటక, వాణిజ్య రంగాలకు కొత్త ఊపు లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులతో నిర్మించిన ఈ విమానాశ్రయం రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కీలక కేంద్రంగా మారుతుందని అధికారులు పేర్కొన్నారు.

### ధరణి అక్రమాలపై ఉక్కుపాదం..

**ఫాస్ట్‌ట్రాక్ విచారణ: మంత్రి పొంగులేటి**



**హైదరాబాద్, ఆగస్టు 01: మీడియా టుడే**

గత ప్రభుత్వ హయాంలో 'ధరణి' పోర్టల్ వేదికగా జరిగిన భూ అక్రమాలపై ప్రభుత్వం తీవ్రస్థాయిలో దృష్టి సారించిందని రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. త్వరలోనే ఫాస్ట్‌ట్రాక్ విచారణ ద్వారా బాధ్యులపై ఉక్కుపాదం మోపుతామని తెలిపారు. విలేకరులతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. ధరణి నుంచి నేటి 'భూభారతి' వరకు జరిగిన ప్రతి లావాదేవీపై సమగ్ర విచారణ జరుపుతామని, పేదల భూములను కాజేసిన ఎంతటివారినైనా వదిలి పెట్టేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వం కొత్తగా ఒక్క అంగుళం భూమిని కూడా నిషేధిత జాబితా (ప్రొహిబిటెడ్ లిస్ట్) లో చేర్చలేదని, గతంలో పెట్టిన జాబితాపై సమగ్ర పరిశీలన జరుగుతోందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 276 గ్రామాల్లో రీ సర్వే పూర్తయిందని వెల్లడించారు. ఇకపై ప్రతి సర్వే నంబర్‌కు ఆధార్ తరహాలో ప్రత్యేకమైన 'భూధార్' సంఖ్యను కేటాయించనున్నట్లు తెలిపారు.

## పేపర్ లీకేజీలతో విద్యార్థుల భవిష్యత్ దెబ్బతింటోంది

- విద్యార్థులకు క్షమాపణ కాదు.. ప్రధాని క్షమాపణ చెప్పాలని రాహుల్ గాంధీ డిమాండ్
- పరీక్షల రద్దుతో కుటుంబాలు తీవ్ర వేదన అనుభవిస్తున్నాయని వ్యాఖ్య
- విద్యా వ్యవస్థలో సంస్కరణలు అవసరమని పిలుపు



**న్యూఢిల్లీ, ఆగస్టు 1 : మీడియా టుడే**

దేశంలోని విద్యా వ్యవస్థ, పేపర్ లీకేజీ ఘటనలపై లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. పేపర్ లీకేజీలు, పరీక్షల రద్దుతో విద్యార్థులు, వారి కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రుల బాధ కంటే పెద్ద వేదన మరొకటి ఉండదని రాహుల్ గాంధీ అన్నారు. ప్రతి విద్యార్థి వెనుక ఒక కుటుంబం ఉంటుందని, పేపర్ లీకేజీలు, పరీక్షల రద్దు కారణంగా వారి ఎన్నో సంవత్సరాల కృషి ఒక్కసారిగా వృథా అవుతోందని పేర్కొన్నారు. నిజాయితీగా చదువుకోవాలని విద్యార్థులకు చెబుతున్నప్పటికీ, వ్యవస్థ మాత్రం వారిపట్ల నిజాయితీగా వ్యవహరించడం లేదని రాహుల్ గాంధీ విమర్శించారు. పేపర్ లీకేజీలతో విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటున్నా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమైందని ఆరోపించారు. పేపర్ లీకేజీలతో నష్టపోయిన విద్యార్థులను లేదా వారి కుటుంబాలను ప్రధానమంత్రి ఇప్పటివరకు కలవలేదని రాహుల్ గాంధీ అన్నారు. విద్యార్థులను క్షమిస్తానని చెప్పడం కంటే, వారి భవిష్యత్తు దెబ్బతిన్నందుకు ప్రధాని దేశ విద్యార్థులకు క్షమాపణ చెప్పాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత, విశ్వసనీయతను పెంపొందించేలా విద్యా వ్యవస్థలో సమగ్ర సంస్కరణలు చేపట్టాలని రాహుల్ గాంధీ కోరారు. విద్యార్థుల భవిష్యత్తును రక్షించే దిశగా కేంద్ర ప్రభుత్వం మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. విద్యార్థుల కష్టం, వారి కుటుంబాల ఆశయాలను కాపాడే విధంగా పరీక్షల నిర్వహణ వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని రాహుల్ గాంధీ పునరుద్ఘాటించారు. పేపర్ లీకేజీలను పూర్తిగా అరికట్టే చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## కాళేశ్వరం భద్రతే ప్రభుత్వానికి తొలి ప్రాధాన్యం: ఉత్తమ్ కుమార్ రెడ్డి



**పెద్దపల్లి, ఆగస్టు 1: మీడియా టుడే**

బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో నిర్మాణ లోపాల వల్లే సమస్యలు తలెత్తాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. పెద్దపల్లిలో జిల్లాలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టు, మేడిగడ్డ బ్యారేజ్, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టు, ఎల్లంపల్లి ప్రాజెక్టుపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఎస్ఆర్ఎస్పి, కడెం, ఎల్లంపల్లి వంటి ప్రధాన ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నిర్మించామని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఎల్లంపల్లి ప్రాజెక్టు పూర్తిగా దృఢంగా ఉందని, అయితే బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన మేడిగడ్డ, కాళేశ్వరం ప్రాజెక్టుల్లో నిర్మాణ లోపాల కారణంగ సమస్యలు తలెత్తాయని విమర్శించారు. ఎల్లంపల్లి పంపులను ఆన్ చేసి మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తిపోశామని బీఆర్ఎస్ ప్రచారం చేసుకుందని, కానీ వాస్తవ పరిస్థితులు అందరికీ తెలుసని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. 'జాతీయ డ్యామ్ భద్రతా సంస్థ నివేదికల ఆధారంగానే ప్రస్తుతం బ్యారేజీల్లో నీటి నిల్వలను పరిమితం చేస్తున్నాం. కన్నెపల్లి పంపులను వెంటనే ఆన్ చేయాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేయడం విడ్డూరంగా ఉంది. సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ ప్రాజెక్టుల ఫౌండేషన్ సక్రమంగా లేదు. ఐఐటీ బాంబే, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనల మేరకు వచ్చే వర్షాకాలం వరకు నీటి నిల్వలను నియంత్రిస్తాం. భద్రతా సూచనలను విస్మరించి నీటిని నిల్వ చేస్తే డ్యాం దిగువన ఉన్న గ్రామాలకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంది. అలాంటి పరిస్థితుల్లో బాధ్యత ఎవరు వహిస్తారు' అని అన్నారు.

## 'కొలీజియం' వ్యవస్థ నిర్ణయాల్లో పారదర్శకత లోపిస్తోంది..

### సుప్రీంకోర్టు జడ్జి కీలక వ్యాఖ్యలు..



**న్యూఢిల్లీ, ఆగస్టు1 : మీడియా టుడే**

న్యాయమూర్తులను నియమించే 'కొలీజియం' వ్యవస్థ నిర్ణయాల్లో పారదర్శకత లోపిస్తోందని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ఆందోళన వ్యక్తం చేశారు. కొలీజియం తీసుకునే నిర్ణయాల వెనుక గల కారణాలను బహిరంగపరచకపోవడం వల్ల న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసం దెబ్బతింటుందని అన్నారు. అర్హత లేని వ్యక్తులు న్యాయవ్యవస్థలోకి ప్రవేశించడానికి దారితీస్తుందని ఆయన హెచ్చరించారు. శనివారం ఢిల్లీలో విధి థింక్-ట్యాంక్ నిర్వహించిన చర్చా కార్యక్రమంలో జస్టిస్ ఉజ్జల్ భుయాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ప్లేటో నుంచి బెంతమ్ వరకు అందరూ చెప్పినట్లు.. కోర్టులలో ఏం జరుగుతోంది? తమ న్యాయమూర్తులు ఎవరు? వారు ఎలాంటి తీర్పులు ఇస్తున్నారు? అని తెలుసుకునే పూర్తి హక్కు దేశ పౌరులకు ఉంది. ఈ సమాచారమంతా ప్రజలకు అందుబాటులో ఉండాలి. 2023లో సౌరభ్ కిర్పాల్‌ను ఢిల్లీ హైకోర్టు జడ్జిగా సిఫార్సు చేసినప్పుడు కొలీజియం చాలా స్పష్టమైన కారణాలను వెల్లడించింది'.. 'అయితే, సౌరభ్ కిర్పాల్‌ను కొలీజియం సిఫార్సు చేసి మూడేళ్లు గడిచినా ఆయన నియామకం ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉంది. కారణాలను వెల్లడించకపోవడం వల్ల సమర్థులైన, నిజాయితీ గల న్యాయమూర్తులకు అన్యాయం జరుగుతుంది. ఎలాంటి అర్హత లేని వ్యక్తులు వ్యవస్థలోకి రావడం వల్ల, వారు భవిష్యత్తులో రాజ్యాంగ విలువలకు విరుద్ధంగా ఒక వర్గం ప్రజలను కించపరిచే వ్యాఖ్యలు చేసే ప్రమాదం ఉంది' అని జస్టిస్ భుయాన్ హెచ్చరించారు.

## పెద్దసూరారంలో అభివృద్ధికి ఊతం

- అభివృద్ధి పనులను సమీక్షించిన మంత్రి కోమటిరెడ్డి
- సబ్‌స్టేషన్, సీసీ రోడ్లకు కీలక ప్రకటనలు
- మహిళా సంఘాలకు రూ.2.5 కోట్ల రుణాలు
- ఇందిరమ్మ ఇళ్ల పనులు వేగవంతం చేయాలని ఆదేశం



**నల్లగొండ, ఆగస్టు 1 మీడియా టుడే**

నల్లగొండ మండలం పెద్దసూరారం గ్రామపంచాయతీలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శనివారం సమీక్షించారు. అనంతరం గ్రామస్తులతో సమావేశమై గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు కీలక ప్రకటనలు చేశారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి పనులను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రాష్ట్రవ్యాప్తంగా రూ. 20 వేల కోట్ల వ్యయంతో రోడ్లు, భవనాల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల విస్తరణ ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని చెప్పారు. పెద్దసూరారం గ్రామానికి కొత్త విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు చేసినట్లు మంత్రి ప్రకటించారు. సెప్టెంబర్ నెలలో శంకుస్థాపన చేసి మూడు నుంచి నాలుగు నెలల్లో నిర్మాణాన్ని పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామంలో రూ. 60 లక్షల వ్యయంతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి కూడా ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి చెప్పారు. పెద్దసూరారం మహిళా సంఘాలకు ఆగస్టు 15న రూ. 2.5 కోట్ల రుణాల చెక్కులు అందజేయాలని అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాలు చిన్న పరిశ్రమలు, రైస్‌మిల్లులు వంటి ఉపాధి ఆధారిత సంస్థలను ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. చిన్నసూరారం-పెద్దసూరారం మధ్య రైస్‌మిల్లు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని, నల్లగొండ, కనగల్, తిప్పర్తి మండలాల్లో కూడా రైస్‌మిల్లుల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని మంత్రి కోరారు. గుడిసెల్లో నివసిస్తున్న ప్రతి అర్హ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. అర్హులందరికీ రేషన్ కార్డులు అందిస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా కోట్లాది మందికి సన్నబియ్యం పంపిణీ జరుగుతోందని తెలిపారు. ప్రతి వారం గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జానమ్మ, ఉప సర్పంచ్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అప్పుల భారం తట్టుకోలేక కూరగాయల వ్యాపారి బలవన్మరణం

**తీవ్ర మానసిక ఒత్తిడితో ఇంట్లో ఉరివేసుకున్న వ్యాపారి.. భార్య ఫిర్యాదుతో కేసు నమోదు**



**ఉప్పల్, ఆగస్టు 1 (మీడియా టుడే ప్రతినిధి):** అప్పుల భారం, ఆర్థిక ఇబ్బందులతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురైన ఓ కూరగాయల వ్యాపారి ఇంట్లో ఉరివేసుకుని బలవన్మ రణానికి పాల్పడిన ఘటన మల్లాపూర్‌లో చోటు చేసుకుంది .పోలీసుల వివరాల ప్రకారం, వెంకటరమణ కాలనీకి చెందిన భోగిమి రామేశ్వర్ (40) కూరగాయల వ్యాపారం చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. గత కొన్ని నెలలుగా అప్పుల భారంతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురైనట్లు తెలిసింది.మృతుడి భార్య భోగిమి రేణుక ఇచ్చిన ఫిర్యాదు మేరకు, భర్త అప్పులు తీర్చేందుకు ఆమె జూలై 26న తన తండ్రి వద్ద నుంచి రూ.30 వేల రూపాయలు తీసుకువచ్చింది. ఆ మొత్తం సరిపోక జూలై 30న ఈసీఐఎల్‌లో నివసించే తన బంధువు సరోజ ఇంటికి అదనపు ఆర్థిక సహాయం కోసం వెళ్లింది.జూలై 31న సాయంత్రం 4 గంటల సమయంలో భర్తతో ఫోన్‌లో మాట్లాడి, డబ్బు ఏర్పాటు చేశానని, రాత్రికి ఇంటికి వస్తానని తెలిపింది. అనంతరం రాత్రి 8.30 గంటల సమయంలో బంధువు శ్రీకాంత్ ఫోన్ చేసి రామేశ్వర్ ఉరివేసుకున్నాడని సమాచారం అందించాడు.వెంటనే ఇంటికి చేరుకున్న రేణుక, ఇంటి కిటికీ గ్రిల్‌కు చున్నీతో ఉరివేసుకుని ఉన్న భర్తను స్థానికులు అప్పటికే కిందకు దించినట్లు గుర్తించింది. సమాచారం అందుకున్న పోలీసులు, 108 అంబులెన్స్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని పరీక్షించగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.అప్పుల భారం, వాటి వల్ల ఏర్పడిన తీవ్ర మానసిక ఒత్తిడిని తట్టుకోలేకే రామేశ్వర్ ఈ నిర్ణయం తీసుకున్నాడని, ఈ ఘటనలో ఎవరి ప్రమేయంపైనా తనకు ఎలాంటి అనుమానం లేదని రేణుక ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# గోదావరి వరద శాంతించాలని ప్రత్యేక పూజ

**చీకుపల్లి--పెద్దగొల్లగూడెం దెబ్బతిన్న డైవర్షన్ రోడ్డును పరిశీలిన.**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,**

**గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క.**

**ములుగు జిల్లా వాజేడు మండలం ఆగష్టు01(మీడియా టుడే)**

గోదావరి వరద శాంతించాలనిశనివారం వాజేడు మండలం లోని ముళ్ళకట్ట - పూసూరు వంతెన వద్ద రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క ,జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటిడిఏ పిఓ లెనిన్ వస్సల్ టోప్పో లతో కలిసి పరిశీలించి గోదావరి వరద శాంతించాలని ప్రత్యేక పూజ చేశారు. అనంతరం చీకుపల్లి --పెద్దగొల్లగూడెం గ్రామాల మధ్య ఇసుకవాగు వంతెన వద్ద భారీ వర్షాలకు దెబ్బతిన్న డైవర్షన్ రోడ్డును పరిశీలించి, పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.గోదావరి నది వరద ప్రవాహంపై అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, బ్యాక్ వాటర్ ద్వారా గ్రామాలు కాలనీలు ముంపుకు గురైతే వెంటనే ఆ కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం ఏ ఎస్ పి మనన్ భట్, గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోతు



రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి,ఆర్డీవో కృష్ణవేణి, తహసిల్దార్, ఎం పి డి ఓ, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పరివాహక ప్రాంత ప్రజలకు శాశ్వత రక్షణ కల్పిస్తున్నాం

**వరదలపై జిల్లా యంత్రాంగం అప్రమత్తం.. ముందస్తు చర్యలతో నష్టాల నివారణ.**

**లోతట్టు ప్రాంత ప్రజలకు పునరావాసం, ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు చర్యలు.**

**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క.**



**ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం(రామన్నగూడెం)ఆగష్టు01(మీడియా టుడే)**

గోదావరి పరివాహక ప్రాంత ప్రజలకు శాశ్వత రక్షణ కల్పిస్తున్నామని, వరదలపై జిల్లా యంత్రాంగం నిరంతరం అప్రమత్తతో ముందస్తు చర్యలతో నష్టాలను నివారణ చేయడం జరిగిందని, లోతట్టు ప్రాంత ప్రజలకు పునరావాసం, ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు.శనివారం ఏటూరు నాగారం మండలం కేంద్రం లోని రామన్నగూడెం పుష్కర ఘాట్ వద్ద గోదావరి నది వరద ప్రవాహాన్ని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటిడిఏ పిఓ లెనిన్ వస్సల్ టోప్పో లతో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ గత రెండు రోజులుగా తెలంగాణ తో పాటు మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి నది ఉప్పొంగుతున్న సందర్భంగా జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా పనిచేస్తోందని తెలిపారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఐటిడిఏ పిఓ, సాగునీటి శాఖ అధికారులు, ఇతర శాఖల అధికారుల తో సమన్వయం చేసుకుంటూ ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామని అన్నారు. గత రెండేళ్లుగా ములుగు జిల్లాలో ప్రత్యేక వరద నిర్వహణ కమిటీని ఏర్పాటు చేసి, వాగులు, గోదావరి పరివాహక ప్రాంతాలు, ముంపు గ్రామాల్లో ప్రత్యేక అధికారులను నియమించి పరిస్థితిని నిరంతరం పరిశీలిస్తున్నామని వివరించారు.గోదావరి మూడో ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరుకున్నప్పటికీ ముందస్తు చర్యల కారణంగా ఎలాంటి నష్టం జరగలేదన్నారు. రెండు నెలల క్రితమే గోదావరి పరివాహక ప్రాంతాల్లో జిల్లా ఉన్నత అధికారులతో, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పర్యటించి అవసరమైన జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. గతంలో రామన్నగూడెంలోకి వరద నీరు చేరేదని, ఈసారి ముందస్తు చర్యలతో ఆ ప్రమాదాన్ని నివారించగలిగామని పేర్కొన్నారు.రామన్నగూడెం, మంగపేట ప్రాంతాల్లో కరకట్ట నిర్మాణ పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని, సుమారు 800 మీటర్ల మేర పనులు పూర్తయ్యాయని తెలిపారు. ప్రజలు వరదలు, వాగులు ఉప్పొంగిన సమయంలో వాటిని దాటే ప్రయత్నం చేయవద్దని విజ్ఞప్తి చేశారు. వర్షాల సమయంలో అడవుల్లోకి పశువులను మేపేందుకు వెళ్లడం, చేపల వేటకు వెళ్లడం ప్రమాదకరమని హెచ్చరించారు. 2022, 2023 సంవత్సరాల్లో గోదావరి, జంపన్నవాగు వరదల వల్ల ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మిగిలిన కరకట్ట పనులను కూడా పూర్తి చేసి గోదావరి పరివాహక ప్రాంత ప్రజలకు శాశ్వత రక్షణ కల్పిస్తామని తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న పేద కుటుంబాలను గుర్తించి రెండో విడతలో పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇండ్ల ను మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం ఏ ఎస్ పి మనన్ భట్, గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి,ఆర్డీవో కృష్ణవేణి, తహసిల్దార్, ఎం పి డి ఓ, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు

# పోరాట ఫలితంగానే రేడియల్ రోడ్ నెం. 26 పనులకు గ్రీన్ సిగ్నల్ -- రామిడి వీరకర్ణ రెడ్డి

**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) ఆగష్టు 01, న్యూస్,**

మహేశ్వరం నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉన్న బడంగ్‌పేట్ సర్కిల్‌లోని రేడియల్ రోడ్ నెం. 26 (150 అడుగుల రహదారి) విస్తరణ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని హెచ్ఆర్‌డీసీఎల్ (ఎ=ణజూ) అధికారులు వెల్లడించారు.ఈ రహదారి అసంపూర్ణంగా ఉండటంతో స్థానిక ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు గారి నాయకత్వంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రజల తరపున పలు దఫాలుగా ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించడంతో పాటు హెచ్ఎండీఏ, ఆర్ అండ్ బీ తదితర శాఖల ఉన్నతాధికారులకు పలుమార్లు వినతిపత్రాలు సమర్పించారు. అదేవిధంగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారు కూడా సంబంధిత అధికారులకు వినతిపత్రాలు అందజేసి ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.ఈ నేపథ్యంలో బీజేపీ డివిజన్ అధ్యక్షులు రామిడి వీరకర్ణ రెడ్డి ఈరోజు హెచ్ఆర్‌డీసీఎల్ చీఫ్ ఇంజనీర్ కార్యాలయంలో జనరల్ మేనేజర్ సయ్యద్ అహ్మద్ గారిని కలిసి రేడియల్ రోడ్ నెం. 26 విస్తరణ పనులను వెంటనే ప్రారంభించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.దీనిపై స్పందించిన ఎ=ణజూ అధికారులు మాట్లాడుతూ, రహదారి విస్తరణ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని, 150 అడుగుల రహదారికి అవసరమైన భూసేకరణ (ల్యాండ్ అక్విజిషన్) ప్రక్రియ కూడా ప్రారంభం కానుందని తెలిపారు. ఈ సందర్భంగా రామిడి వీరకర్ణ రెడ్డి మాట్లాడుతూ, “గత ఎన్నో సంవత్సరాలుగా రేడియల్ రోడ్ నెం. 26 సమస్య పరిష్కారం కోసం భారతీయ జనతా పార్టీ నిరంతర పోరాటం చేసింది. ప్రజల పక్షాన చేసిన ఆ ఉద్యమాలు,



వినతులు, ఒత్తిడి ఫలితంగానే నేడు రహదారి విస్తరణ పనులకు మార్గం సుగమమైంది. ఈ అభివృద్ధి పనులు త్వరగా పూర్తై ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందాలని కోరుకుంటున్నాం” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ ప్రధాన కార్యదర్శి కొంతం మురళీధర్ రెడ్డి, నాయకులు చాపల ఆంజనేయులు, దోర్నపల్లి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# బోనాల సందర్భంగా ఆలయాల అభివృద్ధికి చెక్కుల పంపిణీ

**జిల్లెలగూడ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా కార్యక్రమం**

**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) ఆగష్టు 01, న్యూస్**

మహేశ్వరం నియోజకవర్గం, జీహెచ్ఎంసీ పరిధిలోని జిల్లెలగూడ డివిజన్‌లో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో బోనాల పండుగ సందర్భంగా ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్థిక సహాయ చెక్కుల పంపిణీ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు శ్రీ జిల్లెల చిన్నారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మాజీ మేయర్ శ్రీమతి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ



కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు శ్రీ చల్లా నర్సింహారెడ్డి, మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే శ్రీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (ఖూ=), శ్రీ ఏనుగు జంగారెడ్డి, స్థానిక కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బోనాల పండుగను ప్రభుత్వం అత్యంత వైభవంగా నిర్వహిస్తోందని, ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహాయం దేవాలయాల అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు.

# తెలంగాణ హ్యూమన్ రైట్స్ జస్టిస్ ఫోరమ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యురాలిగా ఎస్. శ్రీవేణి నియామకం

**మానవ హక్కుల పరిరక్షణకు అంకితభావంతో సేవలు అందిస్తానన్న శ్రీవేణి**

**బాధితులకు న్యాయం జరిగేలా నిరంతరం కృషి చేస్తామని స్పష్టీకరణ**

**ట్రస్ట్ సభ్యులు, సామాజిక కార్యకర్తల నుంచి శుభాకాంక్షలు**



**ఉప్పల్, ఆగస్టు 01(మీడియా టుడే ప్రతినిధి):** తెలంగాణ హ్యూమన్ రైట్స్ జస్టిస్ ఫోరమ్ తెలంగాణ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యురాలిగా ఎస్. శ్రీవేణిని నియమించినట్లు సంస్థ ఛైర్‌పర్సన్ డాక్టర్ వ్యాసభట్ శ్రీవాణి చౌదరి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఎస్. శ్రీవేణి మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఈ కీలక బాధ్యతను అప్పగించిన సంస్థ ఛైర్‌పర్సన్ డాక్టర్ వ్యాసభట్ శ్రీవాణి చౌదరికి, అలాగే తన నియామకానికి కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ సత్యనారాయణ దేవరకొండకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.మానవ హక్కుల పరిరక్షణ కోసం తన శక్తిమేరకు కృషి చేస్తానని, బాధితులకు అండగా నిలిచి వారికి న్యాయం జరిగేలా నిరంతరం పనిచేస్తానని పేర్కొన్నారు. సంస్థ అభివృద్ధికి అంకితభావంతో సేవలందిస్తూ, రాష్ట్రంలో ఎక్కడైనా మానవ హక్కుల ఉల్లంఘనలు చోటుచేసుకున్నప్పుడు తెలంగాణ హ్యూమన్ రైట్స్ జస్టిస్ ఫోరమ్ తరపున గట్టిగా స్పందిస్తామని స్పష్టం చేశారు.ఈ నియామకం తనపై మరింత సామాజిక బాధ్యతను పెంచిందని పేర్కొన్న శ్రీవేణికి ట్రస్ట్ సభ్యులు, స్థానిక ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు అభినందనలు తెలియజేస్తూ శుభాకాంక్షలు అందజేశారు.

# ఉపాధ్యాయ ఉద్యోగ సమస్యలపై నిరంతర పోరాటం



ఉపాధ్యాయ ఉద్యోగ సమస్యలపై నిరంతర పోరాటంలో భాగంగా నేడు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం( TPUS ) పిలుపు మేరకు నారాయణ ఖేడ్ డివిజన్ పరిధి లోని తపస్ శ్రేణులు ఛలో హైదరాబాద్ అంటూ మహా ధర్నాకు భారీగా తరలి వెళ్లారు. ఎన్నో ఏళ్లుగా ఉపాధ్యాయ ఉద్యోగులకు ప్రభుత్వం ఇవ్వాల్సిన బకాయిలు ఇవ్వకుండా, PRC గడువు ముగిసినా నూతన PRC ప్రకటించకుండా, పట్టించుకోవడం లేదని, ఎన్నికల ప్రధాన హామీ అయిన జూూ రద్దు ూూూ అమలు వంటి, 100 విడత ల ఏరియర్స్ బకాయిలు, GPF, సరేండర్ బిల్స్, హెల్త్ కార్డులు అమలు వంటి అంశాలు మూడేళ్లు గడిచినా ఎక్కడవేసిన గొంగడి అక్కడే అన్నట్లు ఉన్నాయని ప్రభుత్వం వెంటనే పై డిమాండ్లన్నీ నెరవేర్చాలని లేదంటే ఇంకా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమం లో తపస్ రాష్ట్ర సేవ కో కన్వీనర్ చంద్ర శేఖర్, జిల్లా బాద్యులు వినయ్, లక్ష్మన్, రామకృష్ణ, డివిజన్ అధ్యక్షులు జగదీశ్వర్, వివిధ మండలాల బాధ్యులు మచ్చందర్, మహేశ్, సంతోష్ రెడ్డి రంజిత్, శ్రీను, ఓం బసవ, రతన్, తదితరులు తరలి వెళ్లారు

# ఏరియా హాస్పిటల్‌లో సౌకర్యాలు మెరుగుపర్చాలి

**-పేరుకే అభివృద్ధి కమిటీ అభివృద్ధి శూన్యం**

**-ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి**

**-సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య**



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి ఆగస్టు 1:** మోడీ ప్రభుత్వం ఆయుష్మా భారత్ పేరుతో మాయచేస్తుంది.అక్కడి నుంచి నిధులు వచ్చేది లేదు,మందులు వచ్చేదిలేదు ప్రచార ఆర్భాటం తప్ప గత ప్రభుత్వం అందుకే ఆయుష్మా భారత్ లో చేరలేదు ఈ ప్రభుత్వం చేరిన నిధులు మాత్రం రావడం లేదు భువనగిరి జిల్లా ఆసుపత్రిలో ముప్పై మంది డాక్టర్ పోస్టులు ఖాళీలు ఉన్నాయి వెంటనే భర్తీ చేయాలి మరుగుదొడ్లు దారుణంగా ఉన్నాయి ఆ మరుగుదొడ్లలోకి పోతే రోగాలు వచ్చే పరిస్థితి ఉంది సి టి స్కాన్ యంత్రం వచ్చి ఆరునెలలు అవుతుంది సిటీస్కాన్ యంత్రం ప్రారంభించడానికి లైన్స్ పంపించలేదు,లైన్స్ తెప్పించడంలో అధికారులు నిర్లక్ష్యం కనిపిస్తోంది,ప్రవేట్ ఆసుపత్రిలతో కుమ్మక్కై జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు మెరుగు పర్చడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.పేరుకే అభివృద్ధి కమిటీ,అభివృద్ధి శూన్యం-సీపీఎం జిల్లా కార్యదర్శి యం.డి జహంగీర్ వెంటనే సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తాం అని హెచ్చరించారు.

# వరద ముప్పుపై అప్రమత్తంగా ఉండాలి

**ముంపు ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుంది.**

**గోదావరి తీర ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరం.**

**పునరావాస కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలి.**

**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క.**



**ములుగు జిల్లా మంగపేట ఆగష్టు01(మీడియా టుడే)**

వరద ముప్పుపై ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ముంపు ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, గోదావరి తీర ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరం చేస్తున్నామని, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.శనివారం రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటిడిఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి మంగపేటలో గోదావరి వరద ప్రవాహాన్ని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం వరద ముంపు ప్రాంతాల బాధితులతో మాట్లాడి వారికి భరోసా కల్పించారు.ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మంగపేట గోదావరి కరకట్ట నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, బ్యాక్‌వాటర్ ప్రభావంతో ముంపునకు గురయ్యే ప్రాంతాలకు చెందిన 28 కుటుంబాల 112 మందిని పునరావాస కేంద్రాలకు తరలించి కల్పించిన సౌకర్యాలపై ఆరా తీశారు.ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి నదిలో వరద ప్రవాహం క్రమంగా పెరుగుతున్నందని, నది పరివాహక ప్రాంతాల్లోకి వరద నీరు చేరే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సహాయక చర్యలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న వరద బాధితులకు ఆహారం, తాగునీరు, వైద్య సేవలు, పారిశుద్ధ్య సౌకర్యాలు సహా అన్ని మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బాధితులను పరామర్శించిన మంత్రి, వారికి అవసరమైన అన్ని సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం ఏ ఎస్ పి మనన్ భట్, గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి,ఆర్డీవో కృష్ణవేణి, డి పి ఓ వెంకయ్య, తహసిల్దార్ తోట రవీందర్, ఎం పి డి ఓ బద్రూ, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే
ఆదివారం,ఆగస్టు 2, 2026

# డాక్టర్స్ కాలనీ డివిజన్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో SIR కార్యక్రమం



**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) ఆగస్టు 01 న్యూస్,**
మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని డాక్టర్స్ కాలనీ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ూ×= (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లంకి ధనరాజ్ గౌడ్ నాయకత్వం వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, బీఎల్‌ఏలు (దీూాలు) పాల్గొని ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఓటరు వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బీఎల్‌ఏలు పాల్గొన్నారు.

# బోనాల ఉత్సవాలకు రూ.17.50 లక్షల చెక్కుల పంపిణీ

## జి. చిన్నారెడ్డితో కలిసి ఆలయ కమిటీలకు అందజేసిన KLR



**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ), ఆగస్టు 1 (న్యూస్):**
+ఎవీజ జిల్లెలగూడ డివిజన్‌లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించనున్న బోనాల ఉత్సవాల సందర్భంగా ఆలయ కమిటీలకు చెక్కులను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (ఖూ=) కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఖూ= మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ఘనంగా నిర్వహించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహేశ్వరం నియోజకవర్గానికి రూ.17.50 లక్షలకు పైగా నిధులు మంజూరు చేశారని తెలిపారు.భవిష్యత్ తరాలకు బోనాల పండుగ విశిష్టత తెలియజేసే బాధ్యత ప్రతి ఆడబిడ్డతో పాటు ఆలయ కమిటీలపై కూడా ఉందని పేర్కొన్నారు. బోనాల ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అధికారులు క్షేత్రస్థాయిలో ఆలయాలను పరిశీలించి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.అంతకుముందు మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ యువసేన ఆధ్వర్యంలో రూపొందించిన సీడీని జి. చిన్నారెడ్డి, ఖూ= ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, యువసేన ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి ఆగస్టు1**



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, భువనగిరి నియోజకవర్గ వ్యాప్తంగా 5 నుంచి 6 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యంగా ప్రణాళికాబద్ధంగా విస్తృత స్థాయిలో కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.భువనగిరి పట్టణంలో 60 వేల మొక్కలు నాటే లక్ష్యంతో వన మహోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.పర్యావరణం బాగుంటేనే మానవ మనుగడ సురక్షితంగా ఉంటుందని, పచ్చదనం పెంపు ద్వారా స్వచ్ఛమైన గాలి,ఆరోగ్యకరమైన వాతావరణం అందుబాటులోకి వస్తుందని ఎమ్మెల్యే అన్నారు.ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొని పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతగా సహకరించాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం మాత్రమే కాదు, వాటిని సంరక్షించి పెంచడమే మనందరి బాధ్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.నేడు నాటిన ప్రతి మొక్కను కాపాడుతూ, భావితరాలకు పచ్చని మరియు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తీ జిల్లా అటవీ శాఖ అధికారి డి ఎఫ్ ఓ సుధాకర్ రెడ్డి భువనగిరి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, మున్సిపల్ కౌన్సిలర్లు,అటవీ శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు

**మీడియా టుడే,ఆగస్టు 01/ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు.ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో తల్లి పాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు సర్పంచ్ బిసు ధనలక్ష్మి చందర్ గౌడ్ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు అందించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. అలాగే, పుట్టిన తర్వాత తొలి ఆరు నెలల వరకు తల్లిపాలే శిశువుకు సంపూర్ణ ఆహారమని, తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యం, రోగనిరోధక శక్తి, మేధాశక్తి పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని మాతృమూర్తులకు వివరించారు. అనంతరం ప్రభుత్వం అంగన్వాడీ చిన్నారులకు అందించిన దుస్తులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్, వార్డు సభ్యురాలు తవిటి శైలజ, అంగన్వాడీ టీచర్లు ఎద్దు ధనలక్ష్మి, మురారిశెట్టి వాణి, తవిటి జానకి, ఉగ్గే నాగమ్మ, ఆశా వర్కర్ సరిత, కానుగంటి భాగ్యలక్ష్మి, అంగన్వాడీ సిబ్బంది, చిన్నారులు, వారి తల్లులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తల్లి పాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ, ప్రతి తల్లి తన బిడ్డకు తొలి ఆరు నెలల పాటు తప్పనిసరిగా తల్లిపాలే అందించాలని, తద్వారా శిశువులు ఆరోగ్యంగా ఎదుగుతారని పిలుపునిచ్చారు.

# చేనేత చైతన్య మహాసభను జయప్రదం చేయండి



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే, ఆగస్టు 01: రామన్నపేట,ప్రతినిధి**
ఈనెల 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ చేనేత ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈనెల 5న కరీంనగర్ జగిత్యాల రోడ్డులోని పద్మశాలి భవన్ లో నిర్వహించే రాష్ట్రస్థాయి చేనేత మహాసభను జయప్రదం చేయాలని చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి పెండెం లక్ష్మీనారాయణ,రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యులు బూరుగు వెంకటేశం పిలుపునిచ్చారు.శనివారం మండల కేంద్రంతో పాటు మండలంలోని సిరిపురం గ్రామంలో చేనేత చైతన్య మహాసభ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మహాసభలో 17 మంది పద్మశాలి మున్సిపల్ చైర్మన్ లను,కౌన్సిలర్లు కార్పొరేటర్లకు,నూతనంగా ఎన్నికైన చేనేత సహకార సంఘాల అధ్యక్షులను సత్కరించన ్నట్లు వారు తెలిపారు.ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,ఎమ్మెల్యే కమలాకర్,మేయర్ కొనగాని శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్లు గూడూరు శ్రీనివాస్,దూలం వెంకటరమణ,రాజ్యసభ మాజీ ఎంపీ రాపోలు ఆనంద భాస్కర్,రిటైర్డ్ ఐఏఎస్ పి చిరంజీవిలు ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారని వారు తెలిపారు.పద్మశాలి ప్రజాప్రతినిధులు,సహకార సంఘాల అధ్యక్షులు, వృత్తిదారులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహాసభను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత ఐక్యవేదిక యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు రాపోలు రాజశేఖర్,సిరిపురం చేనేత సహకార సంఘం అధ్యక్షులు రాపోలు షణ్ముఖం,పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు రచ్చ యాదగిరి,సిరిపురం పద్మశాలి సంఘం అధ్యక్షులు జెల్ల శ్రీనివాస్, డిసిఎంఎస్ మాజీ డైరెక్టర్ జెల్ల వెంకటేష్,మాజీ సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, మాజీ ఎంపీటీసీలు పున్న వెంకటేశం,బడుగు రమేష్, సిల్క్ చేనేత సహకార సంఘం డైరెక్టర్ మహేశ్వరం అశోక్,చేనేత నాయకులు కైరం కొండ నందు,కొంగరి నరసింహ,గంజి అశోక్, చిందం ఉమాకాంతం, తదితరులు పాల్గొన్నారు.

# స్టేట్ స్పీచ్ అండ్ హేట్ క్రైమ్స్ నివారణ బిల్లుపై సెలెక్ట్ కమిటీ సమావేశం

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఆగస్టు 01 :**
తెలంగాణ స్టేట్ స్పీచ్ అండ్ హేట్ క్రైమ్స్ (నివారణ) బిల్లు--2026పై ఏర్పాటైన సెలెక్ట్ కమిటీ సమావేశం శనివారం హైదరాబాద్‌లో జరిగింది. ఈ సమావేశంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పలువురు ఎమ్మెల్యేలతో పాటు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా బిల్లులోని ప్రధాన నిబంధనలు, అమలు విధానం, వివిధ వర్గాల నుంచి వచ్చిన సూచనలపై కమిటీ సభ్యులు చర్చించారు. ఈ బిల్లును ఈ ఏడాది మార్చిలో తెలంగాణ శాసనసభలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే.ద్వేషపూరిత ప్రసంగాలు, కులం, మతం, జాతి, భాష, ప్రాంతం లేదా ఇతర గుర్తింపుల ఆధారంగా వ్యక్తులు, వర్గాలపై విద్వేషాన్ని రెచ్చగొట్టే చర్యలను అరికట్టడమే ఈ బిల్లు ప్రధాన లక్ష్యం. మతం, కులం, జాతి, భాష లేదా ఇతర గుర్తింపుల ఆధారంగా విద్వేషాన్ని ప్రేరేపించే ప్రసంగాలు, సోషల్ మీడియా పోస్టులు, వీడియోలు, ప్రచార సామగ్రి, బహిరంగ సభల్లో చేసే ద్వేషపూరిత వ్యాఖ్యలను ఈ చట్టం కింద నేరంగా పరిగణించనున్నట్లు బిల్లులో ప్రతిపాదించారు.బిల్లులోని ప్రతిపాదనల ప్రకారం, మొదటిసారి నేరానికి కనీసం ఒక సంవత్సరం నుంచి గరిష్ఠంగా ఏడు సంవత్సరాల వరకు జైలు శిక్షతో పాటు రూ.50 వేల వరకు జరిమానా విధించే అవకాశం ఉంది. అదే నేరాన్ని పునరావృతం చేస్తే రెండు నుంచి పది సంవత్సరాల వరకు జైలు శిక్షతో పాటు అధిక మొత్తంలో జరిమానా విధించాలని ప్రతిపాదించారు. అంతేకాకుండా, ద్వేషపూరిత నేరాల వల్ల నష్టపోయిన బాధితులకు తగిన నష్టపరిహారం అందించే విధానాన్ని కూడా బిల్లులో పొందుపరిచారు. బిల్లును మరింత సమగ్రంగా రూపొందించేందుకు వచ్చిన సూచనలు, అభిప్రాయాలను పరిశీలించిన అనంతరం సెలెక్ట్ కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించనుంది.





# కరీంనగర్‌లో గల్లీగల్లీని అభివృద్ధి చేస్తా

## -కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే ,ఆగస్టు 01:**
కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని గల్లీగల్లీని అభివృద్ధి చేస్తానని కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. కరీంనగర్ కార్పొరేషన్ తోపాటు తన పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కేంద్రం నుండి మరిన్ని నిధులు తీసుకొస్తానని స్పష్టం చేశారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి పనుల లో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, పరామర్శలతో బిజీబిజీగా గడిపారు. ఉదయం 9 గంటలకు తన నివాసం వద్దకు వచ్చిన సందర్శకులను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్న బండి సంజయ్ ఆ తరువాత 10.30 గంటలకు స్థానిక కార్పొరేటర్లు, బీజేపీ నాయకులతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. తొలుత 48వ డివిజన్ లోని విద్యానగర్ కురుమవాడలో కోటి రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు, డ్రెయిన్ పనులకు మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తోపాటు స్థానిక కార్పొరేటర్ కర్ర పద్మ అనిల్ తో కలిసి కేంద్ర మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ నిధుల్లో రూ.80 లక్షలు యూఐడీఎఫ్ నిధులు కాగా, మిగిలిన రూ.20 లక్షలు మున్సిపల్ సాధారణ ఫండ్ కు సంబంధించినవి. అనంతరం 19వ డివిజన్ లోని రేకుర్తి ముదిరాజ్ కాలనీకి వెళ్లిన కేంద్ర మంత్రి రూ.40 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు, పైప్ లైన్ పనులకు బండి సంజయ్ శంకుస్థాపన చేశారు. అట్లాగే లక్ష్మీ నరసింహ కాలనీలో రూ.57 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు, పైప్ లైన్ పనులకు శ్రీకారం చుట్టారు. అక్కడి నుండి మొగ్దుంపూర్ వెళ్లిన కేంద్ర మంత్రి రూ.10 లక్షల జాతీయ ఉపాధి హామీ నిధులతో నిర్మించిన మహిళాశక్తి ధరణి గ్రామైఖ్య సంఘ భవనాన్ని స్థానిక సర్పంచ్ శివకుమార్ తో కలిసి ప్రారంభించారు. అట్లాగే రూ.15 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు, డ్రెయిన్ ను ప్రారంభించారు. అంతకుముందు చింతకుంట వెళ్లిన కేంద్ర మంత్రి బండి సంజయ్ అంబేద్కర్ భవన్ సమీపంలో నిర్వహించిన 'వన మహోత్సవం-2026 లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కు అధికారులతోపాటు మహిళలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. వారితో కలిసి స్వయంగా మొక్కలను నాటారు. మేయర్, డిప్యూటీ మేయర్, కమిషనర్, అధికారులు సైతం మొక్కలు నాటారు. అనంతరం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కరీంనగర్ కార్పొరేషన్ లోని ప్రతి గల్లీగల్లీని అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. ముఖ్యంగా అభివృద్ధికి అంతగా నోచుకోని నగర శివారు గ్రామాల్లోని గల్లీగల్లీలో సీసీ రోడ్లను నిర్మిస్తాం. అందుకోసం కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులు తీసుకొస్తాం. ఇప్పటికే స్మార్ట్ సిటీ కింద 900 కోట్ల రూపాయల నిధులను తీసుకొచ్చి కరీంనగర్ ను స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దినం. ఇవిగాకుండా అమ్రుత్ 1, 2 కింద 279 కోట్ల రూపాయలు ఖర్చు చేసినం. అట్లాగే అర్బన్ డెవలెప్ మెంట్ ఫండ్ కింద రూ.50 కోట్లు వచ్చినయ్. వాటితో గల్లీల్లో రోడ్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినం. తీగలగుట్టపల్లి ఆర్వోబీ నిర్మాణం కోసం కేంద్రమే పూర్తిగా 156 కోట్లను మంజూరు చేసింది. శరవేగంగా పనులు జరుగుతున్నాయి.తాజాగా 840 కోట్ల యూసీఎఫ్ నిధులతో కరీంనగర్ కార్పొరేషన్ రూపురేఖలే మారబోతున్నాయి. కరీంనగర్ లో మోడల్ రోడ్లను నిర్మిస్తాం. స్కై వాక్ లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జి లను నిర్మిస్తాం, నాన్ మోటరైజ్డ్ ట్రాన్స్ పోర్ట్ మోటార్, ఇంధనం ఉపయోగించే రవాణా వాహనాలు వాహనాలను అందుబాటులోకి తీసుకొస్తాం. కరీంనగర్ శివారు ప్రాంతాల్లోని గల్లీగల్లీలో సీసీ రోడ్లను నిర్మిస్తాం. అభివృద్ధిలో తెలంగాణలోనే కరీంనగర్ ను ఆదర్శంగా తీర్చిదిద్దడంతోపాటు సుందర నగరంగా మార్చబోతున్నాం. కరీంనగర్ కార్పొరేషన్ తోపాటు తనకు ఓట్లేసి గెలిపించిన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకునేందుకు శాయశక్తులా క్రుషి చేస్తున్నా. అందుకోసం నా పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ఇప్పటికే రూ.22 వేల కోట్లు నిధులు ఖర్చు పెట్టిన. పలు అభివృద్ధి పనులు చేసిన. త్వరలోనే వివిధ కేంద్ర పథకాల కింద మరిన్ని నిధులు తీసుకొచ్చేందుకు ప్రతిపాదనలు రూపొందిస్తున్నా.

# బోనాల సందర్భంగా ఆలయాల అభివృద్ధికి 33 చెక్కుల పంపిణీ

## సబితా ఇంద్రారెడ్డి, చెన్నారెడ్డి చేతుల మీదుగా పంపిణీ

**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) , ఆగస్టు 1:**
మహేశ్వరం నియోజకవర్గంలోని జిల్లెల్లగూడ మచ్చ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో బోనాల ఉత్సవాల సందర్భంగా ఆలయాల అభివృద్ధి కోసం చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి. చెన్నారెడ్డి, టీయూఎఫ్ఐడీసీ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ఆలయాల అభివృద్ధి కోసం 33 చెక్కులను అర్చకులు, ఆలయ కమిటీల ప్రతినిధులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు విశేష ప్రాధాన్యత కల్పించారని అన్నారు. బతుకమ్మ, బోనాలు వంటి తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే పండుగలను అధికారికంగా నిర్వహించి రాష్ట్ర ప్రత్యేకతను ప్రపంచానికి చాటారని పేర్కొన్నారు.దేవాలయాల అభివృద్ధికి నిధులు విడుదల చేయడం, కొత్తగా ఏర్పడిన ఆలయాలకు సైతం ఆర్థిక సహాయం అందించేలా చర్యలు తీసుకోవడం ద్వారా ఆధ్యాత్మిక రంగానికి విశేష ప్రోత్సాహం లభించిందని తెలిపారు. అలాగే రంజాన్ సందర్భంగా రంజాన్ తోఫా, క్రిస్మస్ సందర్భంగా క్రిస్మస్ గిఫ్ట్, బతుకమ్మ పండుగ సందర్భంగా బతుకమ్మ చీరల పంపిణీ వంటి సంక్షేమ కార్యక్రమాలతో అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచారని చెప్పారు.బోనాల సందర్భంగా ఆలయాల అభివృద్ధి నిధుల కోసం కొత్తగా దరఖాస్తు చేసుకున్న అర్హులైన ఆలయాలకు కూడా ప్రభుత్వం త్వరితగతిన చెక్కులు అందజేయాలని ఆమె కోరారు. ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ోనాల పర్వదినం సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు తెలంగాణ ప్రజలందరిపై ఉండాలని, రైతులు సుభిక్షంగా ఉండాలని, ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువత ఆశయాలు నెరవేరాలని, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు నెలకొనాలని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# ములుగు జిల్లాలో ఘనంగా 'ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు'

## 640 అంగన్‌వాడీ కేంద్రాల్లో అవగాహన సదస్సులు



**ఙలుగు జిల్లా ఆగస్టు01(మీడియా టుడే)**

ములుగు జిల్లా వ్యాప్తంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు (ఆగస్టు 1 నుండి 7 వరకు) శనివారం అత్యంత ఘనంగా ప్రారంభమయ్యాయి. జిల్లాలోని మొత్తం 640 అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈ ఉత్సవాలను అధికారికంగా ప్రారంభించారు. వైద్య ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో గర్భిణులు, బాలింతలు, మరియు అంగన్‌వాడీ లబ్ధిదారులకు తల్లిపాల ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కార్యక్రమాలను చేపట్టారు.పది రోజుల పాటు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలుఈ వారోత్సవాల సందర్భంగా రాబోయే 10 రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నారు. స్వయం సహాయక సంఘాల (గాఎ+) సమాఖ్య మహిళలతో పాటు డిగ్రీ, నర్సింగ్, మరియు మెడికల్ కళాశాలల విద్యార్థులకు కూడా ప్రత్యేక సదస్సులు ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో తల్లిపాల ప్రాధాన్యతను వివరిస్తూ విస్తృత ప్రచార కార్యక్రమాలను నిర్వహించనున్నారు. పుట్టిన గంటలోనే అమృతధార.. ఆరు నెలలు కేవలం తల్లిపాలే!ఈ అవగాహన సదస్సుల్లో భాగంగా శిశువు పుట్టిన గంట లోపే తల్లిపాలు (ముర్రుపాలు) అందించడం వల్ల కలిగే ప్రయోజనాలను అధికారులు వివరించారు. మొదటి ఆరు నెలల వరకు శిశువుకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, అది పిల్లల రోగనిరోధక శక్తిని పెంచి భవిష్యత్తులో వ్యాధుల బారిన పడకుండా కాపాడుతుందని స్పష్టం చేశారు. అలాగే తల్లి, శిశువుల ఆరోగ్యం, సరైన పోషకాహార నియమాలు మరియు శిశు సంరక్షణ పద్ధతులపై బాలింతలకు అవగాహన కల్పించారు. 2,100 మందికి పైగా గర్భిణులు, బాలింతల భాగస్వామ్యంప్రస్తుతం ములుగు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాల్లో 1,429 మంది గర్భిణులు, 682 మంది బాలింతలు భాగస్వాముల వుతున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో జరిగిన ప్రారంభ వేడుకల్లో గర్భిణులు, బాలింతలతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సహకరించాలి: డబ్ల్యూసీడీఓ ప్రేమలతఈ సందర్భంగా జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ అధికారి (ఔజణూ) శ్రీమతి ఈ.పీ. ప్రేమలత గారు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తల్లిపాల ప్రాముఖ్యతను తెలుసుకోవాలని సూచించారు. కేవలం తల్లులే కాకుండా కుటుంబ సభ్యులు కూడా బాలింతలకు మానసిక, శారీరక మద్దతునిస్తూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, అంగన్‌వాడీ సూపర్వైజర్లు, కార్యకర్తలు, ఆశా వర్కర్లు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు

# ఉప్పల్ బస్ స్టేషన్‌లో బురద రాజ్యం

**నరకయాతన అనుభవిస్తున్న ప్రయాణికులు - చినుకు పడితే చాలు.. చెరువును తలపిస్తున్న బస్ స్టేషన్ ఆవరణ**

**మహిళలు, వృద్ధులు, విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు - శాశ్వత పరిష్కారం ఎప్పుడంటూ అధికారులను ప్రశ్నిస్తున్న ప్రజలు**

**ఉప్పల్, ఆగస్టు 01 (మీడియా టుడే ప్రతినిధి):** మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా ఉప్పల్ నియోజకవర్గంలోని ఉప్పల్ బస్ స్టేషన్‌లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల కురిసిన వర్షాలతో బస్ స్టేషన్ ఆవరణ మొత్తం బురదమయంగా మారి, భారీ నీటిమడుగులు ఏర్పడ్డాయి. బస్సులు ఎక్కడానికి, దిగడానికి ప్రయాణికులు బురదలోనే నడవాల్సిన పరిస్థితి నెలకొంది.ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగించే ఈ బస్ స్టేషన్‌లో సరైన అంతర్గత రహదారులు, వర్షపు నీరు వెళ్లే డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ప్రతి వర్షానికి ఇదే దుస్థితి పునరావృతమవుతోందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా, జారి పడే ప్రమాదం కూడా పొంచి ఉందని పేర్కొంటున్నారు.కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పుకునే అధికారులు, ప్రజాప్రతినిధులు ఉప్పల్ బస్ స్టేషన్ వంటి కీలక ప్రాంతాన్ని ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రయాణికుల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని బస్ స్టేషన్ ఆవరణలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ సౌకర్యాలు, వర్షపు నీరు నిల్వ కాకుండా శాశ్వత చర్యలు వెంటనే చేపట్టాలని ప్రజలు, ప్రయాణికులు ప్రభుత్వాన్ని మరియు సంబంధిత అధికారులను డిమాండ్ చేస్తున్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ధన్యవాదాలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్**
**మీడియా టుడే , ఆగస్టు 01 :**

గౌరవెల్లి ప్రాజెక్టుతో పాటు పాలమూరు-రంగారెడ్డి, సీతమ్మ సాగర్ ప్రాజెక్టులకు గతంలో మంజూరైన పర్యావరణ అనుమతులను కొనసాగిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. తెలంగాణ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం తో సంప్రదింపులు జరుపుతూ, అభిషేక్ సింగ్వి లాంటి మంచి న్యాయవాదులను నియమించి సుప్రీంకోర్టు లో న్యాయపరంగా సమర్థవంతంగా పోరాడిన ఫలితంగానే ఈ తీర్పు వచ్చిందన్నారు. గౌరవెల్లి, పాలమూరు-రంగారెడ్డి, సీతమ్మ సాగర్ వంటి కీలక సాగునీటి ప్రాజెక్టులకు ఈ తీర్పు కొత్త ఊపునిస్తుందని పేర్కొన్నారు.ఈ ప్రాజెక్టులు పూర్తయితే లక్షల ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు తాగునీటి అవసరాలు కూడా తీరనున్నాయని, రైతులకు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఇవి ఎంతో దోహదపడతాయని మంత్రి తెలిపారు.తెలంగాణ హక్కులను పరిరక్షించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న చొరవ, ప్రభుత్వం చేసిన న్యాయపోరాటం రాష్ట్ర ప్రయోజనాలను కాపాడిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు.

# విద్యార్థులను క్రిమినల్ వెస్ట్ అన్నందుకు నిరసనగా
# భువనగిరి వినాయక చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**మీడియా టుడే, ఆగస్టు 01/ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో శనివారం రోజు భారతీయ జనతా యువ మోర్చా జిల్లా అధ్యక్షులు దయ్యాల కుమార స్వామి ఆధ్వర్యంలో వినాయక చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది.శుక్రవారం రోజు సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను క్రిమినల్ వెస్ట్ అన్నందుకు నిరసనగా ఈ కార్యక్రమంలో యువమోర్చా జిల్లా అధ్యక్షులు దయ్యాల కుమారస్వామి పాల్గొని మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రి అని చెపుతూ విద్యార్థులను అవమనపరచడం బీటెక్ విద్యార్థులను క్రిమినల్ వెస్ట్ అనడం చాలా బాధాకరం వెంటనే విద్యార్థులకు క్షమాపణ చెప్పాలి. సీఎం రేవంత్ రెడ్డి పెద్ద క్రిమినల్ రేవంత్ రెడ్డి మీద 96 క్రిమినల్ కేసులు ఉన్నాయి. నువ్వు ఓటుకు నోటుకు దొంగవి నీవు విద్యార్థులను అవమనపరుస్తావా....విద్యారుల ఓట్లతోని గద్దెనెక్కి ఈరోజు విద్యారులను అవమానపరిచిన రేవంత్ రెడ్డి విద్యార్థులకు క్షమాపణ చెప్పకుంటే నిన్ను తెలంగాణలో ఎక్కడ తిరగనియ్యకుండా బీజేవైయం ఆధ్వర్యంలో నిన్ను అడ్డుకుంటామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు బీజేపీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, బీజేవైయం పట్టణ అధ్యక్షులు మామిడోజు పవన్ కుమార్, బీజేవైయం జిల్లా నాయకులు బూర్గు మణికంఠ, బుంగమట్ల మహేష్,గుర్రం ప్రవీణ్ రెడ్డి, బండి మహేష్,సాయికుమార్, రావుల సంతోష్, టిల్లు యాదవ్,సూదగని విజయ్, పృధ్వి, ఉడుత భాస్కర్, తుమ్మల నగేష్,పవన్, విజయ్, అజయ్,నరేష్, భారత్,ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.




# ఆపరేషన్ ముస్కాన్-12 విజయవంతం..ఎస్పీ రోహిత్ రాజు

**- బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్పీ పిలుపు.**

**- జిల్లాలో 95 మంది బాలలను రక్షించిన పోలీసులు.**




**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 1 (మీడియా టుడే):** బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్-12 కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించి జిల్లా వ్యాప్తంగా 95 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ తెలిపారు.శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఎస్పీ మాట్లాడుతూ ఆపరేషన్ ముస్కాన్-12ను విజయవంతం చేసేందుకు జిల్లాలో ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జూలై 1 నుంచి 31 వరకు నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు నిర్వహించి బాల కార్మికులను గుర్తించే ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.ఈ ప్రత్యేక కార్యక్రమంలో మొత్తం 95 మంది బాలలను గుర్తించగా, వారిలో 89 మంది బాలురు, ఆరుగురు బాలికలు ఉన్నారని తెలిపారు. రక్షించిన బాలలందరినీ తల్లిదండ్రులకు లేదా సంరక్షకులకు అప్పగించి, వారి పునరావాసానికి అవసరమైన చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. బాలలను పనిలో పెట్టుకున్న 48 మంది యజమానులపై కేసులు నమోదు చేయగా, మరో 38 మందికి నోటీసులు జారీ చేసినట్లు ఎస్పీ వెల్లడించారు. బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేందుకు చట్టాలను కఠినంగా అమలు చేయడంతో పాటు అవగాహన కార్యక్రమాలను కూడా కొనసాగిస్తామని తెలిపారు.బాలల హక్కులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్న ఎస్పీ, ఎక్కడైనా చిన్నారులను పనిలో పెట్టుకున్నట్లు గుర్తించిన వెంటనే డయల్-100 లేదా 112కు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ఆపరేషన్ ముస్కాన్-12ను విజయవంతంగా అమలు చేసి బాలలను రక్షించి వారి కుటుంబాలకు చేరవేసిన ప్రత్యేక బృందాల సభ్యులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఈ సందర్భంగా అభినందించారు.

# ఉద్యోగ విరమణ వీడ్కోలు సన్మానం

**ముఖ్య అతిథిగా హాజరైన చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి**



**మీడియా టుడే,ఆగస్టు 01/ఆలేరు ఆర్సీ:** హయత్ నగర్, హైదరాబాద్ లో మదర్ డైరీ (మీాుఎజు= ణూ×క) ఇంజనీరింగ్ ఉద్యోగి లక్ష్మమ్మ రిటైర్మెంట్ సందర్భంగా ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ లక్ష్మమ్మ మదర్ డైరీకి అందించిన సేవలు ఎంతో ప్రశంసనీయమైనవని అన్నారు. రిటైర్మెంట్ అవ్వడం రిటైర్ కావడం కొంత బాధాకరమైనప్పటికీ లక్ష్మమ్మ ఆయుఆరోగ్యాలతో జీవితం సంతోషంగా సాగాలని ఆకాంక్షించారు. మదర్ డైరీ ఉద్యోగుల సంక్షేమం కోసం పాలకవర్గం ప్రత్యేక దృష్టి సారిస్తోందని చైర్మన్ అన్నారు. పనిచేస్తున్న ఉద్యోగులకు ఆర్థిక వనరులను దృష్టిలో ఉంచుకొని దశలవారీగా న్యాయం చేస్తామన్నారు. మార్కెట్లో పోటీ నెలకొన్న నేపథ్యంలో పాల విక్రయాలపై అందరూ దృష్టి సాధించాలన్నారు. మదర్ డైరీలో పనిచేస్తున్న ఉద్యోగులకు, పాడిరైతులకు పాలకవర్గం ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# SIR గడువు మరోసారి పొడిగింపు
## ఆగస్టు 10 వరకు అవకాశం



మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 1: ఓటర్ ప్రత్యేక సవరణ (గా×=) కార్యక్రమం గడువును మరోసారి పొడిగిస్తూ, ఆగస్టు 10 వరకు అవకాశం కల్పించినట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు.శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ, అర్హత కలిగిన ప్రతి ఓటరు తప్పనిసరిగా గా×=లో నమోదు చేసుకోవాలని కోరారు. అలాగే అనర్హులు, మరణించిన ఓటర్లు, ఒకే వ్యక్తి పేరుతో రెండుసార్లు నమోదైన ఓటర్ల వివరాలను తొలగించే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. గా×= సిబ్బంది అప్రమత్తంగా ఉండి 100 శాతం నమోదు పూర్తి చేయాలని ఆదేశించారు.సవరించిన గా×= షెడ్యూల్:ఎన్యూమరేషన్ ఫారమ్‌ల సమర్పణకు చివరి తేదీ: ఆగస్టు 10, 2026పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, పునర్వ్యవస్థీకరణ: ఆగస్టు 10, 2026ముసాయిదా ఓటరు జాబితాల ప్రచురణ: ఆగస్టు 17, 2026క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ: ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 16, 2026 వరకుక్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారం: ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15, 2026 వరకుతుది ఓటరు జాబితాల ప్రచురణ: అక్టోబర్ 19, 2026జిల్లాలోని అర్హులైన ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటరు వివరాలను నమోదు లేదా సరిచేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ పార్టీ ఎస్గి గ్రామ యువ నాయకుడు తయ్యబ్ తండ్రి జలీల్ సాబ్ కి పరామర్శించినఎస్గి గ్రామ కాంగ్రెస్ పార్టీ బాధ్యులు రహీం

**తేదీ: 01 ఆగస్టు, 2026ప్రదేశం: హైద్రాబాద్.**



ఎస్గి గ్రామ కాంగ్రెస్ యువ నాయకుడు తయాబ్ తండ్రిని పరామర్శించిన అబ్దుల్ రహీం: అనారోగ్య కారణాల వల్ల హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రిలో చేరి, ఈరోజు విజయవంతంగా ఆపరేషన్ చేయించుకున్న ఎస్గి గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తయ్యాబ్ గారి తండ్రి జలీల్ సాబ్ గారిని ఎస్గి గ్రామ కాంగ్రెస్ పార్టీ బాధ్యులు అబ్దుల్ రహీం శనివారం ఆసుపత్రిలో కలిసి పరామర్శించారు.ఈ సందర్భంగా అబ్దుల్ రహీం గారు జలీల్ సాబ్ గారి ఆరోగ్య పరిస్థితిని, వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారికి, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. జలీల్ సాబ్ గారు త్వరగా కోలుకుని, సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి తిరిగి రావాలని తాను భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు అబ్దుల్ రహీం ఈ సందర్భంగా ఒక ప్రకటనలో తెలిపారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎల్లప్పుడూ ఒకరికొకరు అండగా ఉంటారని, తయాబ్ కుటుంబానికి పార్టీ తరఫున పూర్తి మద్దతు ఉంటుందని ఆయన పేర్కొన్నారు.ఇట్లు,అబ్దుల్ రహీంకాంగ్రెస్ పార్టీ గ్రామ బాధ్యులు, ఎస్గి.ఫోన్ నంబర్: ౯83099423338

# విధుల్లో నిర్లక్ష్యం వహించిన సెక్షన్ ఆఫీసర్ల సస్పెన్స్ డిఎఫ్ ఓ రేవంత్ చంద్ర.



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 1):** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట రేంజ్ పరిధిలోని సిద్ధాపూర్ ఆటవి ప్రాంతంలో వన్యప్రాణి వేటగా కేసుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరు శిక్షణ అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారని, వేటగాళ్ల సమాచారాన్ని సకాలంలో ఉన్నతాధికారులకు చేరవేయలేదని సిద్ధాపూర్ గన్ పూర్ సెక్షన్ అధికారులు వెంకటేష్, నరేంద్ర లను విధుల నుంచి తొలగిస్తున్నట్లు డిఎఫ్ రేవంత్ చంద్ర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వారిపై శాఖా పరమైన చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

# అంత్యోదయ అన్న యోజన (AAY) లబ్ధిదారులను రోడ్డున పడేసే ఆహార భద్రత చట్ట సవరణలను అడ్డుకుందాం

### తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు కామ్రేడ్ కృష్ణమూర్తి స్ఫూర్తితో భూమి, ఉపాధి పోరాటాలను కొనసాగిద్దాం

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండమడుగు నర్సింహ్మా పిలుపు



**మీడియా టుడే, ఆగస్టు01/ఆలేరు ఆర్సీ:** భూమి కోసం , భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, ఎర్రజెండా రాజ్యం కోసం జీవితాంతం పోరాడిన సాయుధ రైతాంగ పోరాట యోధుడు కామ్రేడ్ కృష్ణమూర్తి గారి ఆశయ సాధన కోసం, కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న జాతీయ ఆహార భద్రత చట్ట (చీఖీూా) సవరణలకు వ్యతిరేకంగా పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి 20వ వర్ధంతి సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించిన అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య అధ్యక్షతన " ఆహార భద్రత చట్టము – కేంద్ర ప్రభుత్వ వైఖరి" పై జరిగిన "చర్చా వేదిక "లో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ చట్ట సవరణల వల్ల సమాజంలో అత్యంత వెనుకబడిన అంత్యోదయ కార్డుదారులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ నూతన సవరణల వల్ల అంత్యోదయ కార్డుదారులకు ఉచిత రేషన్ కోటా తగ్గింపు తోపాటు అత్యంత పేద కుటుంబాలకు నెలకు ఇచ్చే 35 కేజీల ఉచిత ఆహార ధాన్యాల కోటాను భారీగా తగ్గించే కుట్ర జరుగుతోందని విమర్శించారు. కొత్త నిబంధనల పేరుతో అర్హులైన నిరుపేదలు, వృద్ధులు, వితంతువుల అంత్యోదయ కార్డులను రద్దు చేసే అవకాశం కూడా ఉన్నదని తెలిపారు. రోజువారీ కూలీ చేసుకునే నిరుపేద కుటుంబాలకు ఈ సబ్సిడీ ఆహారం అందకపోతే దేశంలో మళ్లీ ఆకలి చావులు వచ్చే ప్రమాదం ఉందని ఆవేదన వెలిబుచ్చారు. మార్కెట్‌లో అధిక ధరలకు ధాన్యాలు కొనలేక పేద కుటుంబాల జీవనం పూర్తిగా అస్తవ్యస్తమవుతుందని అన్నారు. పేదల రేషన్ హక్కులకు భంగం కలిగించే ఏ ఒక్క సవరణను కూడా ప్రభుత్వం చేపట్టొద్దని నర్సింహ డిమాండ్ చేశారు. ఆనాడు దొరలకు, జాగిర్దారులకు వ్యతిరేకంగా దున్నేవాడికి భూమి కావాలని, ఉండడానికి ఇల్లు, తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్టలు కావాలని నినాదంతో పోరాడి హక్కులు సాధించిన వీర యోధుడు కృష్ణమూర్తి గారి స్ఫూర్తితో మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల మీద అన్ని వర్గాల ప్రజలు తిరగబడద పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ కార్మిక సంఘం ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య, తిరందాసు గోపి విజ్ఞాన ట్రస్టు అధ్యక్షులు గద్దె నర్సింహ, ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ, సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కొలుపుల వివేకానంద, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ పాల్గొని మాట్లాడగా ప్రజా సంఘాల నాయకులు గడ్డం వెంకటేష్, లావుడియా రాజు, అన్నంపట్ల కృష్ణ, బుర్రు అనిల్, వడ్డబోయిన వెంకటేష్, గాడి శ్రీనివాస్, గంధమల్ల మాతయ్య, బర్ల వెంకటేష్, కొత్తపల్లి లలిత, వి. రాంబాబు నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# దేశ్‌ముఖ్‌లను తరిమికొట్టిన పోరాట యోధుడు కాసం కృష్ణమూర్తి : AIAWU

**మెదక్జిల్లా మీడియా టుడే ఆగస్టు 1:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (ూ×ూఔఖ) ఉమ్మడి రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కాసం కృష్ణమూర్తి 20వ వర్ధంతిని పురస్కరించుకుని మెదక్ జిల్లా కేంద్రంలోని కేవల్ కిషన్ భవన్‌లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (ూ×ూఔఖ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ూ×ూఔఖ రాష్ట్ర కమిటీ సభ్యుడు యం. అడివయ్య మాట్లాడుతూ, కాసం కృష్ణమూర్తి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. గ్రామాల్లో ప్రజలను చైతన్యపరిచి భూపోరాటాలకు నాయకత్వం వహించారని, వ్యవసాయ కార్మిక సంఘం నిర్మాతగా అనేక కూలీ, భూమి ఉద్యమాలను ముందుండి నడిపించారని పేర్కొన్నారు. తెలంగాణలో వేల గ్రామాల విముక్తి, లక్షల ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేయడంలో ఆయన విశేష కృషి చేశారని తెలిపారు. ఫ్యూడల్ వ్యవస్థ, దేశ్‌ముఖ్‌ల పెత్తందారీతనం, కులవివక్షకు వ్యతిరేకంగా నిరంతరం పోరాడారని గుర్తు చేశారు. మోత్కూరు ప్రాంతంలో గడ్డం అమీన్ ఆగడాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించారని, ప్రజల ధాన్యాన్ని రక్షించి వారికి అందించిన సంఘటనలను స్మరించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం జాతీయ ఆహార భద్రత చట్టంలో సవరణలు చేయాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకాన్ని పరిరక్షించేందుకు ఉద్యమాలు కొనసాగిస్తామని తెలిపారు. తెలంగాణలో ప్రభుత్వ భూములను పెట్టుబడిదారులకు కేటాయిస్తూ పేదల భూములను స్వాధీనం చేసుకునే ప్రయత్నాలను ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. ఆగస్టు 10న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిర్వహించే జైల్ భరో కార్యక్రమంలో వ్యవసాయ కార్మికులు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సీహెచ్. గౌరయ్య, జిల్లా కార్యదర్శి కె. మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు డి. మల్లేశం, నర్సిములు, జిల్లా కమిటీ సభ్యుడు గౌతమ్, రైతు సంఘం నాయకులు సీహెచ్. లచ్చగౌడ్, భాస్కర్, హవేలీ ఘన్‌పూర్ మండల నాయకులు సత్తయ్య, ఏ. మల్లేశం, ఆంజనేయులు, భీమేశ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత: ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు



**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 1** పరిశుభ్రత ప్రతి ఒక్కరి దైనందిన బాధ్యత అని, పరిశుభ్రమైన పోలీస్ స్టేషన్ ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు బాటలు వేస్తుందని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ అన్నారు. శనివారం మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంతో పాటు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో ఫటీగ్ డ్యూటీలో భాగంగా ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ ఆవరణలు, కార్యాలయ పరిసరాలు, రికార్డు గదులు, సందర్శకుల వేచి ఉండే ప్రదేశాలు, పార్కింగ్ ప్రాంతాలను శుభ్రం చేశారు. అలాగే కార్యాలయాల్లోని ఫైళ్లు, రికార్డులను క్రమబద్ధీకరిస్తూ 5ూ విధానం (ూశీ, ూవ్ అఅ ూతీఠవతీ, ూష్ట్రఱఅవ, ూఖఅస్త్రతీఎఆఓవ, ూబర్ఖఱఅ)లిను అమలు చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటి, ఇప్పటికే ఉన్న మొక్కలకు నీరు పోసి వాటి సంరక్షణ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పరిశుభ్రత ఒకరోజు కార్యక్రమం కాదని, ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది తమ పోలీస్ స్టేషన్‌ను పరిశుభ్రంగా, పచ్చదనంతో, క్రమశిక్షణతో నిర్వహించాల్సిన బాధ్యత ఉందన్నారు. 5ూ విధానం అమలు, రికార్డుల క్రమబద్ధీకరణ ద్వారా కార్యాలయాల పనితీరు మరింత మెరుగుపడి, ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, నాణ్యమైన పోలీసు సేవలు అందించవచ్చని తెలిపారు. పోలీస్ స్టేషన్లలో పరిశుభ్రతను నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని, రికార్డులు, ఫైళ్లను సక్రమంగా నిర్వహించాలని, ప్రభుత్వ ఆస్తులను సంరక్షించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సిరిపురం జెడ్పీహెచ్ఎస్‌లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు

**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,ఆగస్టు01: రామన్నపేట,ప్రతినిధి**

రామన్నపేట మండలం, సిరిపురం గ్రామ జెడ్పీహెచ్ఎస్ నందు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం న్యాయ విజ్ఞాన సదస్సు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి శిరీష ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులతో ఆప్యాయంగా మమేకమై, వారికి న్యాయ అవగాహన కల్పించారు. భారత రాజ్యాంగ విలువలు, ప్రాథమిక విధులు,బాలల హక్కులు,బాలల రక్షణ చట్టాలు,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలలపై లైంగిక వేధింపుల నివారణకు సంబంధించిన పి ఓ సి ఎస్ ఓ చట్టం, మంచి స్పర్శ -- చెడుస్పర్శ సేఫ్ టచ్-- అన్ సేఫ్ టచ్, మాదకద్రవ్యాల దుర్వినియోగ నివారణ, ఉచిత న్యాయ సహాయం (లీగల్ ఎయిడ్), న్యాయాన్ని పొందే హక్కు, సైబర్ భద్రత వంటి అంశాలపై విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో వివరించారు. అదేవిధంగా జూనియర్ సివిల్ జడ్జి కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ సుక్క శ్రవణ్ కుమార్ కూడా పై అంశాలపై విద్యార్థులకు చట్టపరమైన అవగాహన కల్పిస్తూ,వారి హక్కులు, బాధ్యతలు,చట్టాలను గౌరవించే విధానం,సైబర్ నేరాల నుండి రక్షణ, కల్పించే బాలల భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విపులంగా వివరించారు. సందేహాలు అడిగిన విద్యార్థులకు సమాధానాలు ఇచ్చి, చట్టాలపై ఆసక్తి పెంపొందేలా ప్రోత్సహించారు. కార్యక్రమం అనంతరం గౌరవనీయ న్యాయమూర్తి శ్రీమతి శిరీష విద్యార్థులను వివిధ అంశాలపై ప్రశ్నించి, సరైన సమాధానాలు చెప్పిన వారికి ప్రోత్సాహకంగా పెన్నులను అందజేసి అభినందించారు. విద్యార్థుల్లో న్యాయ అవగాహన పెంపొందిం చేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పలువులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ సభ్యులు శ్రీశైలం, పాఠశాల



ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల్లో న్యాయ అవగాహన పెంపొందిం చేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పలువురు అభిప్రాయపడ్డారు.

# పచ్చని చెట్లు మానవాళి ఎంతో మేలు

## -సర్పంచ్ భగవంతు రెడ్డి.



**మహబూబ్‌నగర్. ఆగస్టు01 (మీడియా టుడే):** పచ్చని చెట్లు మనవాళ్ళకి ఎంతో మేలు చేస్తాయని సర్పంచ్ భగవత్ రెడ్డి శనివారం గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలు పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పచ్చని మొక్కలు రేపటి మానవులకి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రతి గ్రామ సభ్యులు ఇంటి ఆవరణలో, పరిసరాలలో మొక్కలు నాటాలి, నాటిన మొక్కలు రేపు చెట్ల వల్ల ఎదిగే విధంగా కృషి చేయాలి. గ్రామంలో ప్రతి యువకుడు తన పుట్టినరోజు ఐదు మొక్కలు నాటి పెంచాలన్నారు. అలా చేసినప్పుడు అయితే రేపటి మానవాళికి పుష్కలంగా ఆక్సిజన్, పళ్ళు ,పూలు, రైతులకు సకాలంలో వర్షాలు పంటలు వేసుకునే అవకాశం ఉంటుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకట్రాములు. గ్రామ మహిళా కమిటీ అధ్యక్షులు లావణ్య గ్రామపంచాయతీ సిబ్బంది. ఫీల్డ్ అసిస్టెంట్ పాండు. రాఘవేంద్ర చారి. అనిల్, పెంటయ్య. చిన్నప్ప, లక్ష్మమ్మ, ఆశన్న, లక్ష్మమ్మ, కేశవులు, తరుణ్, అంగన్వాడి సిబ్బంది. ఫాతిమా, గఫార్. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలి

## ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.




**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 1)** ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అధికారులకు సూచించారు. నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో నివంగూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం (ఐకేపీ బిల్డింగ్) నందు శనివారం నిర్వహించిన మండల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సమక్షంలో ప్రత్యేక సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రజలకు అందించే ప్రభుత్వ సంక్షేమ ఫలాలు సకాలంలో అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటూ, మండల ప్రగతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల పరిషత్ అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు అన్ని గ్రామాల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# పేరుకే పారిశుద్ధ్య కార్మికులు.. పనులకు మాత్రం మొహమాటం!

- అడెల్లి పోచమ్మ ఆలయంలో రాజకీయ పలుకుబడితో ఉద్యోగాలు?
- పరిశుభ్రత పనులు చేయడానికి జంకుతున్న సిబ్బంది
- ప్రత్యామ్నాయ పనుల కోసం వెతుకులాట.. భక్తుల ఆగ్రహం



**?మీడియా ఆగస్టు 01సారంగాపూర్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అడెల్లి పోచమ్మ ఆలయంలో పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తున్న కొందరి పనితీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆలయ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత కలిగిన సిబ్బంది, ఆ పనులు చేయడానికి తీవ్రంగా మొహమాటపడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

**రాజకీయ పలుకుబడితోనే ఉద్యోగాలు:**

సమాచారం ప్రకారం.. ఆలయంలో పారిశుద్ధ్య కార్మికుల పోస్టులను కొందరు రాజకీయ పలుకుబడి, సిఫార్సులతో సాధించారనే ప్రచారం జోరుగా సాగుతోంది. నిజంగా పని చేయాలనే పట్టుదల ఉన్న వారికి కాకుండా, రాజకీయ అండదండలు ఉన్నవారికే ఈ ఉద్యోగాలు దక్కడంతో వారు విధులను పక్కనబెడుతున్నారని స్థానికులు మండిపడుతున్నారు.

**పరిశుభ్రం చేస్తుంటే ఎవరైనా చూస్తారేమోనని భయం!**

పారిశుద్ధ్య పనులు చేస్తుంటే ఎవరైనా చూస్తారేమోనన్న భయంతో, ఆత్మన్యూనతా భావంతో సదరు సిబ్బంది పరిసరాలను శుభ్రం చేయడానికి జంకుతున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు. చెత్తను శుభ్రం చేయడం లాంటి పనులకు దూరంగా ఉంటూ.. ఎవరూ చూడకుండా ఆలయంలోనే ఇతర సులువైన పనులను వెతుక్కునే పనిలో పడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. పేరుకే పారిశుద్ధ్య కార్మికులుగా ఉంటూ, విధులకు మాత్రం గైర్హాజరవుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

**పడకేసిన పారిశుధ్యం -- పర్యవేక్షణ కరువు:**

సిబ్బంది అలసత్వం వల్ల ఆలయ ప్రాంగణంలో పారిశుద్ధ్య నిర్వహణ లోపించిందని, దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ సరిగ్గా లేకపోవడంతోనే ఈ సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

**ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి:**

ఇప్పటికైనా దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు, ఆలయ నిర్వాహకులు స్పందించాలని స్థానికులు, భక్తులు డిమాండ్ చేస్తున్నారు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న సిబ్బందిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని, ఆలయ పవిత్రతను, పరిశుభ్రతను కాపాడాలని కోరుతున్నారు.

**ఆలయ ఈవో వివరణ:**

ఈ విషయమే వివరణ కోరగా.. ఆలయంలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. సమయపాలన పాటించని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూస్తామని పేర్కొన్నారు.

# 2026--27 విద్యా సంవత్సరానికి కరివిరాల మోడల్ స్కూల్‌లో నూతనంగా 153 మంది విద్యార్థులకు అడ్మిషన్లు కల్పించడం ఎంతో ఆనందదాయకం.



**నడిగూడెం, ఆగస్టు 01(మీడియా టుడే)– :** నడిగూడెం మండలం కరివిరాల మోడల్ స్కూల్లో నూతనంగా 153 మందికి అడ్మిషన్లు కల్పించడం ఎంతో సంతోషంగా ఉంది ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి సహకరించి, అడ్మిషన్ల పెరుగుదలకు తోడ్పాటునందించిన మండల విద్యాధికారి గారికి, అలాగే వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులకు, తల్లిదండ్రులకు, మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ మా హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఇలాగే మీ అందరి సహకారం భవిష్యత్తులో కూడా కొనసాగి, కరివిరా మోడల్ స్కూల్ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాము. ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు కరివిరాల మోడల్ స్కూల్

# వెల్దుర్తిలోనే తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయాలి

## కలెక్టర్, డీఈఓకు గ్రామస్థుల వినతి

**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 1**



మెదక్ జిల్లా వెల్దుర్తి గ్రామానికి నూతనంగా మంజూరైన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను కుకునూరు గ్రామానికి తరలించవద్దని కోరుతూ వెల్దుర్తి గ్రామస్థులు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా విద్యాశాఖ అధికారి రాజుకు వినతిపత్రం సమర్పించారు. వెల్దుర్తి గ్రామానికి మంజూరైన పాఠశాలను మరో గ్రామానికి తరలించడం సరికాదని గ్రామస్థులు పేర్కొన్నారు. పాఠశాలను యథావిధిగా వెల్దుర్తిలోనే ఏర్పాటు చేసి విద్యా సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. పాఠశాలను కుకునూరుకు తరలిస్తే వెల్దుర్తి గ్రామానికి చెందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు రవాణా, విద్యా సౌకర్యాల పరంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వివరించారు. గ్రామ పిల్లల విద్యా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించి, తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను వెల్దుర్తిలోనే కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆదర్శ్, ఉపసర్పంచ్ శ్రవణ్ కుమార్, పాముబండ శేఖర్, నవీన్ పటేల్, కోదండ శేఖర్ గౌడ్, చందు, మహేందర్, రమేష్, ప్రేమ్, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, యువకులు, విద్యార్థులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంఘీభావాన్ని వ్యక్తం చేశారు.

# చిన్నారుల ప్రాణ రక్షణకు 108 ఈఎంటీలకు ప్రత్యేక శిక్షణ

**పీడియాట్రిక్ ఎమర్జెన్సీపై రిఫ్రెషర్ ట్రైనింగ్ విజయవంతం**

**ముగిసిన పీడియాట్రిక్ మాడ్యూల్--6 శిక్షణ తరగతులు**

**ఉమ్మడి వరంగల్ జిల్లా 108 ప్రోగ్రాం మేనేజర్ పాటి శివకుమార్,మేనేజర్ భరత్**

వరంగల్ జిల్లా ప్రతినిధి
**మీడియా టుడే ఆగస్టు 1**



ఉమ్మడి వరంగల్ జిల్లా 108 అంబులెన్స్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్‌లకు నిర్వహిస్తున్న రిఫ్రెషర్ ట్రైనింగ్‌లో భాగంగా పీడియాట్రిక్ మాడ్యూల్--6పై నిర్వహించిన ప్రత్యేక శిక్షణ తరగతులు విజయవంతంగా ముగిశాయి. హన్మకొండ కలెక్టరేట్‌లో నిర్వహించిన ఈ శిక్షణలో అత్యవసర పరిస్థితుల్లో చిన్నారులకు అందించాల్సిన ప్రీ-హాస్పిటల్ వైద్య సేవలపై ఈఎంటీలకు సమగ్ర అవగాహన కల్పించారు. చిన్నారుల అత్యవసర పరిస్థితులపై ప్రత్యేక శిక్షణ: నవజాత శిశువులు, చిన్నారుల్లో ఎదురయ్యే శ్వాసకోశ సమస్యలు, మూర్ఛ, జ్వరం, గుండె సంబంధిత అత్యవసర పరిస్థితులు, విషపదార్థాల సేవనం, ప్రమాదాల్లో గాయపడిన చిన్నారులకు అందించాల్సిన ప్రాథమిక చికిత్స తదితర అంశాలపై నిపుణులు శిక్షణ అందించారు. అలాగే రోగి అంచనా (అసెస్మెంట్), ఎయిర్‌వే నిర్వహణ, సీపీఆర్ , వివిధ ప్రాణరక్షణ విధానాలను ప్రాక్టికల్‌గా వివరించారు. నైపుణ్యాల మెరుగుదలకు రిఫ్రెషర్ ట్రైనింగ్: మారుతున్న వైద్య విధానాలు, అత్యవసర చికిత్సా పద్ధతులకు అనుగుణంగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి నిర్వహించే రిఫ్రెషర్ ట్రైనింగ్ ద్వారా ఈఎంటీల నైపుణ్యాలను మరింత మెరుగుపరుస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో చిన్నారులకు సకాలంలో నాణ్యమైన ప్రీ-హాస్పిటల్ వైద్య సేవలు అందించేందుకు ఈ శిక్షణ ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. అధికారుల పర్యవేక్షణలో శిక్షణ: ఈ శిక్షణ కార్యక్రమం ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ ఇన్‌స్ట్రక్టర్ పార్వతమ్మ పర్యవేక్షణలో, ఉమ్మడి వరంగల్ జిల్లా 108 ప్రోగ్రాం మేనేజర్ పాటి శివకుమార్ ఆధ్వర్యంలో కొనసాగింది. కార్యక్రమంలో జిల్లా మేనేజర్లు భరత్, శ్రీనివాస్, రాజుకుమార్, రాజు నాయక్తో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన పలువురు ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్‌లు పాల్గొన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను అత్యవసర సమయాల్లో సమర్థవంతంగా అమలు చేస్తూ చిన్నారుల ప్రాణాలను కాపాడటంలో 108 ఈఎంటీలు కీలక పాత్ర పోషించాలని ప్రోగ్రాం మేనేజర్ పాటి శివకుమార్ సూచించారు. శిక్షణ తరగతులను విజయవంతంగా పూర్తి చేసిన ఈఎంటీలను నిర్వాహకులు అభినందించారు.

# ఎల్ నినో ప్రభావం తట్టుకునే పంటలపై అవగాహన

**మీడియా టుడే, ఆగస్టు01/ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం తిమ్మాపురం గ్రామం శనివారం రోజు గ్రామ పంచాయతీ ఆవరణ వద్ద ఎల్ నినో ప్రభావం వలన నీటి ఎద్దడిని తట్టుకుని పెరిగే ప్రత్యామ్నాయ పంటల పైన మరియు మెట్ట ఆరుతడి పంటలు కంది పెసర ఆముదం జొన్నలు సజ్జలు కూరగాయలు ఆయిల్ ఫామ్ పంటలను వేసుకోవాల్సిందిగా రైతులకు అవగాహన ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహేష్, ఏఈఓ రాజశేఖర్ , రైతులు పాల్గొనడం జరిగింది. అనంతరం ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద సబ్సిడీ విత్తనాలైన కందులు రైతులకు ఇవ్వడం జరిగింది.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

## డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ అనిల్



**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్ట్ 1:**

సీజనల్ వ్యాధుల నివారణకు వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని తూప్రాన్ డివిజన్ డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ అనిల్ సూచించారు. మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో శనివారం తూప్రాన్ డివిజన్ పరిధిలోని పీహెచ్‌సీ వైద్య సిబ్బందితో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. డ్రై డే, ఫ్రైడే కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు పరిశుభ్రత, దోమల నివారణ, సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగేలా గర్భిణులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో నమ్మకం పెంచాలని తెలిపారు. వైద్య సిబ్బంది ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లను క్రమం తప్పకుండా సందర్శించి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో తూప్రాన్ డివిజన్ పరిధిలోని చేగుంట, మనోహరాబాద్, నార్సింగి, వెల్దుర్తి మండలాలకు చెందిన వైద్యాధికారులు, సూపర్వైజర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యం అనుమతి లేని సభలు, ర్యాలీలపై కఠిన చర్యలు

## జిల్లా సునిత రెడ్డి, ఐపీఎస్



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగస్టు1**

1 నుంచి 31 వరకు జిల్లాలో 30 పోలీస్ యాక్ట్-1861 అమలు ముందస్తు అనుమతి లేకుండా బహిరంగ సభలు, ర్యాలీలు, ధర్నాలు, భారీ సమావేశాలకు అనుమతి లేదు ప్రజల సహకారంతోనే ప్రశాంత వాతావరణం సాధ్యం నిబంధనలు తప్పనిసరిశాంతియుత వనపర్తి నిర్మాణానికి పోలీసు శాఖతో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి శాంతిభద్రతలను మరింత పటిష్టంగా కొనసాగించడం, ప్రజల సాధారణ జీవనానికి ఎలాంటి అంతరాయం కలగకుండా చూడడం, అవాంఛనీయ సంఘటనలను ముందస్తుగా నివారించడం లక్ష్యంగా ఆగస్టు 1 నుంచి ఆగస్టు 31 వరకు “30 పోలీస్ యాక్ట్-1861” అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పరిధిలో ప్రజల శాంతిభద్రతలకు భంగం కలిగించే అవకాశమున్న ఎలాంటి కార్యక్రమమైనా సంబంధిత పోలీసు ఉన్నతాధికారుల ముందస్తు అనుమతి లేకుండా నిర్వహించరాదని స్పష్టం చేశారు. ముఖ్యంగా ధర్నాలు, ర్యాలీలు, బహిరంగ సభలు, నిరసన కార్యక్రమాలు, భారీ స్థాయి సమావేశాలు, ఊరేగింపులు నిర్వహించడం పూర్తిగా నిషేధమని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను పోలీసులు ఏమాత్రం ఉపేక్షించబోరని, “30 పోలీస్ యాక్ట్” నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజల భద్రత, ప్రశాంతత మరియు సామాజిక శాంతిని పరిరక్షించడమే ఈ నిబంధనల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఏ సంస్థ, సంఘం లేదా వ్యక్తి బహిరంగ కార్యక్రమాలు నిర్వహించదల చినట్లయితే సంబంధిత పోలీసు అధికారులను ముందుగానే సంప్రదించి అనుమతి పొందాలని సూచించారు. చట్టాలను గౌరవించడం ప్రతి పౌరుని బాధ్యత అని, ప్రజల సహకారంతోనే జిల్లాలో ప్రశాంత వాతావరణాన్ని మరింత బలోపేతం చేయగలమని ఎస్పీ తెలిపారు. ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించి శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు

# మత విద్వేషాలు రెచ్చగొట్టి ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్న బీజేపీ ప్రభుత్వం

**జంతర్ మంతర్‌లో విద్యార్థులపై దాడి ప్రజాస్వామ్యంపై దాడే**

**విద్యార్థి నాయకులపై కక్షసాధింపు చర్యలు వెంటనే విరమించుకోవాలి**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు బండారు రవి కుమార్**

**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే ఆగస్టు 01: రామన్నపేట,ప్రతినిధి**




కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మతం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ,ప్రజల అసలు సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు బండారు రవి కుమార్ విమర్శించారు. ప్రజా వ్యతిరేక ఆర్థిక విధానాలతో దేశ ప్రజలపై భారాలు మోపుతూ,మరోవైపు ప్రజాస్వామ్య హక్కులను హరిస్తోందని ఆయన అన్నారు. రామన్నపేట సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎంజీ గార్డెన్‌లో నిర్వహించిన మండల స్థాయి రాజకీయ శిక్షణా తరగతులకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ,పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయడంతో పాటు ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. దేశంలో పెరుగుతున్న మతోన్మాద రాజకీయాలను ప్రజలు ఐక్యంగా తిప్పికొట్టాలని కోరారు. ఇటీవల ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై జరిగిన పోలీసు దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య దేశంలో విద్యార్థులు తమ సమస్యలను వ్యక్తం చేసే హక్కు రాజ్యాంగం కల్పించిందని,అలాంటి ఉద్యమాలను అణచివేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. విద్యార్థి నాయకులపై కక్షసాధింపు చర్యలను వెంటనే విరమించుకోవాలని,అక్రమ కేసులను ఎత్తివేయాలని, ప్రజాస్వామ్య విలువలను కేంద్ర ప్రభుత్వం కాపాడాలని డిమాండ్ చేశారు. శిక్షణా తరగతులు ప్రారంభానికి ముందు సిపిఎం సీనియర్ కామ్రేడ్ పబ్బతి లింగయ్య పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కాచం కృష్ణమూర్తి 20వ వర్ధంతి, మాజీ సిపిఎం మండల కమిటీ సభ్యుడు పిట్టల శ్రీనివాస్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి ఆశయాలు, త్యాగస్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రజల హక్కుల సాధన కోసం మరింత కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య,మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, మండల కార్యదర్శివర్గ సభ్యులు బోయిని ఆనంద్,కందుల హనుమతు,జంపాల అండాలు,కల్లూరి నగేష్, మండల కమిటీ సభ్యులు గొరిగె సోములు,గన్నెబోయిన విజయభాస్కర్, బావండ్లపల్లి బాలరాజు,గాదె నరేందర్, మీర్ ఖాజా అలీ, నాగటి ఉపేందర్, వేముల సైదులు,ఎండీ రషీద్,పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్,డివైఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు శానాగొండ రాము, మెట్టు శ్రవణ్ కుమార్,వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మేడి ముకుంద, నాగటి లక్ష్మణ్,పులి బిక్షం, శానాగొండ వెంకటేశ్వర్లు, జితేందర్,కొమ్ము అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎం.పి. టి.సి కురుమయ్య కుమారుణ్ణి పరామర్శించిన మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగస్టు 1**

పెద్దమందడి మండల జగత్ పల్లి మాజీ ఎం.పి.టి. సి కురుమయ్య కుమారుడు మన్నెంకొండ ఇటీవల ప్రమాదానికి గురై వనపర్తి మల్టీస్పెసలిటీ హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పరామర్శించినారు. అనంతరం వివిధ గ్రామాల నుండి వైద్యం కోసం వచ్చిన రోగులను ఆప్యాయంగా పలకరించి వారికి అందుతున్న వైద్యం గూర్చి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. నందిమల్ల అశోక్, చిట్యాల రాము, బాలరాజ్,మాజీ అధ్యక్షులు రాములు, మాజీ సర్పంచ్ మద్దిలేటి, కృపానంద గౌడ్, దయానంద గౌడ్, ఆర్ చంద్రయ్య, భోగం శేఖర్, ఎన్ గోపాల్ రెడ్డి పానుగంటి. సురేష్ కుమార్,తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు

## -పాల్గొన్న సి డి పి ఓ వెంకటరమణ

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి ఆగస్టు1**




:యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట ప్రాజెక్టు పరిధిలోని అక్కంపల్లి గ్రామంలో శనివారం అంగన్వాడి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిడిపిఓ వెంకటరమణ మాట్లాడుతూ తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతను ఇంకా ముర్రుపాలు ఎలా పట్టించాలని మొదటి వ్యాక్సిన్ పట్ల ఆమె అవగాహన కల్పించారు అదేవిధంగా ముర్రుపాల వలన కలిగే రోగ నిరోధక శక్తి గురించి సిడిపిఓ వివరించారు ఇంకా అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్నటువంటి పౌష్టికాహారాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పి పారిజాత గ్రామ సెక్రెటరీ చంద్రమౌళి సెక్టార్ అంగన్వాడి టీచర్ మంజుల వివిధ గ్రామాల టీచర్లు రాపోలు సునీత బాల విజయ పుణ్యవతి కలమ్మ నాగమణి తల్లులు పాల్గొన్నారు.

# స్కూల్ బస్సుకు తప్పిన ప్రమాదం

**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 1**




మెదక్ పట్టణంలోని పుష్పల వాగు వద్ద ప్రైవేట్ పాఠశాల బస్సు బురదలో చిక్కుకుంది.
ఆ సమయంలో బస్సులో చిన్నారులు ఉండటంతో స్థానికులు, తల్లిదండ్రులు అప్రమత్తమై వెంటనే వారిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం లేదా గాయాలు జరగలేదు. అయితే స్కూల్ బస్సులు నిబంధనలు పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఇటీవలి వర్షాల కారణంగా మార్గం బురదమయంగా మారడంతో ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది.

# కాచం కృష్ణమూర్తి స్ఫూర్తితో భూ పోరాటాలను ఉధృతం చేద్దాం

## -ఎస్ వీరయ్య సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి ఆగస్టు1**



:కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి స్ఫూర్తితో భూ పోరాటాలను ఉధృతం చేద్దామని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య పిలుపునిచ్చారు. సిపిఎం మండల కార్యాలయంలో కొండే కిష్టయ్య అధ్యక్షతన జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశం సందర్భంగా కాచం కృష్ణమూర్తి 20వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసిన అనంతరం వీరయ్య మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో వందలాది గ్రామాల్లో వేలాదిమంది పేదలకు ప్రభుత్వ బంజరాయి, పోరంబోకు, చెరువు శిఖం భూములను భూస్వాముల ఆధీనం నుండి ఎర్రజెండాలు పాతి ప్రజలకు పంచిపెట్టిన గొప్ప నాయకులు కాచం కృష్ణమూర్తి అన్నారు ఆయన స్ఫూర్తితో నేడు భూమిలేని పేదలకు ప్రభుత్వ భూములను పంచి ఇండ్లు ఇళ్ల స్థలాలు లేని పేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు సాధించేందుకు పోరాటాలను నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు ప్రపంచంలో అత్యధిక యువశక్తి కలిగిన దేశం భారతదేశం అని యువశక్తి సామర్థ్యాన్ని దేశ అభివృద్ధికి వినియోగించుకోవడంలో పాలకులు విఫలమయ్యారని నిరుద్యోగ కోరల్లో యువత చిక్కి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత పాలకులపై ఉందన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విభాగాల్లో లక్షల కొలువులు ఖాళీగా ఉన్నాయని ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానన్న హామీతో అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం 12 ఏళు గడుస్తున్న ఆమెను నెరవేర్చలేదని నేడు ఉద్యోగాల కోసం ప్రశ్నిస్తే వారిని దేశద్రోహులుగా చిత్రీకరించి ముద్రవేయాలని ప్రయత్నం చేయడం వారి నియంతృత్వ పాలనకు నిదర్శమన్నారు నేడు యువత దేశంపై తిరగబడి సాధించిన ఫలితం యువశక్తిని నిరూపించిందన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై యువత మరింత ముందుకు సాగి ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి. జహంగీర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతన పెన్షన్లను వెంటనే పంపిణీ చేయాలని గ్రామసభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక జరగాలని గతంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించలేదని విమర్శలు ఉన్నాయని పెన్షన్ల విషయంలో ఎలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడకుండా లబ్ధిదారుల ఎంపిక గ్రామసభల ద్వారా జరపాలని డిమాండ్ చేశారు ఇందిర ఇండ్ల రెండో విడత లబ్ధిదారులను వెంటనే గుర్తించి ఇండ్లను ప్రారంభించాలని మొదటి విడతలో ఇల్లు నిర్మాణం చేసుకున్న వారికి ఇప్పటికీ బిల్లులు పూర్తిగా చెల్లించలేదని వెంటనే పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు గణపతి రెడ్డి, పిఎన్‌ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, మెరుగు వెంకటేశం, కందడి సత్తిరెడ్డి, వాకిటి వెంకటరెడ్డి, మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు, చీరక శ్రీశైలం రెడ్డి,కలుకూరి ముత్యాలు,కర్ణకంటి యాదయ్య,కవిడే సురేష్,దుబ్బ లింగం,బూడిద మనమ్మ, ప్రజా సంఘాల నాయకులు వేముల నాగరాజు,ఉండాటి పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 10న క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తి తో జైల్ భరో కు సిద్ధం కండి: సీఐటీయూ

**ఇల్లందు ,మీడియా టుడే;-**



స్థానిక పాత ఇల్లందు, సుభాష్ నగర్ లలో జరిగిన అంగన్వాడీ సెక్టార్ మీటింగుల్లో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) భద్రాద్రి జిల్లా ఉపాధ్యక్షులు కళ్ళేపల్లి మరియా, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ నబీ లు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం తెచ్చిన 4లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,అంగన్వాడి టీచర్స్ కు 41వేలు హెల్పర్స్35వేల వేతనం ఇవ్వాలని, ప్రభుత్వ 4, వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, పెన్షన్ 10వేలు ఇవ్వాలని, పీ ఎం శ్రీ ప్రీ ప్రైమరీ విద్యను ఐసిడీఎస్ కే అప్పగించాలని, ఐసిడీఎస్ కు బడ్జెట్ పెంచాలని,బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. అందుకోసం ఆగస్టు 10న దేశ వ్యాప్తంగా జరిగే జైల్ భరో జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో ఫాతిమా,సుభద్ర, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# కిచెన్ గార్డెన్ (పెరటి తోటల పెంపకం)ఏర్పాటు పై అవగాహన



**మీడియా టుడే గరిడేపల్లి ఆగస్టు 1:**
గరేడిపల్లి మండలంలోని పొనుగోడు గ్రామంలో రైతులు మరియు గ్రామీణ మహిళలకు కిచెన్ గార్డెన్ ఏర్పాటు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైతన్య యూనివర్సిటీ వ్యవసాయ విద్యార్థినిలు మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఇంటి పరిసరాల్లో ఖాళీ స్థలాన్ని వినియోగించుకొని కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా తాజా, పోషక విలువలు అధికంగా ఉన్న, సురక్షితమైన కూరగాయలను ప్రతిరోజూ పొందవచ్చని తెలిపారు. అలాగే కుటుంబ పోషకాహారం మెరుగుపడటంతో పాటు కూరగాయల కొనుగోలు ఖర్చు కూడా తగ్గుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో బెండకాయ విత్తనాల విత్తే విధానంపై ప్రత్యక్ష ప్రదర్శన నిర్వహించి, నెల తయారీ, సరైన విత్తనాల దూరం, నీటి యాజమాన్యం, సేంద్రియ ఎరువుల వినియోగం, కలుపు నివారణ మరియు సమగ్ర చీడపీడల యాజమాన్య పద్ధతులను వివరించారు. అదనంగా, కిచెన్ గార్డెన్‌కు అవసరమైన వివిధ రకాల కూరగాయల విత్తనాలు కే.వి.కే గడ్డిపల్లిలో అందుబాటులో ఉన్నాయని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైతన్య డీమ్డ్ టు బీ యూనివర్సిటీ విద్యార్థినులు రితిక, స్నేహవల్లి, సుచరిత, అనూష, వినయశ్రీ, దివ్య మరియు రైతులు పాల్గొన్నారు.

# ద్వారకుంటలో బాలల గ్రామసభ



**కోదాడ, ఆగస్టు 01 (మీడియా టుడే)–:**
ద్వారకుంట గ్రామ పంచాయతీలో బాలల గ్రామ సభ సర్పంచ్ పాలకు సురేష్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. తదనంతరం వారు మాట్లాడుతూ బాలల సభ అనేది మనలోని ప్రతిభను వెలికితీసే వేదిక, ఇక్కడ ప్రసంగాలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా మన ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. అలాగే నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, సమయపాలన, మరియు వేదికపై మాట్లాడే నైపుణ్యం కూడా అభివృద్ధి చెందుతాయి.విద్యార్థులమైన మనం బాగా చదవడంతో పాటు మంచి నడవడి, పెద్దల పట్ల గౌరవం, ఉపాధ్యాయుల పట్ల మర్యాద, తోటి విద్యార్థులతో స్నేహభావం కలిగి ఉండాలి. మొబైల్ ఫోన్ వినియోగాన్ని తగ్గించి పుస్తకాల వైపు,ఆటలు, సృజనాత్మక, కార్యక్రమాలకు ఎక్కువ సమయం కేటాయించాలి.మన పాఠశాలను పరిశుభ్రంగా ఉంచడం, మొక్కలు నాటడం, పర్యావరణాన్ని కాపాడడం, మరియు సమాజానికి ఉపయోగపడే మంచి పనులు చేయడం ప్రతి విద్యార్థి బాధ్యత అని తెలిపినారు.ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ కృష్ణ ,సెక్రటరీ వెంకటేశ్వర్లు వార్డ్ మెంబర్ పాలడుగు జాన్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గెజిటెడ్ అధ్యాపకుల సంఘం యాదాద్రి జిల్లా కార్యదర్శి గా డా.జి.కిషన్ ఏకగ్రీవంగా ఎన్నిక



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే, ఆగస్టు 01:రామన్నపేట,ప్రతినిధి**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ అధ్యాపకుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శిగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ డి.కిషన్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా కళాశాలలో అభినందన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం మాట్లాడుతూ గతంలో కూడా జిల్లా అధ్యక్షుడిగా, జిల్లా కార్యదర్శిగా కిషన్ పనిచేసి మూడవ పర్యాయం మళ్లీ జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం గర్వించదగ్గ విషయమని అన్నారు. నిరంతరం సభ్యుల సమస్యల పరిష్కారం చేయడంలో ముందుండాలని,ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధి కోసం పాటుపడాలని కోరారు.ఈ సందర్భంగా అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది కిషన్ ను అభినందించారు.

# జనగామ జిల్లాకు విచ్చేసిన హైకోర్టు జడ్జీ సూరేపల్లి నందా

**జనగామ జిల్లామీడియా టుడే ఆగస్టు 01:**





హైకోర్టు,అడ్మినిస్ట్రేషన్,జనగామ జిల్లా పోర్ట్ ఫోలియో జడ్జీ సురేపల్లి నందా జిల్లాకు విచ్చేశారు.ఈ సందర్భంగా పోలీసు అధికారులు నిర్వహించిన గౌరవ వందనాన్ని హైకోర్టు జడ్జీ స్వీకరించారు.ఈ నేపథ్యంలో పోలీసు కమిషనర్ (సీపీ) శ్వేత, జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,జనగామ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రతిమ మర్యాదపూర్వకంగా హైకోర్టు జడ్జీని కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి,ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో న్యాయ శాఖ,పోలీసు శాఖ అధికారులు పాల్గొన్నారు.

# మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగింపు

**- జిల్లా యంత్రాంగం హై అలర్ట్ -- 24ఐ7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు -- ప్రజల ప్రాణ రక్షణే ప్రభుత్వ తొలి ప్రాధాన్యం: జిల్లా కలెక్టర్ అంకిత్**



**భద్రాచలం,ఆగస్టు 1(మీడియా టుడే):**
భద్రాచలం వద్ద గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తూ శనివారం సాయంత్రానికి 55.50 అడుగుల నీటిమట్టంతో మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. ప్రస్తుతం 14,26,684 క్యూసెక్కుల వరద ప్రవాహం దిగువకు వెళున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అంకిత్ క్షేత్రస్థాయిలో వరద పరిస్థితులను సమీక్షించి అధికారులకు అప్రమత్తత ఆదేశాలు జారీ చేశారు. అదే సమయంలో వర్షాలు, వరదల నేపథ్యంలో అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు జిల్లా కేంద్రంలో 24ఐ7 జిల్లా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు.శనివారం భద్రాచలం గోదావరి స్నాన ఘాట్లు, కరకట్ట ప్రాంతం, భద్రాచలం--కూనవరం ప్రధాన రహదారి వెంట వరద పరిస్థితులను పరిశీలించిన కలెక్టర్, ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద ప్రవాహం, ముంపు గ్రామాల పరిస్థితి, సహాయక చర్యల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం క్షణక్షణం అప్రమత్తంగా ఉండాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.లోతట్టు ప్రాంతాల్లో ముందస్తు హెచ్చరికలు.. పునరావాసానికి ప్రాధాన్యం. ముంపు ముప్పు ఉన్న గ్రామాల్లో టామ్‌టామ్, మైకింగ్ ద్వారా ప్రజలకు నిరంతరం హెచ్చరికలు జారీ చేయాలని, పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రమాదం ఉన్న గ్రామాల ప్రజలను ఆలస్యం చేయకుండా సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించాలని, అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.పునరావాస కేంద్రాల్లో తాగునీరు, నాణ్యమైన ఆహారం, పారిశుధ్య వసతులు, నిరంతర విద్యుత్ సరఫరా, వైద్య సేవలు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, వృద్ధులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రతి కేంద్రంలో వైద్య బృందాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.భద్రతా చర్యలు కట్టుదిట్టం..భద్రాచలం--కూనవరం ప్రధాన రహదారిపై వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్, నీరు చేరిన ప్రాంతాల్లో వెంటనే బ్యారికేడ్లు ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. బ్యారికేడ్లను దాటి ఎవరూ వెళ్లకుండా పోలీసు శాఖ నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని, అవసరమైతే అదనపు పోలీసు బలగాలను మోహరించాలని సూచించారు.ప్రజలు గోదావరిలో స్నానం చేయడం, ఈత కొట్టడం, వరద నీటిలోకి వెళ్లడం, సెల్ఫీలు లేదా వీడియోల కోసం ప్రమాద ప్రాంతాలకు వెళ్లడం, వంతెనలు, కరకట్టలు, వరద ప్రవాహం ఉన్న ప్రాంతాల్లో సంచరించడం పూర్తిగా మానుకోవాలని హెచ్చరించారు. వరద సమయంలో చేపల వేట లేదా పడవల ద్వారా ప్రయాణాలు చేయరాదని స్పష్టం చేశారు.అత్యవసర పరిస్థితుల్లో భద్రాచలం ఫ్లడ్ కంట్రోల్ రూమ్ -- 08744-241950 లేదా వాట్సాప్ నంబర్ 9392919743కు సమాచారం అందించాలని సూచించారు. విద్యుత్ తీగలు నీటిలో పడిన ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, చిన్నారులను వరద నీటి సమీపానికి అనుమతించవద్దని, పశువులను కూడా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ప్రజలకు సూచించారు.జిల్లా కేంద్రంలో 24ఐ7 కంట్రోల్ రూమ్.వర్షాకాల అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కార్యాలయం, జీ--19 గదిలో 24 గంటలూ పనిచేసే జిల్లా కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ అంకిత్ వెల్లడించారు. ఆగస్టు 3 నుంచి మూడు షిఫ్టుల్లో వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు విధులు నిర్వహిస్తారని తెలిపారు.ఉదయం 7.00 నుంచి మధ్యాహ్నం 2.00 గంటల వరకు, మధ్యాహ్నం 2.00 నుంచి రాత్రి 9.00 గంటల వరకు, రాత్రి 9.00 నుంచి మరుసటి రోజు ఉదయం 7.00 గంటల వరకు మూడు షిఫ్టుల్లో కంట్రోల్ రూమ్ నిరంతరాయంగా పనిచేయనుంది.ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదు, సమాచారం వెంటనే నమోదు చేసి సంబంధిత శాఖలకు చేరవేసి తక్షణ చర్యలు తీసుకునేలా సమన్వయం చేయాలని విధుల్లో ఉన్న సిబ్బందికి కలెక్టర్ ఆదేశించారు. అందిన ప్రతి ఫిర్యాదుపై తీసుకున్న చర్యలను ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు.జిల్లాలో ఎక్కడైనా రహదారులు దెబ్బతినడం, లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండడం, వాగులు, వంకలు పొంగిపొర్లడం వంటి పరిస్థితులు ఏర్పడితే సంబంధిత శాఖలు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. శాఖల అధికారులు విధుల్లో పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలని, నిర్లక్ష్యం లేదా ప్రభుత్వ ఆదేశాల ఉల్లంఘనపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.చివరగా, ప్రజల ప్రాణాలు,ఆస్తుల రక్షణే ప్రభుత్వ అత్యున్నత ప్రాధాన్యమని, వదంతులను నమ్మకుండా అధికారిక సమాచారాన్నే విశ్వసించాలని, అత్యవసర పరిస్థితుల్లో జిల్లా కంట్రోల్ రూమ్ 08744-241950 నంబర్‌కు సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ విజ్ఞప్తి చేశారు.

# సుమారు 2 కోట్ల విలువైన 4 వేల బస్తాల పైగా నకిలీ డిఏపి సీజ్

**సూర్యాపేట జిల్లా/ మఠంపల్లి**
**మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: ఆగస్టు 1.**
6 గురు నిందితుల అరెస్ట్ చేసిన మఠంపల్లి పోలీస్. హుజూర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం నందు జరిగిన మీడియా సమావేశంలో కేసు వివరాలు అరెస్టు వివరాలు వెల్లడించిన కోదాడ డివిజన్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి. నఖిలీ ణూ్రా (అడుగుమందు) తయారుచేసి, అమాయకులు అయిన రైతులను మోసం చేస్తూ అమ్ముతున్నా ముఠా గుట్టు రట్టు చేసిన మట్టంపల్లి పోలీసులు.రైతుల అవసరాలు అదునుగా చేసుకొని రైతులను మోసం చేయాలని ఉద్దేశంతో కొంతమంది వ్యక్తులు ఒక గ్రూపుగా ఏర్పడి నకిలీ డి ఏ పి తయారుచేసి అమాయకులైన రైతులను మోసం చేయాలని ఉద్దేశంతో అధిక ధరలకు ఎక్కువ మొత్తంలో డిఏపి కట్టలు అందుబాటులో ఉండే విధంగా చేసి రైతులను మోసం చేసిన అక్రమ సంపాదన చేసినవారిని ఈరోజు అన్ని ఆధారాలతో పట్టుకున్న హుజూర్నగర్ సీఐ జి. చరమందరాజు మరియు మట్టంపల్లి ఎస్ఐ ప్రవీణ్ కుమార్, వారి సిబ్బంది. కేసు వివరాలలోకి వెళితే,తేదీ: 15.07.2026 రోజు మట్టంపల్లి మండల వ్యవసాయ అధికారి అయిన బొలిశెట్టి శ్రీనివాస్ వారికి వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు మట్టంపల్లి మండలంలోని రఘునాధపాలెం గ్రామం కొండేటి పిచ్చిరెడ్డి అనునతను నఖిలి డి ఏ పి కట్టలను రైతులకు అమ్మితున్నాడు అనే సమాచారం మేరకు వారు విచారణ జరిపి కొండేటి పిచ్చిరెడ్డి రైతులకు అమ్మిన డి ఏ పి కట్టలను నఖిలీవి అని నిర్ధారణ అయినది అని అతనిపై మరియు ఇట్టి నేరానికి సమబందించిన వారిపై చట్టరీత్యా చర్యగురించి మట్టంపల్లి పోలీసు స్టేషన్ నందు ధరఖాస్తు ఇవ్వగా, మట్టంపల్లి ఎస్ఐ ప్రవీణ్ కుమార్ జతీ.చీశీ.148/2026 ఖ/o 318 (4) దీచీూ ఖఅ జశ్రీఖబంవ 19 శిట్ ష్త్రవ ఖీవతీఅశ్రీఐఓవతీ (జశీ్‌తీశీశ్రీ) ూతీసవతీ (ఖీజూ), 1985 లో కేసు నమోదు చేసిన తరువాత హుజూర్నగర్ సిఐ జి. చరమందరాజు కు ఈ కేసును విచారణ చేయగా తీగ లాగితే డొంక కదిలిన చందాన విస్తుపోయే నిజాలు బయట పడినవి. తేదీ




30.07.2026 రోజు నమ్మదగిన సమాచారం మేరకు మొదటి నేరస్తుడు అయిన కొండేటి పిచ్చిరెడ్డి ని రఘునాధపాలెం గ్రామం నందు పట్టుకొని అతన్ని విచారించి గా ఒప్పుకొని తీగలాగితే డొంక కదిలినట్టు మహేశ్వర్ రెడ్డిని బక్కమంతులగూడెం గ్రామం నందు అరెస్ట్ చేసి విచారించగా మిగతా నాలుగురు నేరస్తులను పెద్ద అంబర్ పేట వద్ద అందరూ కలిసి కోర్టును ఆశ్రయించి కోర్ట్ వారి నుండి బెయిల్ పొందుటగురించి ప్రణాళికలు వేస్తుండగా వారిని కూడా పట్టుకోవడం జరిగింది.

# దేశ్ ముఖ్ భూస్వాములను తరిమిన మహావీరుడు కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి



**జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం**
**మీడియా టుడే ఆగస్టు 01:**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు నాటి భూస్వాములను నిజాం రజాకార్లను తరిమిన మహావీరుడు కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చిట్యాల సోమన్న, సహాయ కార్యదర్శి సోమసత్యం అన్నారు. శనివారం రోజు పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ కాంస్య విగ్రహం ఎదుట కాచం కృష్ణమూర్తి 20వ వర్ధంతిని పురస్కరించుకుని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల కోసం అనేక ఆటుపోట్లు నిర్బంధాలను అధిగమించి పీడిత ప్రజల పక్షాన నిలిచి మహోత్సవ తెలంగాణ సాయుధ రైతన్న పోరాటంలో సముచిత పాత్రను పోషించారని, విపత్కర పరిస్థితి ఎదురైనప్పుడు మెలకువగా చాకచక్యంగా వ్యవహరించడంలో బహు నేర్పరి ఐలమ్మ భూ పోరాటం దొడ్డి కొమరయ్య నేలకొరిగిన ఉదాంతం నుంచి కృష్ణమూర్తి కార్యాచరణ ముమ్మురమైందని,భాంచన్ దొర కాల్మొక్త బక్క చిక్కిన పేదలతో బంధువులు పట్టించి దొరలను జాగిందారలను తరిమి కొట్టి దున్నేవాడికి భూమిని పంచి వేలాది గ్రామాల ప్రజలను విముక్తి చేసి కూలి పోరాటాలకు నాయకత్వం వహించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేస్తూ గ్రామీణ పేదలకు వ్యవసాయ కూలీలకు అండగా నిలిచారని,నేడు కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనం కోసం పనిచేస్తుందని దేశాన్ని కార్పోరేట్ శక్తులకు దారతత్వం చేస్తూ గ్రామీణ పేదలకు జీవన ఆధారంగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వేరం చేయడానికి విబిజి రాంజీ పథకాన్ని అమలు చేయడం దుర్మార్గమైన చర్య అని,ఉపాధి కల్పించాల్సిన ప్రభుత్వం కొత్త నిబంధనలకు పేరుతో కూలీలను పనులకు దూరం చేస్తూ గ్రామీణ ప్రజల పొట్టకొడుతుందని,రోజుకు 700 రూపాయలు కనీసం కూలి ఇవ్వకుండా రెండు పూటలా ఫోటో క్యాప్చర్ లాంటి ఇబ్బందికర నిబంధనలతో కూలీలను వేధించడం సిగ్గుచేటని,నేటి తరానికి కృష్ణమూర్తి జీవితం ఆదర్శమని, నడిచిన పోరుబాటలో ప్రజలను చైతన్యం చేస్తూ కష్టజీవుల రాజ్య స్థాపన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కౌడాగాని మల్లేష్, మాద్రాజు నారాయణ, చిట్యాల సంధ్యారాణి, వేల్పుల కొమురయ్య, కడారి పెద్ద యాకయ్య,కాకర్ల చిన్న సోమయ్య, పద్మ,బి మధుసూదన్ రెడ్డి,సిఐటియు నాయకులు పెండ్లి భాస్కర్,ఏ వెంకన్న, టి రాజు,ఏ సమ్మన్న, ఎండి ఫరీద్,ఏ రాజు,కే అశోక్, డి పెద్దాపురం,దామోదర్,ఏ ఎల్లయ్య,ఓగ్గుల కొమరయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# వారాంతపు పోలీస్ పరేడ్ నిర్వహణ

**సూర్యాపేట జిల్లా మీడియా టుడే,**
**స్టాఫ్ రిపోర్టర్: ఆగస్టు 1.**
హాజరైన జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్. సిబ్బంది గర్వంగా పోలీసు సేవలు అందించి గౌరవంగా ఉండాలని అని సూచించారు.బి– వత్తిడి వద్దు.. స్వేచ్ఛగా పని చేయాలి.– ప్రజా భద్రత, భరోసా పోలీసు కర్తవ్యం.– ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో జిల్లా పోలీస్. ప్రతి శనివారం నిర్వహించే వారాంతపు పోలీసు పరేడ్ జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ఎస్పి నరసింహ ఐపిఎస్ హైజరై సిబ్బంది గౌరవ వందనం స్వీకరించి పరేడ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ పోలీసు యూనిఫాంకు సమాజంలో ప్రత్యేక గౌరవం ఉన్నది, యూనిఫాం లో ఉన్న పోలీసు రోడ్డుపై నిలబడితే ప్రజలకు కొండంత ధైర్యం, అండ ఉంటుంది అన్నారు. గర్వంగా ప్రజలకు సేవలు అందించి గౌరవంగా ఉండాలి అని, క్రమశిక్షణ తో ఉంటూ విధుల్లో నైపుణ్యం చూపి సామర్థ్యంతో పని చేయాలని అన్నారు. అందుబాటులో ఉన్న సాంకేతిక వనరులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సిబ్బంది వ్యాయామం, యోగ వంటివి ఆచరిస్తూ శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలి, వత్తిడి లేకుండా పని చేయాలని అన్నారు. ఆర్థిక పరమైన క్రమశిక్షణ కలిగి వచ్చే జీతాన్ని సక్రమ మార్గంలో పొదుపు చేసుకోవాలి, పిల్లలను ఉన్నత చదువులు చదివించాలి అన్నారు. పోలీసు సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తాం అన్నారు. పోలీసు శాఖ, పోలీసు అధికారులు ప్రజలకు సేవలు అందించడంలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటున్నారు, ప్రజా భద్రత, రక్షణ పోలీసు



లక్ష్యం అన్నారు..దీని కోసం రాత్రింబవళ్ళు కృషి చేస్తున్నాము, సాంకేతికత సద్వినియోగం తో ముందుకు వెళుతున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డిఎస్పీ లు రవి, ప్రసన్న కుమార్, నరసింహ చారి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ జానయ్య, సిఐ లు వెంకటయ్య, రాజశేఖర్, మగ్దుం అలీ, ఆర్ఎస్ఐ లు, పట్టణ, రూరల్ సర్కిల్స్ ఎస్ఐ లు, సిబ్బంది ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**చిలుకూరు :-ఆగస్ట్ 1(మీడియా టుడే )**



కోదాడ జడ్చర్ల నేషనల్ హైవే పై చిలుకూరు మండలం సీతారామపురం స్టేజి సమీపంలో ద్విచక్ర వాహనం బోలేరో ఢీ కోట్టడంతో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలై పరిస్థితి అత్యంత విషమంగా ఉంది.మృతుడు మఠంపల్లి మండల కేంద్రానికి చెందిన భూక్య నరసింహ (19)ఫోటో గ్రాఫర్ గా పనిచేస్తున్నారు. సీరియస్ గా ఉన్న మరో వ్యక్తి భోజ్య తండా కు చెందిన గుగులోతు గోపి రాములు అలియాస్ కొండ గా గుర్తించారు . స్థానికులు 108 ద్వారా హుజూర్ నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించగా పరిశీలించిన డాక్టర్ భూక్య నరసింహ మృతి చెందాడని నిర్ధారించారు . గుగులోతు గోపి రాములు ఆరోగ్య పరిస్తితి అత్యంత విషమం గా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు.

# రైతులు ఆరుతడి పంటలకి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి

**కోదాడ, ఆగస్టు 01 (మీడియా టుడే)-:**




కోదాడ మండల పరిధిలో గుడిబండ గ్రామ పంచాయితీలో ఆరుతడి పంటల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ అధికారి (ఏవో) రజిత పాల్గొన్నారు. తదనంతరం వారు మాట్లాడుతూ.ఎల్‌నినో ప్రభావం కారణంగా వరి సాగు చేస్తే రైతులు నష్టపోయే అవకాశం ఉందని, అందువల్ల నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని కంది, పెసర, మినుము వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు.అనంతరం వ్యవసాయ అధికారి రజని గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య చేతుల మీదుగా రైతులకు కంది విత్తనాలను పంపిణీ చేశారు. అలాగే ఆరుతడి పంటల సాగు విధానాలు, పంటల ఎంపిక, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు విలువైన సూచనలు అందించారు. ఈకార్యక్రమంలో ఏఈఓ పిచ్చయ్య , గ్రామ రైతులు పాల్గొన్నారు.

# గుడిబండ లో ఘనంగా ఆషాడ గోరింటాకు సంబరాలు

**కోదాడ, ఆగస్టు 01 (మీడియా టుడే)-:**



గుడిబండ గ్రామంలో శనివారం ఆషాడ మాసం సందర్భంగా వార్డు కౌన్సిలర్ ఓరుగంటి రమాదేవి, పోనగళ్ళ విజయలక్ష్మి ఆధ్వర్యంలో గోరింటాకు పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై చేతులకు గోరింటాకు పెట్టుకున్నారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ రమాదేవి, విజయలక్ష్మిలు మాట్లాడుతూ.. గోరింటాకు పెట్టుకోవడం ఆరోగ్యానికి మంచిది అని ఇది మన సంస్కృతి అని నిర్వాహకులు తెలిపారు. అలాగే గౌరీ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి సాంప్రదాయ పాటలు, ఆటలతో వేడుకను ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ ప్రశాంతి, స్థానికులు తేజశ్రీ, తూమాటి ఝాన్సీ, సిహెచ్ లక్ష్మి, చింత మాధవి, వనజమ్మ, నిర్మల, ఓరుగంటి డిష్, పిచ్చుకల రాధ, సౌజన్య, వెంకట్ రావమ్మ, దుర్గ, మమత, పద్మ, తులసమ్మ, అనుష, బెజవాడ వెంకట రావమ్మ, తదితరులు స్థానిక మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.

# పిల్లల హక్కుల పరిరక్షణలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకం

**పాఠశాలల్లో విద్యార్థుల ప్రవర్తనలో మార్పులు గమనిస్తే వెంటనే స్పందించాలి**

**జిల్లాలో బాల్య వివాహాలు, బాల కార్మికత్వాన్ని పూర్తిగా నిర్మూలించాలి**

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి కళ్యాణ చక్రవర్తి**



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (ఆగస్టు 01)**

పిల్లల హక్కుల పరిరక్షణ,భద్రత కల్పించడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి,జిల్లా న్యాయ సేవా సంస్థ చైర్మన్ కళ్యాణ చక్రవర్తి అన్నారు.జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో నాల్స "పిల్లలకు అనుకూల న్యాయ సేవల పథకం--2024" పై చైల్డ్ ప్రొటెక్షన్ అధికారుల కోసం శనివారం గద్వాల పట్టణంలోని అనంత ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఒక రోజు అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,నాల్సా --పిల్లలకు అనుకూల న్యాయ సేవల పథకం--2024 ద్వారా ప్రతి చిన్నారికి ఉచిత న్యాయ సహాయం,పిల్లలకు అనుకూలమైన న్యాయ సేవలు అందించడం అన్నారు.అలాగే వారికి చట్టాలపై అవగాహన, అవసరమైన కౌన్సెలింగ్, రక్షణ,పునరావాసం అందించడమే లక్ష్యమన్నారు.పిల్లల గోప్యత, గౌరవం,భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ,సంబంధిత శాఖల సమన్వయంతో వారి శ్రేయస్సు కోసం ఈ పథకం పనిచేస్తుందని వివరించారు.పోక్సో (ఫూజూూ) చట్టం--2012లో మొత్తం 46 సెక్షన్లు ఉన్నాయని,ఈ చట్టం ప్రకారం 18 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి ఒక్కరూ పిల్లలుగా పరిగణించ బడతారని తెలిపారు. పిల్లలను లైంగిక నేరాల నుంచి రక్షించడం బాధితులకు న్యాయ పరిరక్షణ కల్పించడం నేరస్థులకు కఠిన శిక్షలు విధించడమే పోక్సో చట్టం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.పాఠశాలలో విద్యార్థుల ప్రవర్తనలో అసాధారణ మార్పులు కనిపిస్తే ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.పిల్లలతో ఆప్యాయంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవాలని, వేధింపులు లేదా హింసకు గురవుతున్నట్లు అనుమానం వచ్చిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ఆదేశించారు.ప్రతి విద్యార్థి భద్రత,సంక్షేమంపై ఉపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.పాఠశాల మానేసిన పిల్లలను తిరిగి విద్యాభ్యాసంలోకి తీసుకురావడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించాలని అన్నారు.పిల్లలపై జరిగే వేధింపులు,బాల్య వివాహాలు, బాల కార్మికత్వాన్ని అరికట్టేందుకు సంబంధిత అధికారులు చట్టాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని, ప్రతి చిన్నారికి సురక్షితమైన, వివక్షలేని వాతావరణం కల్పించడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు.అనంతరం నాల్సా -- పిల్లలకు అనుకూల న్యాయ సేవల పథకం--2024పోక్సో చట్టం,బాలల హక్కులు బాల్య వివాహాల నివారణ బాల కార్మిక నిర్మూలన, పిల్లల రక్షణపై అవగాహన కల్పించే లఘు చిత్రాన్ని ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ సెషన్స్ న్యాయమూర్తి వి.శ్రీనివాస్,జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ కార్యదర్శి ఎ.నాగరాజు జిల్లా విద్యా శాఖ అధికారి విజయ లక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి సునంద, సీడీపీఓ ఆకాశ దీప్తి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బొందలపల్లి పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఈఓ రమేష్

## విద్యార్థుల విద్యా ప్రమాణాలతో పాటు ఆరోగ్యంపైనా ప్రత్యేక దృష్టి సారించాలి.




**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 1):**

నాగర్ కర్నూల్ మండలంలోని బొంతలపల్లి పాఠశాలను యు ఆర్ ఎస్ పాఠశాల ప్రాథమికోన్నత పాఠశాలను శనివారం జిల్లా విద్యాధికారి రమేష్ అకస్మికంగా తనకి చేశారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలతోపాటు ఆరోగ్యం పైన ప్రత్యేక దృష్టి సాధించాలని అనాథలు, వలస కార్మికుల పిల్లల పట్ల మరింత బాధ్యతతో వ్యవహరించాలని ఉపాధ్యాయులకు డిఇఓ సూచించారు.పాఠశాలల విద్యా ప్రమణాలు, విద్యార్థుల అభ్యాస నైపుణ్యాలు, ఉపాధ్యాయుల బోధన తీరు, హాజరు, మధ్యాహ్న భోజన నిర్వహణ, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారి ఆరోగ్యం, పోషకాహారం, భద్రతపై కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బందికి స్పష్టం చేశారు.ముందుగా అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన డీఈఓ తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. పాఠ్యాంశాలపై వారి అవగాహన, చదివే సామర్థ్యం, రాత నైపుణ్యం, ప్రశ్నలకు సమాధానాలు చెప్పే విధానాన్ని పరిశీలించి విద్యా ప్రమాణాలను అంచనా వేశారు. ప్రతి విద్యార్థి అభ్యాస స్థాయిని గుర్తించి, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులలో నేర్చుకునే ఆసక్తిని పెంపొందించేలా బోధన కొనసాగించాలని చెప్పారు.ఈ సందర్భంగా విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులపై కూడా డీఈఓ ప్రత్యేకంగా ఆరా తీశారు. రెగ్యులర్‌గా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం,విద్యార్థులకు పోషకాహారం అందించడం, పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడం, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించడం వంటి అంశాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఆరోగ్యంగా ఉన్న విద్యార్థులే విద్యలో మెరుగైన ఫలితాలు సాధిస్తారని తెలిపారు.యూఆర్ఎస్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల్లో ఎక్కువ మంది అనాథలు, వలస కార్మికుల పిల్లలు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన వారేనని గుర్తు చేస్తూ, అలాంటి విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు తల్లిదండ్రుల మాదిరిగా బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. వారి చదువుతో పాటు ఆరోగ్యం, మానసిక స్థైర్యం, వ్యక్తిగత శ్రేయస్సుపైనా నిరంతరం శ్రద్ధ వహించాలని, ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే గుర్తించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించిన డీఈఓ విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు నమోదును పరిశీలించారు. విద్యార్థుల అభ్యాస ప్రమాణాలను పరీక్షించి బోధన నాణ్యతను మరింత మెరుగుపర్చేందుకు అవసరమైన సూచనలు చేశారు. తరగతులు సమయానికినిర్వహించడం, ప్రతి విద్యార్థికి వ్యక్తిగత శ్రద్ధతో బోధన అందించడం ద్వారా విద్యా ఫలితాలను మెరుగుపర్చాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలోఅమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా డీఈఓ పరిశీలించారు. భోజనం నాణ్యత, వంటశాల పరిశుభ్రత, మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా లేదా, విద్యార్థులకు సరిపడా పోషకాహారం అందుతున్నదా అనే అంశాలను పరిశీలించి సంబంధిత సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మధ్యాహ్న భోజన పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, ఆహార నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు.నాణ్యమైన విద్య,ఆరోగ్యం, పోషకాహారం, పరిశుభ్రత వంటి అంశాలపై సమాన దృష్టి సారిస్తేనే ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించగలరని ఆయన అన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని డిఇఓ రమేష్ కుమార్ సూచించారు.

# రెండు వారాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ 346 కేసులు నమోదు

**-రూ : 32,60,000/- జరిమానా --29 మందికి వారం రోజులు జైలు శిక్ష**

**-పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వెల్లడి**

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 1:** నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్ని లా అండ్ ఆర్డర్ మరియు ట్రాఫిక్ పి.ఎస్ లలో గడిచిన 2 వారాలలో డ్రంకన్ డ్రైవ్ లో 346 మంది పట్టు బడగా వారిని నిజామాబాద్, బోధన్, అర్మూర్ కోర్టులలో వారిని హాజరు పర్చగా ఇందులో 29 మందికి వారం రోజుల పాటు జైలు శిక్ష విధించడం జరిగిందని మిగిలిన వారికీ 32,60,000/- జరిమానా విధించారు. కమిషనరేట్ పరిధిలో చేసిన తనిఖీలలో అధిక మొత్తంలో త్రాగి వాహనాలు నడిపి పోలీస్ వారికి పట్టుబడటం జరిగింది. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ మరియు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ సమీపాలలో వారి వారి పోలీస్ స్టేషన్ పరిధిలలో వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతోంది. ఇందులో భాగముగా తేది:20-జులై నుండి 1- ఆగస్టు వరకు వాహన తనిఖీలు నిర్వహించగా ఇందులో మొత్తం 346 కేసుల నమోదు చేయడం జరిగింది. నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, తెలిపారు. ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపరాదని వాహనానికి సంబంధించిన పత్రలు సక్రమముగా తమ వద్ద ఉంచుకోవాలని డ్రంకన్ డ్రైవ్లో పట్టుబడిన వారి లైసెన్స్ 6 నెలల పాటు సస్పెండ్ చేస్తాయన్నారు. మద్యం త్రాగి వాహనం నడిపి అనుకోని రోడ్ ప్రమాదం జరిగినట్లయితే ఇన్సూరెన్స్ ఉన్న లభించదు. మైనర్లు తాగి వాహనం నడిపి పోలీస్ వారికి దొరికితే మైనర్ మరియు వెహికల్ ఓనర్ పైన ఛార్జ్ షీట్ నమోదు చేయబడును అలాగే జైలు శిక్ష విధించే అవకాశం కలదు. ఒక సారి కంటే ఎక్కువ సార్లు పట్టుబడినట్లయితే జైలు శిక్ష విధించబడును, మోటర్ వెహికల్ యాక్ట్ 1989 చట్టం సవరణ 2019 అమలులో ఉన్నందున డ్రంక్ అండ్ డ్రైవ్ లో మొదటిసారి పట్టుబడినట్లయితే 10,000/- జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్ష లేదా జరిమానా తో పాటు జైలు శిక్ష విధించబడును. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ లో రెండోసారి పట్టుబడినట్లైతే 15,000/- జరిమానా లేదా జైలు శిక్ష లేదా జైలు శిక్షతో పాటు జరిమానా విధించబడతాయని పోలీస్ కమిషనర్ తెలిపారు.




# బద్లావ్ జరూరి హై - మార్పు కావాలి

## కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలన నిరసిస్తూ సిపిఐ పాదయాత్ర.



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 1):**

బదలావ్ జరూరి హై మార్పు కావాలి అంటూ కేంద్రంలోని బిజెపి ప్రజా వ్యతిరేక పాలనను నిరసిస్తూ సిపిఐ ఈనెల 6 నుండి 14 వరకు నిర్వహించే పాదయాత్రలు విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం బాల నరసింహ జిల్లా కార్యదర్శి ఒక ప్రకటనలో కోరారు ఈ సందర్భంగా వారు కరపత్రాలు విడుదల చేశారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ లక్ష్మీనాచారి భవన్లో నిర్వహించిన నేతల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆగస్టు నెల 6వ తేదీ నుండి 14 వరకు నాగర్ కర్నూల్ జిల్లా మొత్తం పాదయాత్రలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు,ప్రధాన డిమాండ్లు,1,ధరల పెంపుదలను తక్షణమే అరికట్టాలని,2, సార్వత్రిక విద్య, ఆరోగ్యం అందుబాటులోకి తేవాలని, 3, పంటలకు కనీసం మందులు ధరకు చట్టబద్ధత కల్పించాలని,4, బ్యాలెట్ పేపర్ పద్ధతిలో ఎన్నికలను పునరుద్ధరించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని, 5, దళిత ఆదివాసులపై ఆకృత్యాలను, దాడులను నిలిపివేయాలని,6, ప్రతి యువకుడికి ఉద్యోగం కల్పించాలని,7, మహిళా రిజర్వేషన్ను తక్షణమే అమలు చేయాలని, 8, కార్మికుల హక్కులను పరిటాక్షించాలని,పై డిమాండ్లపై పరిష్కరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ పిలుపులో భాగంగా అమలు చేయాలని, నేడు భారతదేశము ఒక కీలకమైన మలుపులో నిలిచి ఉందని, నరేంద్ర మోడీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్న ఈ దశాబ్ద క్రమంగా ఆందోళన, నిరాశ మరియు పెరుగుతున్న కష్టాలకు దారితీసింది, ఎన్నికల సందర్భంగా బిజెపి అభివృద్ధి, ఉపాధి, సంక్షేమం, సుపరిపాలన మరియు మెరుగైన భవిష్యత్తును అందిస్తామని వాగ్దానం చేసింది, కానీ దానికి బదులుగా, దేశంలో నేడు పెరుగుతున్న నిరుద్యోగం భరించలేని ద్రవ్యోల్బనం ధరల పెరుగుదల, విస్తరిస్తున్న అసమానతలు, బలహీనపడిన గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుదించకపోతున్న ప్రజాస్వామ్యం మరియు పెరుగుతున్న సామాజిక ఉద్రిక్తలను ఎదుర్కొంటుంది, ఈ క్రమంలో ఈ దృఢ విశ్వాసంతోనే, ప్రతి గ్రామం, ప్రతి పట్టణం నగరానికి ఐక్యత, న్యాయం మరియు ప్రజాస్వామ్యం మార్పుల సందేశాన్ని చేరవేస్తూ,,,, ఆగస్టు 6 నుండి 14 వరకు దేశవ్యాప్త రాజకీయ ప్రచారం, పాదయాత్రలకు సిపిఐ పిలుపునిచ్చిందని తెలిపారు.ఈ పాదయాత్రలు 2026 సెప్టెంబర్ 1న న్యూఢిల్లీలోని రామ్ లీలా మధ్యాహ్నం లో జరగబోయే బదలావ్ జరూర్ హే, మార్పు వచ్చే అవసరం ర్యాలీతో ముగుస్తాయి, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగు పాదయాత్రలను సెప్టెంబర్ 1న మార్పు కోసం చలో ఢిల్లీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని సిపిఐ పిలుపు ఇచ్చిందని అన్నారు, నాగర్ కర్నూలు జిల్లాలోని అన్ని గ్రామాల ప్రజలు సిపిఐ పాదయాత్ర బృందానికి సహకరించి ప్రజా సమస్యలను వివరిస్తే ప్రభుత్వాల దృష్టికి తీసుకు పోయి పరిష్కరించే విధంగా పోరాటాల నిర్వహిస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు ఆనంద జి, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, వార్ల వెంకటయ్య, కే కేశవులు గౌడ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఈర్ల చంద్రమౌళి,సిపిఐ బిజినాపల్లి మండల కార్యదర్శి పి.కృష్ణాజి, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, మర్యాద వెంకటయ్య,సూర్య శంకర్ గౌడ్, నాగర్ కర్నూల్ టౌన్ సిపిఐ కార్యదర్శి కొత్త రామస్వామి, బిజినపల్లి మండల సహాయ కార్యదర్శిలు ఈర్ల భూపేష్, మధు గౌడ్, బుగ్గ స్వామి తదితరులు పాల్గొన్నారు,

# ముందస్తు అనుమతులు లేకుండా ప్రజా బహిరంగ కార్యక్రమాలు, సభలు, ర్యాలీలు నిషేధం

**సూర్యాపేట జిల్లా మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్ : ఆగస్టు 1.**

ఈనెల 31 తారీఖు వరకు నిబంధనలు వర్తిస్తాయి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు. ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్‌శాంతి భద్రతల పరిరక్షణ దృశ్య, జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా, జిల్లాలో ఉన్న ప్రశాంత వాతావరణం భంగం కాకుండా, సవ్యంగా కొనసాగించడానికి ఆగస్ట్ ఒకటి నుండి 31 వరకు జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ అమల్లో ఉన్నందున జిల్లాలో డిఎస్పి లేదా ఆ పై స్థాయి అధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ప్రజా సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించరాదని మరియు సన్నాహాలు చేయరాదని తెలిపారు. నిషేధిత ఆయుధాలు, కత్తులు, కర్రలు, దుడ్డు కర్రలు, తుపాకులు, పేలుడు పదార్థాలు, దురుద్దేశంతో నేరాలను ఉసిగొలిపేటువంటి ఆయుధాలు కలిగి ఉండరాదని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది దారి తీసే ప్రజా సమావేశాలు, జన సమూహం లాంటివి పూర్తిగా నిషేధించబడ్డాయని తెలిపారు. అధిక శబ్దం వచ్చే స్పీకర్లు, డీజేలు వంటివి వాటికి అనుమతులు లేవని తెలిపారు. ప్రచార రథాలు, మైకులు, తదితర అధిక శబ్దం పరికరాలు నిషేధించబడ్డాయని సూచించారు. చట్ట ప్రకారం జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం చట్టపరమైన చర్యలకు తప్పవు అని సూచించారు. నిబంధనలను తప్పనిసరిగా ప్రతి ఒక్కరు పాటించాలని తెలిపారు.

ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తుగా దరఖాస్తు చేసుకొని అనుమతులను పొందాలని సూచించారు.

# జడ్పీహెచ్ఎస్ యెల్గోయిలో విద్యార్థులకు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాల పంపిణీ



**యెల్గోయి, మనూర్ మండలం:**
విద్యార్థుల విద్యా ప్రగతి, ప్రభుత్వ సంక్షేమ పథకాల సద్వినియోగం కోసం జడ్పీహెచ్ఎస్ యెల్గోయి పాఠశాలలో ఎస్సీ (షెడ్యూల్డ్ కుల) ధ్రువీకరణ పత్రాల పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ట్రైనీ ఐఏఎస్ అధికారి ప్రతిభ శేఖర్, మండల రెవెన్యూ అధికారి (ఎంఆర్వో) ఎల్.బి. విష్ణు సాగర్, డిప్యూటీ ఎంఆర్వో వి. ఆదర్శ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ సర్పంచ్ శివాజీ రావు పాటిల్, ఉప సర్పంచ్ చె. అంజన్న ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్య, స్కాలర్‌షిప్‌లు, ప్రభుత్వ ఉద్యోగాల సాధనలో అవసరమైన ధ్రువీకరణ పత్రాలను ముందుగానే పొందడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు .జడ్పీహెచ్ఎస్ యెల్గోయి ప్రధానోపాధ్యాయులు ఆర్. దేవిసింగ్ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు అందించడం ఎంతో అభినందనీయమని అన్నారు. కార్యక్రమం విజయవంతానికి సహకరించిన రెవెన్యూ శాఖ అధికారులకు, గ్రామ ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. ఫోటో క్యాప్షన్: జడ్పీహెచ్ఎస్ యెల్గోయిలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేస్తున్న ట్రైనీ ఐఏఎస్ ప్రతిభ శేఖర్, ఎంఆర్వో ఎల్.బి. విష్ణు సాగర్, డిప్యూటీ ఎంఆర్వో వి. ఆదర్శ్ కుమార్, సర్పంచ్ శివాజీ రావు పాటిల్, ఉప సర్పంచ్ చె. అంజన్న, ప్రధానోపాధ్యాయులు ఆర్. దేవిసింగ్ మరియు ఉపాధ్యాయులు.

# అంగన్వాడి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు
## పాల్గొన్న సిడిపిఓ : వెంకటరమణ

**మీడియా టుడే వలిగొండ ఆగస్టు : 01**



యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట ప్రాజెక్టు వలిగొండ మండల పరిధిలోని అక్కంపల్లి గ్రామంలో శనివారం అంగన్వాడి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిడిపిఓ వెంకటరమణ మాట్లాడుతూ తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతను ఇంకా ముర్రుపాలు ఎలా పట్టించాలని మొదటి వ్యాక్సిన్ పట్ల ఆమె అవగాహన కల్పించారు. అదేవిధంగా ముర్రుపాల వలన కలిగే రోగ నిరోధక శక్తి గురించి సిడిపిఓ వివరించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్నటువంటి పౌష్టికాహారాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పి. పారిజాత గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రమౌళి సెక్టార్ అంగన్వాడి టీచర్ మంజుల వివిధ గ్రామాల టీచర్లు రాపోలు సునీత, బాల విజయ, పుణ్యవతి, కళమ్మ, నాగమణి తల్లులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు నైపుణ్యాలతో లక్ష్యాలను చేరుకోవాలి



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (ఆగస్టు 01)**
క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు క్రీడాకారులు నైపుణ్యాలను పెంపొందించుకొని అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గద్వాల మండలం వీరాపూర్ గ్రామంలోని ఎస్ఆర్ విద్యానికేతన్ లో జూలై 29న ప్రారంభమైన సీబీఎస్ఈ సౌత్ క్లస్టర్ (7వ) బాలుర వాలీబాల్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ టోర్నమెంటులో పెద్ద ఎత్తున పాల్గొన్నప్పటికీ నిర్వాహకులు వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడం గర్వకారణమన్నారు. ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది సమన్వయంతో పనిచేసి క్రీడలను విజయవంతం చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ లో పాల్గొన్న ప్రతి క్రీడాకారుడికి, విజేతలకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం వివిధ విభాగాల వారీగా విజేతలు, రన్నర్స్ కు కలెక్టర్ పతకాలు, ట్రోఫీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీబీఎస్ఈ పాఠశాలల పరిశీలకులు శేషు, డైరెక్టర్ రాముడు, ప్రిన్సిపల్ గోన సునీత, ఇతర ఉపాధ్యాయులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఆటో ఒక సందేశం... హిందూత్వ చైతన్యమే లక్ష్యం - శ్రీరాములు అందెల

**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) ఆగస్టు 01 న్యూస్**
మహేశ్వరం నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బడంగ్ పేట్ సర్కిల్ లో గల మీర్ పేట్ డివిజన్ బిజెపి క్వార్టర్స్ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శ్రీ ఆంజనేయ స్వామి వారికి రంగారెడ్డి జిల్లా బిజెపి సీనియర్ నాయకులు గాజుల మధు గారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా గాజుల మధు గారు రూపొందించిన ఈ భూమిపై పుట్టిన ప్రతి ఒక్కరు హిందువులే...మతం మారడం అనేది తండ్రిని మార్చుకోవడంతో సమానం అనే వ్యాఖ్యలతో కూడిన పోస్టర్లను శ్రీరాములు గారు ఆవిష్కరించారు. అనంతరం ఆటో యూనియన్ అధ్యక్షులు వి.శ్రీకాంత్ గారి నేతృత్వంలో సుమారు 100కు పైగా ఆటోలకు పోస్టర్లను అతికించారు. ఈ సందర్భంగా అందెల శ్రీరాములు గారు మాట్లాడుతూ, భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలు, సనాతన ధర్మం పట్ల ప్రజల్లో చైతన్యం పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. సమాజంలో జాతీయ భావన, సాంస్కృతిక విలువలు, హిందూత్వ చైతన్యం మరింత విస్తరించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. "ప్రతి ఆటో ఒక సందేశం... హిందూత్వ చైతన్యమే లక్ష్యం..!" అనే సందేశాన్ని ప్రతి వీధికి తీసుకెళ్లే లక్ష్యంతో ఆటోలకు ఈ పోస్టర్లను అతికిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొలన్ శంకర్ రెడ్డి గారు, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి గారు, బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, డివిజన్ బిజెపి అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ పదాధికారులు బీజేవైఎం నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సీతారాం నగర్ అంగన్వాడి సెంటర్లో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**సూర్యాపేట జిల్లా / హుజూర్ నగర్. మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: ఆగస్టు 1.**
బిడ్డ ఆరోగ్యానికి తల్లిపాలే శ్రీరామరక్ష అని పలువురు మహిళలు అన్నారు. శనివారం హుజూర్ నగర్ అంగన్వాడి కేంద్రం 2 సీతారాం నగర్ లో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిపాలు అమృతంతో సమానమని, పుట్టిన బిడ్డకు గంటలోపే తల్లి ముర్రుపాలు అందించాలని కోరారు. తల్లిపాలు బిడ్డకు మంచి రోగ నిరోధక శక్తిగా తోడ్పడుతుందని, ఆత్మీయ బంధం పెంపొంది స్తుందని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఎండి నసీమా బేగం,ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం లు గర్భిణీ తల్లులు పాల్గొన్నారు.

# పాములపర్తిలో మద్యపాన నిషేధానికి ఏకగ్రీవ తీర్మానం
## సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్,ఉప సర్పంచ్ జుట్టు సుధాకర్



**మర్కూక్ ఆగస్టు 01(మీడియా టూ డే )**
సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో శనివారం నిర్వహించిన గ్రామసభలో యువకుల ఫిర్యాదు మేరకు మద్యపానాన్ని పూర్తిగా నిషేధిస్తూ సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్,ఉప సర్పంచ్ జుట్టు సుధాకర్ పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.గ్రామంలో బెల్టు షాపుల కారణంగా యువత చెడు వ్యసనాలకు బానిసవుతుందని,కుటుంబాల్లోగొడవలు రుగుతున్నాయని ఆరోపిస్తూ గ్రామ యువకులు పాములపర్తిలో సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేయాలని గ్రామ సభలో సర్పంచ్,ఉప సర్పంచ్ పాలకవర్గానికి వినతి పత్రం అందజేశారు.యువకుల ఫిర్యాదుకు వెంటనే స్పందించిన పాలకవర్గం గ్రామసభలో మద్యపాన నిషేధానికి ఏకగ్రీవ తీర్మానం చేశారు.గ్రామంలో అక్రమంగా నడుస్తున్న బెల్టు షాపులను మూసివేయాలని,నిబంధనలు ఉల్లంఘించిన వారికి ఒక లక్ష రూపాయల జరిమానా గ్రామపంచాయతీ విధిస్తుందని పేర్కొన్నారు.ఈ నిర్ణయంతో గ్రామ ప్రజలు,మహిళలు హర్షం వ్యక్తం చేశారు.యువకుల ఫిర్యాదుతో వెంటనే స్పందించిన పాములపర్తి పాలకవర్గానికి యువకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ "మా గ్రామాన్ని మద్య రహిత గ్రామంగా తీర్చిదిద్దుకుంటామని,యువత భవిష్యత్ కోసం తీసుకున్న ఈ నిర్ణయం ఆదర్శ గ్రామానికి పెద్దపీట వేస్తుందని అన్నారు.ఇది ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందని గ్రామస్తులు అన్నారు. అనంతరంగ్రామసభలో యువకుల ఫిర్యాదు మేరకు పాములపర్తిలో మద్యపానాన్ని పూర్తిగా నిషేధిస్తూమని, ఇప్పటి నుండి గ్రామంలో అక్రమంగా బెల్టు షాపులు నడిపిన వారి పై,నిబంధనలు ఉల్లంఘించిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని పాములపర్తి పాలకవర్గం చేసిన ఏకగ్రీవ తీర్మానాన్ని మర్కుక్ ఎస్సై యూనుస్ అహ్మద్ అలీకి అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నరేందర్,వార్డు సభ్యులు చిన్నబోయిని మల్లేశ్,మ్యాకల శ్రీనివాస్,దండు కరుణాకర్,తాడూరీ నవనీత లక్ష్మణ్ గౌడ్,చెక్కల వరలక్ష్మి స్వామి,దేగల ప్రభాకర్,నిరుడు రాజు,కొండనోళ్ళ లక్ష్మి,కొండనోళ్ళ లావణ్య,గ్రామస్తులు తాడెం గణేష్,రాజు,పెద్ద బోయిని కర్ణాకర్,కుమ్మరి కరుణాకర్,రాజు,బాలకిషన్,దొండ మహేష్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ను ఎక్కడికి తరలించవద్దు ఎమ్మెల్యే కు వినతి



**అచ్చంపేట మీడియా టుడే (ఆగస్టు 1)**
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలం కేంద్రంలో ఉన్న పోలీస్ స్టేషన్ ను వంగూరు గేటు (శ్రీశైలం హైవే)కు మారుస్తున్నట్లు వస్తున్న వార్తలను వంగూరు ప్రజలు, యువజన సంఘాలు, పార్టీలకు అతీతంగా వివిధ పార్టీ నాయకులు, వంగూరు మండల కేంద్రంలో ఉన్న పోలీస్ స్టేషన్ నితరలించొద్దని, గ్రామంలోని స్థలం చూసి పోలీస్ స్టేషన్ భవన్ నిర్మాణం చేయాలని అని శనివారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణను కలిసి వినతిపత్రం సమర్పించారు.

# చెరుకట్ట మార్గంలో ప్రమాదానికి చెక్.. సర్పంచ్ చంద్రశేఖర్ చొరవతో కొత్త విద్యుత్ స్తంభాలు, వీధి దీపాల ఏర్పాటు

**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం ఆగస్టు1**



పిట్లం గ్రామంలోని చెరుకట్టకు వెళ్లే మార్గంలో వంగిపోయి ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాలు స్థానికుల్లో ఆందోళన కలిగిస్తున్న నేపథ్యంలో, గ్రామ సర్పంచ్ శ్రీ కుమ్మరి చంద్రశేఖర్ వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించారు. సంబంధిత అధికారులతో సమన్వయం చేసి పాత స్తంభాల స్థానంలో కొత్త విద్యుత్ పోల్స్ ఏర్పాటు చేయించడంతో పాటు, ఆ మార్గంలో వీధి దీపాలను కూడా అమర్చించారు. సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల భద్రతే తమ తొలి బాధ్యత అని తెలిపారు. ముఖ్యంగా రాత్రి సమయంలో చెరుకట్ట మార్గంలో ప్రయాణించే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ఈ పనులను అత్యవసరంగా పూర్తి చేసినట్లు చెప్పారు.

# గోద్మేగాంలో హైమాస్ట్ లైట్లకు మరమ్మతులు
## - గ్రామంలో వెలుగులు పునరుద్ధరణ

**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం ఆగస్టు 1**




మండలం గోద్మేగాం గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో హైమాస్ట్ లైట్లకు నేడు మరమ్మతు పనులు చేపట్టారు. పలురోజులుగా పనిచేయకుండా ఉన్న హైమాస్ట్ లైట్లను సాంకేతిక సిబ్బంది మరమ్మతులు చేసి తిరిగి వెలిగేలా చేశారు. దీంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు రాత్రి వేళల్లో ఎలాంటి అసౌకర్యం కలగకుండా వీధి దీపాల నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. విద్యుత్ దీపాలతో పాటు గ్రామంలోని ఇతర మౌలిక సదుపాయాలను కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన మరమ్మతు పనులు చేపడతామని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి, ప్రజల భద్రతే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

# రైతులకు ప్రభుత్వ రాయితీలు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలి
## కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 1):**
వ్యవసాయ, ఉద్యాన శాఖల పనితీరుపై అధికారులతో శనివారం జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ప్రతి ఏఈఓ తమ క్లస్టర్‌లో 100 ఎకరాల్లో కూరగాయల సాగు లక్ష్యంగా పనిచేయాలని,కూరగాయల సాగుకు ఎకరానికి రూ.3 వేల నుంచి రూ.5 వేల వరకు ప్రభుత్వ రాయితీఉద్యాన పంటలు, ఆయిల్ పామ్ సాగుపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని,డ్రిప్ ఇరిగేషన్, సబ్సిడీలు, మొక్కల పంపిణీపై గ్రామస్థాయిలో ప్రచారం నిర్వహించాలని,రైతుల సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.వ్యవసాయ, ఉద్యాన శాఖలు సమన్వయంతో పనిచేసి రైతులకు మెరుగైన సేవలు అందించాలని,ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత పాటించి అర్హులైన ప్రతి రైతుకు ప్రయోజనం అందించాలనిఆయిల్ పామ్ సాగుకు అనుకూల ప్రాంతాలను గుర్తించి రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు.

# గద్వాల జిల్లాలో న్యాయ విజ్ఞాన సదస్సు బస్సు ప్రారంభం




**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు ( ఆగస్టు 01)**
జోగులాంబ గద్వాల జిల్లా ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంచేందుకు గ్రామీణ ప్రాంతాల్లో న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించేందుకు ఏర్పాటు చేసిన న్యాయ అవగాహన మొబైల్ బస్సును జిల్లా ప్రధాన మరియు సెషన్స్ న్యాయమూర్తి కె కళ్యాణ్ చక్రవర్తి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ (ఋూూ) కార్యదర్శి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జితో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఉచిత న్యాయ సేవలు,లోక్ అదాలత్ ఉపయోగాలు, మహిళలు, వృద్ధుల హక్కులపై ప్రజలను చైతన్యపరచడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని, గ్రామీఈ ప్రజలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు.

# విజయ్ రెడ్డి మృతదేహానికి నివాళులర్పించిన KLR

**నాదర్‌గుల్‌లో కుటుంబ సభ్యులను పరామర్శించిన**

**కాంగ్రెస్ ఇన్‌చార్జి -- యువత ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచన**



**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ), ఆగస్టు 1 న్యూస్**
మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (ఖు=) నాదర్‌గుల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త గడ్డం విజయ్ రెడ్డి మృతదేహానికి నివాళులర్పించారు. కిడ్నీ సంబంధిత అనారోగ్య సమస్యలతో విజయ్ రెడ్డి అకాల మరణం చెందడం పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జిల్లెలగూడ డివిజన్ పర్యటనలో ఉన్న ఖు=, విజయ్ రెడ్డి మృతి విషయం తెలుసుకున్న వెంటనే నాదర్‌గుల్ వైకుంఠధామానికి చేరుకుని పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులను పరామర్శించారు. ఈ క్లిష్ట సమయంలో కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఖు= మాట్లాడుతూ, యువత చదువుతో పాటు ఆరోగ్యంపైనా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. చిన్న వయసులోనే అనారోగ్య కారణాలతో ప్రాణాలు కోల్పోవడం కుటుంబానికే కాకుండా సమాజానికి, పార్టీకి కూడా తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాదర్‌గుల్, బడంగ్‌పేట, బాలాపూర్, మీర్‌పేట, జిల్లెలగూడ, ప్రశాంతి హిల్స్‌తో పాటు మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయ్ రెడ్డికి నివాళు లర్పించారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

**అచ్చంపేట మీడియా టుడే (ఆగస్టు 1):**




ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ వైద్యులకు సూచించారు శనివారం నాగర్ కర్నూలు జిల్లా వంగూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్య శాలను శనివారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సందర్శించారు. ఆసుపత్రిలోని గర్భిణీ స్త్రీలతో మాట్లాడి, బిడ్డల ఆరోగ్యానికి తల్లిపాలు ఎంతో అవసరమని, వాటి విశిష్టతను వారికి వివరించారు. సంబంధిత వైద్య అధికారులు మరియు సిబ్బందితో మాట్లాడి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి , ఆసుపత్రి డాక్టర్లు, వైద్యాధికారులు, మండల ౿ జిల్లా నాయకులు, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**పుట్టిన బిడ్డకు తల్లిపాలే శ్రేయస్కరం-సూపర్వైజర్ సువర్ణ**



**అచ్చంపేట మీడియా టుడే (ఆగస్టు 1):**
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ మున్సిపల్ కేంద్రంలోని 10వ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంగన్‌వాడీ సూపర్వైజర్ సువర్ణ హాజరై గర్భిణీ స్త్రీలు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, డబ్బా పాల కంటే తల్లిపాలే శిశువులకు అత్యంత శ్రేయస్కరమని, బిడ్డ శారీరక, మానసిక ఎదుగుదలకు తల్లిపాలు ఎంతోఉపయోగపడతాయని తెలిపారు. తల్లిపాలలో పోషకాలు సమృద్ధిగా ఉండటంతో పాటు శిశువుకు వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తాయని వివరించారు. అనంతరం 7నెలల నుండి 3 సంవత్సరాల పిల్లల తల్లులకు గుడ్లు, బాలామృతం, పౌష్టికాహారానికి సంబంధించి అంగన్‌వాడీ ఆహార పదార్థాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హబ్బు వెంకటమ్మ, అంగన్‌వాడీ టీచర్ సంధ్య,గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నంబావి మండల కేంద్రంలో ఉపాధి హామీ ఉద్యోగుల పెన్ డౌన్

**మండల ఎంపీడీవో కు వినతి పత్రం అందజేశారు**

**చిన్నంబావి మీడియా టుడే న్యూస్ ఆగస్టు 1**






పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధి హామీ పథకం ఉద్యోగులు శనివారం పెన్‌డౌన్, షట్‌డౌన్ నిరసన చేపట్టారు. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు చిన్నంబావి మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఓ ధనుంజయ రాజు మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం అమలులో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ తమకు తగిన పే స్కేల్, గుర్తింపు కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక, సామాజిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకుశాంతియుతంగా పెన్‌డౌన్, షట్‌డౌన్ నిరసనకొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో ధనుంజయరాజు, ఈసీ వెంకటేశ్వర్లు, టీఏలు మేకల గోపాల్‌యాదవ్, ఈశ్వర్,ఆంజనేయులు, స్వామి, ఆపరేటర్లు శివయ్య, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాచం కృష్ణమూర్తి స్ఫూర్తితో భూ పోరాటాలను ఉధృతం చేద్దాం

**సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు : ఎస్. వీరయ్య**



**మీడియా టుడే వలిగొండ ఆగస్టు : 01**
కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి స్ఫూర్తితో భూ పోరాటాలను ఉధృతం చేద్దామని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య పిలుపునిచ్చారు. శనివారం రోజు సిపిఎం మండల కార్యాలయంలో కొండే కిష్టయ్య అధ్యక్షతన జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశం సందర్భంగా కాచం కృష్ణమూర్తి 20వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసిన అనంతరం వీరయ్య మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో వందలాది గ్రామాల్లో వేలాదిమంది పేదలకు ప్రభుత్వ బంజరాయి, పోరంబోకు, చెరువు శిఖం భూములను భూస్వాముల ఆధీనం నుండి ఎర్రజెండాలు పాతి ప్రజలకు పంచిపెట్టిన గొప్ప నాయకులు కాచం కృష్ణమూర్తి అన్నారు. ఆయన స్ఫూర్తితో నేడు భూమిలేని పేదలకు ప్రభుత్వ భూములను పంచి ఇండ్లు ఇళ్ల స్థలాలు లేని పేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు సాధించేందుకు పోరాటాలను నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రపంచంలో అత్యధిక యువశక్తి కలిగిన దేశం భారతదేశం అని యువశక్తి సామర్థ్యాన్ని దేశ అభివృద్ధికి వినియోగించుకోవడంలో పాలకులు విఫలమయ్యారని నిరుద్యోగ కోరల్లో యువత చిక్కి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత పాలకులపై ఉందన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విభాగాల్లో లక్షల కొలువులు ఖాళీగా ఉన్నాయని ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానన్న హామీతో అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం 12 ఏళు గడుస్తున్న ఆమెను నెరవేర్చలేదని నేడు ఉద్యోగాల కోసం ప్రశ్నిస్తే వారిని దేశద్రోహులుగా చిత్రీకరించి ముద్రవేయాలని ప్రయత్నం చేయడం వారి నియంతృత్వ పాలనకు నిదర్శమన్నారు. నేడు యువత దేశంపై తిరగబడి సాధించిన ఫలితం యువశక్తిని నిరూపించిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై యువత మరింత ముందుకు సాగి ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి.జహంగీర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతన పెన్షన్లను వెంటనే పంపిణీ చేయాలని గ్రామసభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక జరగాలని గతంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించలేదని విమర్శలు ఉన్నాయని పెన్షన్ల విషయంలో ఎలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడకుండా లబ్ధిదారుల ఎంపిక గ్రామసభల ద్వారా జరపాలని డిమాండ్ చేశారు. ఇందిర ఇండ్ల రెండో విడత లబ్ధిదారులను వెంటనే గుర్తించి ఇండ్లను ప్రారంభించాలని మొదటి విడతలో ఇల్లు నిర్మాణం చేసుకున్న వారికి ఇప్పటికీ బిల్లులు పూర్తిగా చెల్లించలేదని వెంటనే పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు గణపతి రెడ్డి, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, మెరుగు వెంకటేశం, కందాడి సత్తిరెడ్డి, వాకిటి వెంకటరెడ్డి, మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు, చీరక శ్రీశైలం రెడ్డి, కలుకూరి ముత్యాలు, కర్ణకంటి యాదయ్య, కవిడే సురేష్, దుబ్బ లింగం, బూడిద మనమ్మ, ప్రజా సంఘాల నాయకులు వేముల నాగరాజు, ఉండాడి పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అకాడెమిక్ హైట్స్ స్కూల్, హ్యాపీ మెడోస్ ప్లే స్కూల్‌లో ఘనంగా బోనాల సంబరాలు

**మీడియా టుడే,ఆగస్టు 01/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణం జగదేవ్‌పూర్ రోడ్డులోని అకాడెమిక్ హైట్స్ స్కూల్ మరియు విద్యానగర్‌లోని హ్యాపీ మెడోస్ ప్లే స్కూల్లో తెలంగాణ రాష్ట్ర ఆధ్యాత్మిక, సాంస్కృతిక వైభవానికి ప్రతీక అయిన బోనాల పండుగను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాఠశాల చైర్పర్సన్ తీగల జయలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సంప్రదాయ తెలుగు దుస్తుల్లో పాల్గొని పండుగకు ప్రత్యేక శోభను తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్‌పర్సన్ తీగల జయలక్ష్మి మాట్లాడుతూ, "భవిష్యత్ తరాలకు తెలంగాణ గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలపై అవగాహన కల్పించడం ప్రతి విద్యాసంస్థ బాధ్యత. పిల్లలు తమ మూలాలను,సంస్కృతిని గౌరవిస్తూ ఎదగాలనే లక్ష్యంతోనే మా పాఠశాలల్లో ప్రతి సంవత్సరం బోనాల పండుగను నిర్వహిస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ సంస్కృతికి ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. ఆ గొప్ప వారసత్వాన్ని విద్యార్థులకు పరిచయం చేయడం మా ప్రధాన ఉద్దేశ్యం" అని తెలిపారు. విద్యార్థులు అందంగా అలంకరించిన బోనాలను మోసుకుంటూ సంప్రదాయ రీతిలో ఊరేగింపు నిర్వహించగా, పాఠశాల ప్రాంగణం భక్తి, ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. బోనాల జానపద గీతాలకు విద్యార్థులు ఆకట్టుకునే నృత్య ప్రదర్శనలు అందించి ప్రేక్షకులను అలరించారు. ప్రత్యేక ఆకర్షణగా కొంతమంది విద్యార్థులు పోతురాజు వేషధారణలో ఉత్సాహభరితమైన నృత్యాలు ప్రదర్శించి తెలంగాణ జానపద కళా వైభవాన్ని సజీవంగా ఆవిష్కరించారు. వారి ప్రదర్శనలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు బోనాల పండుగ విశిష్టత, తెలంగాణ సంప్రదాయాలు, గ్రామీణ సంస్కృతి గురించి ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు



నిర్వహించారు. తల్లిదండ్రులు కూడా ఉత్సాహంగా పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ వేడుకలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ సంస్కృతి పరిరక్షణకు తమ మద్దతును తెలియజేశారు.

# వనపర్తి జిల్లాలో దివ్యాంగులకు సంబంధించి యూడీఐడీ కార్డుల జారీ ప్రక్రియను వేగవంతం

**చేసి, పెండింగ్ అప్లికేషన్స్ లేకుండా చూడాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్ ఆదేశించారు**




**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగస్టు 1**
శనివారం సెర్ప్ సీఈఓదివ్య దేవరాజన్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి యూడీఐడీ కార్డుల జారీ పురోగతి, పాఠశాల విద్యార్థులకు యూనిఫాం కుట్టే పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15న కొత్త పింఛన్ల పంపిణీకి సిద్ధమవుతున్న నేపథ్యంలో యూడీఐడీ దరఖాస్తుల పెండింగ్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ లేకుండా వేగంగా పరిష్కరించాలని అధికారులకు ఆమె ఆదేశించారు. యూడీఐడీ దరఖాస్తులు నిరీక్షణలో ఉండకుండా సకాలంలో పరిష్కరించాలని సూచించారు.

అలాగే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫాంల కుట్టింపు పనులను మరింత వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. యూనిఫాంల నిర్దేశించిన విధంగా నాణ్యతతో కుట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. వనపర్తి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పెండింగ్‌లో ఉన్న యూడీఐడీ దరఖాస్తులను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. యూడీఐడీ దరఖాస్తులు అనవసరంగా పెండింగ్‌లో ఉండకుండా ప్రతి దరఖాస్తును సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 2025 మార్చి 1 నుంచి ఇప్పటివరకు మొత్తం 2,647 యూడీఐడీ కార్డులు జారీ చేయగా, ప్రస్తుతం 782 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఓక్కే ఒక ప్రాయాణం చేరాలిరా క్షేమంగా గమ్యం

**తెలంగాణ సాంస్కృతిక సారథి టీం పాట రూపంలో ప్రదర్శన్న**

**కౌడిపల్లి ఎస్ ఐ అమర్ ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద అవగాహన కార్యక్రమ్న**

**కౌడిపల్లి ఆగస్టు 01,( మీడియా టుడే)**
మెదక్ జిల్లా మండల కేంద్రమైన కౌడిపల్లి లో శనివారం రోజు ఉదయం తెలంగాణ సాంస్కృతిక సారథి మెదక్ జిల్లా టీం ఆధ్వర్యంలో ప్రజలకు రోడ్డు భద్రత విషయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రయాణికులు రోడ్డు ఎక్కే ముందు తీసుకోవాల్సిన తగు జాగ్రత్తల గురించి పాట రూపంలో వివరించారు. ఎస్ ఐ ఆర్ ప్రాముఖ్యత, ప్రజాస్వామ్యంలో ఓటు ప్రాధాన్యత, ఓటు ప్రాముఖ్యత 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఫామ్ నింపి ఇవ్వాలి, వాతావరణం కారణంగా ఆరుతడి పంటలు వేసుకోవాలనే, తదితర అంశాలపై వారు పాట రూపంలో ప్రజలకి వివరించారు. అనంతరం ఎస్ ఐ అమరేందర్ మాట్లాడుతూ.... ప్రయాణికులు రోడ్డు భద్రత విషయంలో తీసుకోవాల్సిన తగు అంశాలపై వివరించారు. ప్రయాణికులు రోడ్డుపై వాహనాలు నడిపేటప్పుడు వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను వెంట తీసుకురావాలని అన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలి, కారులో ప్రయాణించే ప్రయాణికులు సీట్ బెల్ట్ తప్పక పెట్టుకోవాలని అన్నారు. మద్యం సేవించి ఎట్టి పరిస్థితిలో వాహనాలు నడపరాదు, మైనర్ బాల బాలికలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రుల పై చట్టరీత్యా కేసు నమోదు చేస్తామన్నారు. రాంగ్ రూట్ లో వాహనాలు ఎట్టి పరిస్థితుల్లో నడపరాదు. అతివేగం ప్రాణానికి హానికరం,వాహనాలు అతివేగంగా అజాగ్రత్తగా నడిపి ఎదుటివారికి ఇబ్బంది కలిగించడమే కాకా ప్రమాదాలకు గురి కావద్దు అన్నారు. మిమ్మల్ని నమ్ముకొని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, భార్య పిల్లలు ఉంటారు. మీరు నడిపే అజాగ్రత్త వల్ల నిండు ప్రాణాలు పోయి కుటుంబం రోడ్డున పడే అవకాశం



ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి మెదక్ జిల్లా సభ్యులు కొమ్ముల శేఖర్ గౌడ్, నేనావత్ మదన్ సింగ్, శివాల్లకృష్ణ, కారంగుల మాధవి, ధరావత్ రాజు,డిక్కొండ భాస్కర్, తండా బిక్షపతి, తోపాటు పోలీస్ సిబ్బంది, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

# పాలేరుడివిజన్ ఆత్మ కమిటీ మాజీచైర్మన్.జోగుపర్తివీరద్రయ్య మృతి

**పార్థివదేహాన్నిసందర్శించిని వాళులర్పించినవున్నం.నాగు బండి శ్రీనివాసరావు.**

**నేలకొండపల్లి ఆగస్టు 1 మీడియా టుడే ప్రతినిధి**
పాలేరుడివిజన్ ఆత్మ కమిటీ మాజీచైర్మన్.జోగ౦పర్తివీరభద్రయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆయనస్వగృశీనేలకొండపల్లి మండలపరిధిలోని అనాసాగరం గ్రామంలో శనివారం మృతి చెందారు. విషయంతెలుసుకున్న నేలకొండపల్లి



మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య,పైనంపల్లి సొసైటీ చైర్మన్ నాగ బండి శ్రీనివాసరావు.జోగుపర్తి వీరభద్రయ్యపార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాల వేసి ఘనంగానివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోఅనసాగరం గ్రామశాఖ౬పాయకులు, బి ఆర్ ఎస్ పార్టీ మండలనాయకులు పాపినేనివెంకటనారాయణ. నేలకొండపల్లి సొసైటీ మాజీ డైరెక్టర్లు.జోగుపర్తివెంకయ్య. నున్న అనిల్.అనాసాగరం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ మురకొండ కిషన్ రావు. నాచేపల్లి సొసైటీ చైర్మన్ తన్నీరుసత్యనారాయణ. సిద్దయ్య,తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే
ఆదివారం,ఆగస్టు 2, 2026

## రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వివరాలను జిల్లా కేంద్రానికి కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 1):** రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వివరాలను వెంటనే జిల్లా కేంద్రానికి పంపాలని కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. గడువులోగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.అర్హుల ఎంపికలో పూర్తి పారదర్శకత పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించి ఫీల్డ్ వెరిఫికేషన్ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేదలు, గృహరహిత కుటుంబాలకు రెండో విడతలో ప్రాధాన్యం కల్పించాలని సూచించారు.మండలాల వారీగా తుది అర్హుల జాబితాలను సిద్ధం చేసి వెంటనే కలెక్టరేట్‌కు పంపాలని ఆదేశం జారీ చేశారు.లబ్ధిదారుల వివరాల పంపిణీలో జాప్యం జరిగితే పథకం అమలు ఆలస్యం అవుతుందని హెచ్చరించారు. అనర్హులకు అవకాశం లేకుండా, నిజమైన అర్హులు మినహాయింపుకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని సూచన చేశారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ పిలుపు ఇచ్చారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో నాణ్యత, పారదర్శకత, జవాబుదారీతనంతో పనిచేయాలని అధికారులకు కలెక్టర్ హితవు పలికారు.

## 108 అంబులెన్స్ సర్వీసెస్ పైఅవగాహన సదస్సు




**భైంసా ఆగస్టు 1 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:** పట్టణంలోని గురు కృప వొకేషనల్ కళాశాలలో 108 అంబులెన్స్ సర్వీసెస్ ఆధ్వర్యంలో సీపీఆర్ (Cardio Pulmonary Resuscitation)పైఅవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముధోల్ నియోజకవర్గానికి చెందిన ఆర్‌ఎంపీ, పీఎంపీ వైద్యులకు 108 అంబులెన్స్ సిబ్బంది ఈఎంటీ లక్ష్మణ్ పూజారి సీపీఆర్ విధానాన్ని ప్రదర్శిస్తూ శిక్షణ అందించారు. ఈఎంటీ లక్ష్మణ్ పూజారి మాట్లాడుతూ, నేటి జీవనశైలిలో మార్పులు, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, ఒత్తిడి వంటి కారణాలతో గుండెపోటు కేసులు పెరుగుతున్నాయని తెలిపారు. గుండెపోటు సంభవించిన తొలి నిమిషాల్లో సరైన విధంగా సీపీఆర్ అందించడం ద్వారా బాధితుడి ప్రాణాలను కాపాడే అవకాశం గణనీయంగా పెరుగుతుందని వివరించారు. అందువల్ల ప్రతి ఒక్కరూ సీపీఆర్ నేర్చుకోవడం ఎంతో అవసరమని సూచించారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు 108 అంబులెన్స్ సిబ్బంది ఉచితంగా సీపీఆర్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గురు కృప వొకేషనల్ కళాశాల డైరెక్టర్ ముప్కం రామకృష్ణ గౌడ్, కళాశాల ప్రిన్సిపల్ సాయినాథ్, 108 అంబులెన్స్ పైలట్ ఖాజమోయినోద్దిన్‌తో పాటు నియోజకవర్గానికి చెందిన ఆర్‌ఎంపీ, పీఎంపీ వైద్యులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్యపై అప్రమత్తంగా ఉండాలి

### ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**అచ్చంపేట మీడియా టుడే (ఆగస్టు 1):** వర్షాకాలంలో తాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అధికారులకు సూచించారు. శనివారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మిషన్ భగీరథ,ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. పైప్ లైన్ల మరమ్మతులు వెంటనే చేపట్టి సమస్యలపై తక్షణమే స్పందించాలని సూచించారు.

## నాలాలో గల్లంతు అయిన వ్యక్తి కుటుంబానికి 50 వేలు ఆర్థిక సహాయం

- 5 రోజులు అయిన ఆచూకీ తెలియని వృద్ధుడి జాడ
- పై అధికారుల అలసత్యం, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యశీ
- బాధిత కుటుంబాన్ని వెంటనే ఆదుకోవాలి
- శేరిలింగంపల్లి బీ.ఆర్.ఎస్ పార్టీ డిమాండ్



**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ ఆగస్టు 1:** కొండాపూర్ డివిజన్ ప్రేమ్ నగర్ నాలాలో గల్లంతు అయిన బాలయ్య పేద కుటుంభ సభ్యులకు తాత్కాలిక ఉపశమనం కోసం శేరిలింగంపల్లి బీ.ఆర్.ఎస్ పార్టీ తరుపున 50 వేల రూపాయల ఆర్థిక సహాయం చేయటం జరిగినది.నాలాలో గల్లంతు అయిన వ్యక్తి జాడ 5 రోజులు అయిన తెలియలేదు.పై అధికారుల పర్యవేక్షణ లోపం. ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం లోపం కనిపిస్తుంది.వెంటనే చొరవ తీసుకొని గల్లంతు అయిన వ్యక్తి ఆచూకీ కనుకొనడం,పేద కుటుంభంను ఆదుకోవాలని శేరిలింగంపల్లి బీ.ఆర్.ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి బీ.ఆర్.ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు,మహిళ నాయకులు,కార్యకర్తలు మొదలగు వారు పాల్గొన్నారు.

# యువతప్రజాపోరాటాలకు సిద్ధం కావాలి

**ఈనెల10నజరిగే "జైలు భరో" కార్యక్రమాన్నిజయప్రదం చెయ్యండి**

**డివైఎఫ్ఐఖమ్మంజిల్లాకార్యదర్శి బొడ్డు మధు - డివిజన్ అధ్యక్షురాలు భూక్య వనజ రాథోడ్**




**నేలకొండపల్లి,ఆగస్టు1 మీడియా టుడే ప్రతినిధి** భారతప్రజాతంత్రయువజనసమైక్య( డివైఎఫ్ఐ)నేలకొండపల్లి మండల కమిటీ సమావేశం శనివారంమండల కార్యదర్శి లోడుగు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగినజరిగింది. ఈసమావేశానికిముఖ్య అతిధిగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు, పాల్గొన్నారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యూఢిల్లీ జంతర్ మంతర్‌లో దేశవ్యాప్తంగా కార్మికులు, రైతులు,యువజనులు, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నా దేశ ప్రజల సమస్యలకుఅద్దం పట్టిందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు,నిరుద్యోగం, పెరుగుతున్నధరలు ,విద్యా--ఉపాధి అవకాశాల కొరత, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణవంటి సమస్యలపై దేశవ్యాప్తంగా ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు.యువత భవిష్యత్తునుకాపాడుకోవాలంటే ప్రజా సమస్యలపై జరుగుతున్న పోరాటాల్లో యువత చురుగ్గాపాల్గొనాలని మధు చెప్పారు.ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం, ఉద్యోగాల భర్తీ, విద్యా హక్కు, సామాజిక న్యాయం సాధన కోసం యువత ముందుండి ఉద్యమించాలని కోరారు.వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్షులుకేవీరెడ్డిమాట్లాడుతూ.ఢిల్లీలోనిజంతర్ మంతర్ వేదికగావినిపిం చినప్రజలగొంతు కనుకేంద్రప్రభుత్వం వెంటనే ఆలకించాలనిఆయనడి మాండ్ చేశారు. దేశవ్యాప్తంగా యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల10వతేదీననిర్వహించనున్న "జైలు భరో" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయనపిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యహక్కుల పరిరక్షణ, యువత భవిష్యత్తు,ప్రజా సంక్షేమం కోసం నిర్వహిస్తున్న ఈ ఉద్యమంలోయ ువజనులు, విద్యార్థులు,కార్మికులు, రైతులు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. డివైఎఫ్ఐ డివిజన్ అధ్యక్షురాలు భూక్య వనిజ మాట్లాడుతూప్రజా సమస్యలపై పోరాటాల ద్వారానే ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచి ప్రజలకున్యాయం సాధించవచ్చని ఆమెపేర్కొన్నారు.యువత సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలనిఆమెపిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ డివిజన్ కమిటీ సభ్యులు బొడ్డు సెలవరాజ్, మండల కమిటీ సభ్యుడు దేగల హరి,టి ప్రవీణ్ ,పి నవీన్, కళ్యాణ్, భార్గవ్,వంశి,సాయి తదితరులు పాల్గొన్నారు.

# యూడీఐడీ కార్డుల జారీ వేగవంతం చేయాలి

### అదనపు కలెక్టర్ నగేష్




**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 1:** మెదక్ జిల్లాలో దివ్యాంగులకు సంబంధించిన యూడీఐడీ (ఖణ×ఖ) కార్డుల జారీ ప్రక్రియను వేగవంతం చేసి, పెండింగ్ దరఖాస్తులు లేకుండా చూడాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) నగేష్ అధికారులను ఆదేశించారు.శనివారం ౹ాజు౹ా సీఈఓ దివ్య దేవరాజన్ జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో యూడీఐడీ కార్డుల జారీ పురోగతి, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫాంల కుట్టింపు పనులపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా దివ్య దేవరాజన్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15న కొత్త పింఛన్ల పంపిణీకి సిద్ధమవుతున్న నేపథ్యంలో యూడీఐడీ దరఖాస్తులు పెండింగ్‌లో లేకుండా సకాలంలో పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అలాగే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫాంల కుట్టింపు పనులను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు.మెదక్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అదనపు కలెక్టర్ నగేష్ అనంతరం మాట్లాడుతూ, జిల్లాలో పెండింగ్‌లో ఉన్న యూడీఐడీ దరఖాస్తులను ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి దరఖాస్తును సకాలంలో పూర్తి చేసి పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో 2025 మార్చి 1 నుంచి ఇప్పటివరకు మొత్తం 1,523 యూడీఐడీ కార్డులు జారీ చేయగా, ప్రస్తుతం 13 దరఖాస్తులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని ఆయన తెలిపారు. వాటిని ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో డీఆర్డీఓ శ్రీనివాసరావు, అదనపు డీఆర్డీఓ సరస్వతి, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, వెమ్మపిడి హనుమంతరెడ్డితో పాటు సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**-ఇంజనీరింగ్ విద్యార్థులను అవమానించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**-వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని విద్యార్థుల డిమాండ్ - బీజేవైఎం జిల్లా అధ్యక్షులు వంశీ**

**గౌడ్**

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 1:** ఇంజనీరింగ్ విద్యార్థులపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ శనివారం ఇందూరు నగరంలోని నిఖిల్ సాయి చౌరస్తాలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు వంశీ గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర కోశాధికారి అమంద్ విజయ్ కృష్ణ మాట్లాడుతూ, రాష్ట్ర భవిష్యత్తును నిర్మించే ఇంజనీరింగ్ విద్యార్థులను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన ప్రభుత్వం వారిని కించపరిచే వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. విద్యార్థుల మనోభావాలను దెబ్బతీసిన ముఖ్యమంత్రి వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని రాష్ట్రంలోని ఇంజనీరింగ్ విద్యార్థులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఫీ రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా పరిష్కారం చేయమని పోరాటం చేస్తే విద్యార్థులను కించపరచడం సరి కాదన్నారు.బీజేవైఎం జిల్లా అధ్యక్షులు వంశీ గౌడ్ మాట్లాడుతూ, విద్యార్థుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలను బీజేవైఎం తీవ్రంగా ఖండిస్తోందని అన్నారు. ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంపై దృష్టి పెట్టాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా బీజేవైఎం ఆధ్వర్యంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా నాయకులు విపుల్ రావు, రాజ్ గణేష్, కలిగోట్ ప్రశాంత్, మహేష్, దినేష్, రఘు, కార్తీక్, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తూ నినాదాలు చేశారు.



# కడెం ప్రాజెక్టుపై మంత్రుల సమీక్ష

- కడెం ప్రాజెక్టును పరిశీలించిన రాష్ట్ర మంత్రుల బృందం.
- ప్రాజెక్టు నీటిమట్టం, ఇన్‌ఫ్లో--ఔట్‌ఫ్లోపై అధికారుల పవర్‌పాయింట్ ప్రజెంటేషన్.
- సిల్టేషన్ సమస్య పరిష్కారానికి దీర్ఘకాలిక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు కలెక్టర్ వెల్లడి.



**నిర్మల్ కడెం ఆగస్టు 01 జిల్లా ప్రతినిధి:** భవిష్యత్తులో తాగునీరు, సాగునీటి అవసరాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రాష్ట్రంలోని ప్రాజెక్టుల్లో నీటిని శాస్త్రీయంగా, ప్రణాళికాబద్ధంగా నిల్వ చేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్రంలోని ప్రధాన జలాశయాల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలిస్తున్న మంత్రుల బృందం శనివారం నిర్మల్ జిల్లా కడెం ప్రాజెక్టును సందర్శించి ప్రస్తుత పరిస్థితిని సమీక్షించింది.ఈ బృందంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కూడా పాల్గొన్నారు. ప్రాజెక్టు వద్ద ఏర్పాటు చేసిన ఎల్‌ఈడీ స్క్రీన్ ద్వారా ఇరిగేషన్ అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించి ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం (ఎఫ్‌ఆర్‌ఎల్), ప్రస్తుతం వస్తున్న ఇన్‌ఫ్లో, విడుదల చేస్తున్న ఔట్‌ఫ్లో, గేట్ల ద్వారా దిగువకు వదులుతున్న నీటి పరిమాణం, నిల్వ సామర్థ్యం, భవిష్యత్ పరిస్థితులు తదితర అంశాలను మంత్రులకు వివరించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావం వంటి పరిస్థితులను ముందుగానే అంచనా వేసుకుని నీటి నిర్వహణను శాస్త్రీయ పద్ధతిలో చేపట్టాలని సూచించారు. రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ అవసరాలకు కూడా తగిన విధంగా నీటిని నిల్వ చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రాజెక్టుల నీటిమట్టాలను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపడుతోందని తెలిపారు.మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారానే భవిష్యత్ తరాలకు భద్రత కల్పించగలమని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకునే విధంగా చర్యలు తీసుకుంటోందన్నారు. మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, ప్రజలకు తాగునీటి కొరత రాకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా కడెం ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితిపై మంత్రులకు సమగ్ర నివేదిక అందించారు. ప్రాజెక్టు నీటిమట్టం, నిల్వ సామర్థ్యం, నీటి వినియోగం, సాగునీటి అవసరాలు, సిల్టేషన్ సమస్యలు, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలను వివరించారు. ప్రస్తుతం ప్రాజెక్టులో సిల్టేషన్ ప్రధాన సమస్యగా మారిందని, సుమారు 7.5 టీఎంసీల సామర్థ్యం కలిగిన ఈ ప్రాజెక్టులో దాదాపు 50 శాతం వరకు పూడిక పేరుకుపోవడంతో నీటి నిల్వ సామర్థ్యం గణనీయంగా తగ్గిందని తెలిపారు.ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం దీర్ఘకాలిక కార్యాచరణ రూపొందిస్తోందని, దశలవారీగా పూడిక తొలగించి ప్రాజెక్టు నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు సాంకేతిక చర్యలు చేపడుతున్నామని చెప్పారు. నీటిమట్టం 674--675 మీటర్లకు చేరినప్పుడు పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ రోజుల్లో నీటి విడుదల చేసే విధంగా ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసినట్లు వెల్లడించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ సాగునీటి అవసరాలను తీర్చేందుకు చర్యలు కొనసాగుతున్నాయని వివరించారు.మంత్రులు అనంతరం ప్రాజెక్టు గేట్లు, నీటి విడుదల, భద్రతా ఏర్పాట్లు, నీటి ప్రవాహ పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. అధికారులు చేపడుతున్న చర్యలపై సంతృప్తి వ్యక్తం చేస్తూనే, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, అవసరమైన చోట అప్రమత్త చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ పర్యటనలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, ప్రజాప్రతినిధులు, ఇరిగేషన్ శాఖ అధికారులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నీటి వనరుల పరిరక్షణ, సమర్థవంతమైన నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఈ సందర్భంగా మంత్రులు మరోసారి స్పష్టం చేశారు

# పాపకు తల్లిపాలు అమృతం

**జిల్లా మాతా శిశు సంరక్షణ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మీనా**



**గజ్వేల్ ఆగస్టు 01(మీడియా టుడే**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మాత శిశు సంరక్షణ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిద్దిపేట జిల్లా మాత శిశు సంరక్షణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మీనా ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి డాక్టర్ మీనా గారు మాట్లాడుతూ తల్లిపాలు చాలా శ్రేష్టమైనవని అందులో అన్ని రకాల పోషక పదార్థాలు ఉంటాయని, వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుందని,తల్లిపాలు పాపకు అమృతం తో సమానం అన్నారు. పాపకు 6 నెలల వరకు తల్లిపాలు మాత్రమే త్రాగించాలన్నారు. తర్వాత అనుబంధ ఆహారం ఇవ్వాల్సి అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ త్రివేణి మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్ష అని కొనియాడినారు. తల్లిపాలు పాపకు ఇన్ఫెక్షన్ రాకుండా ఉపయోగపడతాయన్నారు. పాలు ఇవ్వడం ద్వారా తల్లికి ప్రయోజనాలను వివరించారు. తల్లికి రొమ్ము క్యాన్సర్ రాకుండా తల్లి ఆరోగ్యంగా ఉండడానికి దోహదపడుతుందన్నారు. డాక్టర్ శాంతంరెడ్డి మాట్లాడుతూ పాపకు గంటకొకసారి పాలు ఇవ్వాలని తల్లి పాపకు పాలు ఇచ్చేటప్పుడు కూర్చుండి, కంగారు పద్ధతిలో పాలు ఇవ్వాలన్నారు. తల్లిపాలు ఖర్చు లేని వాని డబ్బా పాలు ఆరోగ్యానికి మంచిది కాదన్నారు. ఈ కార్యక్రమంలోడాక్టర్ వినోద్, మాత శిశు సంరక్షణ కేంద్రం నర్సింగ్ సూపరింటెండెంట్ సువర్ణ,హెడ్ నర్స్ జగదాంబ, వీణ, నర్సింగ్ ఆఫీసర్ మేరీ పుష్ప, ఇన్ఫెక్షన్ కంట్రోల్ నర్సింగ్ ఆఫీసర్ రజిత,నర్సింగ్ ఆఫీసర్స్ సరళ,నాగేశ్వరి,జ్యోతి, హరిత,రేణుక,కనుక లక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ దేవసాని వాసుదేవ్ బాలింతలు, గర్భవతులు,హాస్పిటల్ స్టాఫ్, పారామెడికల్ సిబ్బంది, సానిటరీ సిబ్బంది, అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

# వెల్టూరుగ్రామంలో నీటి సమస్యలపై బిజెపి నాయకులు అధికారులపై ఫైర్

**ఆరు బోర్లు ఎండిపోయినా చోద్యం చూస్తారా?**

**కొత్త బోర్లు, వాటర్ ట్యాంక్, వీధి దీపాలు వెంటనే ఏర్పాటు చేయాలి!**






**చిన్నంబావి, మీడియా టుడే న్యూస్ ఆగస్టు 1:**

చిన్నంబావి మండల కేంద్రంలోనివెల్టూరు గ్రామంలో తాగునీటి సమస్యపై బీజేపీ నాయకులు అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరు బోర్లు అడుగంటిపోయి.. వారం రోజులుగా నీటి కోసం ప్రజలు అల్లాడుతున్నా అధికారులు స్పందించకపోవడం పాలనా వైఫల్యానికి నిదర్శనమని మండిపడ్డారు. ప్రజల కనీస అవసరమైన తాగునీటిని కూడా అందించలేని పరిస్థితి ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. శనివారం మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య నేతృత్వంలో బీజేపీ నాయకులు వెల్టూరులోని యాదవుల, తెలుగువారి, వాల్మీకి, కాల్వకట్ట, ఎస్సీ, ఓసీ కాలనీల్లో పర్యటించి ప్రజల సమస్యలను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీజేపీ నాయకులు కురువచిన్నమల్లయ్య, జిల్లా జనరల్ సెక్రటరీ జగ్గారి శ్రీధర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య మాట్లాడుతూ.. బోర్లు ఎండిపోతున్నా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. వెంటనే కొత్త బోర్లు వేయడంతో పాటు చేతిపంపులకు మరమ్మతులు చేసి నీటి సరఫరాను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

**శిథిలావస్థకు చేరిన వాటర్ ట్యాంక్**

వెల్టూరులోని వాటర్ ట్యాంక్ శిథిలావస్థకు చేరి పెచ్చులు ఊడిపడుతున్నాయని బీజేపీ నాయకులు తెలిపారు. నీళ్లు అందించాల్సిన ట్యాంకే ప్రజలకు ప్రమాదంగా మారడం అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట అని విమర్శించారు. వెంటనే పాత ట్యాంక్ స్థానంలో కొత్త వాటర్ ట్యాంక్ నిర్మించాలని కోరారు. అలాగే గ్రామంలో వీధి దీపాలు సక్రమంగా వెలగక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, నీరు, వెలుతురు వంటి కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని విమర్శించారు. సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ప్రజల తరఫున బీజేపీ మరింత గట్టిగా పోరాడుతుందని హెచ్చరించారు. అనంతరం సమస్యల పరిష్కారం కోరుతూ ఎంపీడీవో సూర్ణ ఆదర్శ గౌడ్, సర్పంచ్ బెక్కెంసుజాతమ్మకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గారి శ్రీధర్‌రెడ్డి, కురువ చిన్నమల్లన్న, బొగ్గు కురుమయ్య గణేష్‌రెడ్డి, మేకల చెన్నయ్య సంపత్ కుమార్, మద్దిలేటి, రాము, ఉమేష్ చంద్ర, వెంకటస్వామి, శివకుమార్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాములపర్తి ప్రధాన రహదారిపై కుక్కల బెడద

**-భయాందోళనలో ప్రయాణికులు**

**-అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు,ప్రయాణికుల ఆవేదన**



**మర్కుక్ ఆగస్టు 01మీడియా టూ డే**

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామ ప్రధాన రహదారిపై కుక్కల బెడదతో గ్రామస్తులు ప్రయాణికులు హడలిపోతున్నారు. శనివారం పాములపర్తి నుండి మర్కుక్ వైపు వెళ్లే రహదారిపై పదుల సంఖ్యలో కుక్కలు స్వైర విహారం చేస్తూ ప్రయాణికులను భయాందోళనలకు గురిచేస్తున్నాయి,బైక్ పైన వెళ్లే ప్రయాణికులను వెంబడించి భయాందోళనకు గురిచేస్తున్నాయి. పిల్లలు స్కూలుకు వెళ్లాలన్న ఇబ్బందిగా మారింది. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకొని కుక్కలు లేకుండా చూడాలని,గ్రామస్తులుప్రయాణికులుఅధికారులను,ప్రజాప్రతినిధులను వేడుకుంటున్నారు.

# విష్ణుసాయి పాలి క్లినిక్‌పై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలి

**అచ్చంపేట ఎస్ డిపిఓపిడి ఎస్ యు నాయకుల అల్తాఫ్ షేక్ వినతి**




**అచ్చంపేట మీడియా టుడే (ఆగస్టు 1)**

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని లింగాల రోడ్డులో నిర్వహిస్తున్న విష్ణుసాయి పాలి క్లినిక్‌లో జరుగుతున్నట్లు ఆరోపిస్తున్న అక్రమ వైద్య కార్యకలాపాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ పిడిఎస్యు నాయకులు అల్తాఫ్ షేక్ నేడు అచ్చంపేట సబ్ డివిజనల్ పోలీసు అధికారి (ఎస్ డి పి ఓ)కి శనివారం లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అల్తాఫ్ షేక్ మాట్లాడుతూ విష్ణుసాయి పాలి క్లినిక్‌లో ఎలాంటి గుర్తింపు పొందిన వైద్య విద్యా అర్హతలు లేని ఉప్పునుంతల వెంకటేష్ తనను తాను డాక్టర్‌గా పరిచయం చేసుకుంటూ అమాయక ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నామని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వల్ప ఆరోగ్య సమస్యలతో వచ్చే రోగులను అనవసరంగా భయాందోళనలకు గురిచేస్తూ వారికి తీవ్రమైన వ్యాధులు ఉన్నట్లు చెప్పి, ఆ క్లినిక్‌తో కుమ్మక్కై ఉందని ఆరోపిస్తున్న చిరు హెల్త్ కేర్ డయాగ్నోస్టిక్ సెంటర్‌కు పరీక్షల కోసం పంపిస్తున్నారని, అక్కడ రోగులకు వాస్తవ పరిస్థితులకు భిన్నంగా నకిలీ లేదా తప్పుదారి పట్టించే వైద్య నివేదికలు ఇస్తున్నట్లు తమ ఫిర్యాదులో వివరించామని పేర్కొన్నారు. ఆ నివేదికలను ఆధారంగా చేసుకుని అవసరం లేని యాంటీబయాటిక్ మందులు, ఇంజెక్షన్లు, సెలైన్‌లు ఎక్కిస్తూ వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారని, అమాయక ప్రజల భయాన్ని వ్యాపారంగా మార్చుకొని అక్రమంగా డబ్బులు దోచుకుంటున్నారనే తీవ్రమైన ఆరోపణలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఇటువంటి చర్యలు ప్రజల ఆరోగ్యానికే కాకుండా వారి ప్రాణాలకు కూడా ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. విష్ణుసాయి పాలి క్లినిక్ నిర్వహణలో ప్రభుత్వ నిబంధనలు పూర్తిగా విస్మరించబడుతున్నాయని కూడా ఫిర్యాదులో పేర్కొన్నామని అల్తాఫ్ షేక్ తెలిపారు. బయో మెడికల్ వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాల్సిన బయో మెడికల్ వెస్ట్ మేనేజ్‌మెంట్ నిబంధనలు పాటించడం లేదని, క్లినిక్‌లో పనిచేస్తున్న పారామెడికల్ సిబ్బందికి అవసరమైన అర్హతలు ఉన్నాయా లేదా అన్న దానిపై కూడా విచారణ జరపాల్సిన అవసరం ఉందని కోరారు. రోగుల ఆరోగ్యంతో సంబంధం ఉన్న ఇలాంటి అంశాలను అధికారులు అత్యంత బాధ్యతతో పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ఈ వ్యవహారంపై ఇప్పటికే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (వైద్య ఆరోగ్య శాఖ), జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ) మరియు జిల్లా పోలీసు సూపరింటెండెంట్‌లకు కూడా లిఖితపూర్వక ఫిర్యాదులు సమర్పించినట్లు తెలిపారు. సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో స్పందించి క్లినిక్ నిర్వహణ, వైద్య సిబ్బంది అర్హతలు, వైద్య సేవల చట్టబద్ధత, డయాగ్నోస్టిక్ నివేదికల ప్రామాణికత, రోగుల వద్ద నుంచి వసూలు చేస్తున్న ఫీజులు, బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేశారు. అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే వారెవరైనా చట్టం ముందు నిలబడాల్సిందేనని, ప్రజల ఆరోగ్యాన్ని వ్యాపారంగా మార్చి మోసాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించకూడదని అల్తాఫ్ షేక్ అన్నారు. వైద్య వృత్తి సేవాధర్మానికి ప్రతీకగా ఉండాలని, దానిని మోసం మరియు అక్రమార్జనకు సాధనంగా మార్చే ప్రయత్నాలు సమాజానికి అత్యంత ప్రమాదకరమని పేర్కొన్నారు. ఈ ఫిర్యాదుపై అచ్చంపేట ఎస్ డి పి ఓ సానుకూలంగా స్పందించారని, సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలు వెలికితీసి చట్టం ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు అల్తాఫ్ షేక్ తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే దిశగా పోలీసులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు త్వరితగతిన చర్యలు చేపట్టి బాధ్యులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# భవన నిర్మాణ కార్మికుడి మృతికి ఘన నివాళి

**సూర్యాపేట జిల్లా / హుజూర్ నగర్**
**మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్ : ఆగస్టు 1.**

కార్మికులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలంహుజూర్‌నగర్ పట్టణానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు ఐల కాశయ్య అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని సీఐటీయూ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ పేర్కొన్నారు. మృతుడి నివాసానికి పట్టణ నాయకులతో కలిసి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి సంఘం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమాన్ని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో వేల కోట్ల రూపాయల నిధులు ఉన్నప్పటికీ, కార్మికులకు అందాల్సిన సంక్షేమ పథకాలు, పెండింగ్ క్లెయిమ్‌లను విడుదల చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. వేలాది పెండింగ్ క్లెయిమ్‌లను వెంటనే పరిష్కరించి, కార్మికుల సమస్యలను తక్షణమే తీర్చాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, ఫణిగిరి గుట్ట వద్ద ఇండ్ల ఎంపికలో జరిగిన అవకతవకలను వెంటనే సరిచేసి, అర్హులైన పేదలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం పట్టణ కార్యదర్శి కొమరాజు,



ఉపాధ్యక్షులు పల్లపు రామకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ నకిరేకంటి అంజయ్య, ఉప్పతల్ల రామకృష్ణ, కర్నే నాగయ్య, మీసాల సైదులు, తాటికొండ జయ రాజు, వెంకటేశ్వర్లు, ప్రభాకర్, సైదులు, వెంకన్న, మల్లయ్య, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# రవి బాలనికేతన్ 1999--2000 బ్యాచ్ సిల్వర్ జూబ్లీ వేడుకలకు కలెక్టర్‌కు ఆహ్వానం

**భద్రాద్రి కొత్తగూడెం,ఆగస్టు1:వినో**
**మీడియా టుడే**



కొత్తగూడెంలోని రవి బాలనికేతన్ హైస్కూల్ 1999--2000 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు నిర్వహిస్తున్న 25వ వార్షిక సిల్వర్ జూబ్లీ అలుమ్ని మీట్‌కు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్‌ను ఎన్ఆర్ఐ, అలుమ్ని ప్రతినిధి గణేష్ కుప్పాల శనివారం మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గణేష్ కుప్పాల మాట్లాడుతూ, పాత స్నేహాలను పునరుద్ధరించుకోవడం, గురువుల పట్ల కృతజ్ఞతను చాటుకోవడం, సమాజ సేవా కార్యక్రమాలకు పూర్వ విద్యార్థులను ఒకే వేదికపైకి తీసుకురావడం ఈ సిల్వర్ జూబ్లీ వేడుకల ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన బ్యాచ్‌మేట్స్ ఈ కార్యక్రమానికి హాజరుకానుండటం విశేషమన్నారు. ఆగస్టు 9 ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొత్తగూడెంలోని ఎస్ఎస్ కన్వెన్షన్, ఎల్‌డీ పల్లిలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. మాజీ ఉపాధ్యాయుల సన్మానం, పూర్వ విద్యార్థుల అనుభవాల పంచిక, సాంస్కృతిక కార్యక్రమాలు, జ్ఞాపికల ప్రదానం, సామాజిక సేవా కార్యక్రమాలపై చర్చలు తదితర కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని పూర్వ విద్యార్థులను ఆశీర్వదించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. "రికనెక్ట్ -- రికలెక్ట్ -- రీజయిస్ " అనే నినాదంతో నిర్వహిస్తున్న ఈ సిల్వర్ జూబ్లీ అలుమ్ని మీట్‌కు 1999--2000 బ్యాచ్‌కు చెందిన ప్రతి పూర్వ విద్యార్థి, మాజీ ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు పాల్గొని ఈ చిరస్మరణీయ వేడుకను విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# గ్రామాభివృద్ధే లక్ష్యం ఎమ్మెల్యే రామారావు పటేల్

- ప్రజా సమస్యలను 45 రోజుల్లో పరిష్కరించాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశం
- రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సర్పంచులకు సూచన
- మహిళా సమాఖ్య భవనాలు, సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం వేగవంతం చేయాలి.
- పోడు భూముల్లో సాగు చేస్తున్న గిరిజన రైతులను ఇబ్బంది పెట్టొద్దని అటవీశాఖ అధికారులకు సూచన.




**కుబీర్ కుంటాల ఆగస్టు 01**
**మీడియా టుడే జిల్లా ప్రతినిధి :**

గ్రామాల సమగ్ర అభివృద్ధికి నూతనంగా ఎన్నికైన సర్పంచులు ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పిలుపునిచ్చారు. శనివారం కుబీర్, కుంటాల మండల కేంద్రాల్లో నిర్వహించిన ప్రత్యేక మండల సమావేశాల్లో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రాజకీయాలకు అతీతంగా ప్రతి సర్పంచ్ ప్రజల సంక్షేమం కోసం కృషి చేయాలని సూచించారు. గ్రామాల్లో ఎదురవుతున్న సమస్యలు, అవసరాలను తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ సహకరిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేపట్టి మంచి పేరు సంపాదించాలని సర్పంచులకు సూచించారు. సమావేశంలో వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. అనంతరం సర్పంచులు గ్రామాల్లో ఉన్న తాగునీరు, రహదారులు, డ్రైనేజీలు, విద్యుత్, అంగన్‌వాడీ భవనాలు, పంచాయతీ భవనాలు, మహిళా సమాఖ్య భవనాల నిర్మాణం తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, సర్పంచులు ప్రస్తావించిన సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా 45 రోజుల వ్యవధిలో పరిష్కరించేందుకు కార్యాచరణ రూపొందించి పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా అమలు చేయాలని సూచించారు. గ్రామాల్లో మహిళా సమాఖ్య భవనాలు, గ్రామపంచాయతీ కార్యాలయ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు వంటి మౌలిక సదుపాయాల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన వెంటనే పనులు ప్రారంభించి నాణ్యతతో పూర్తి చేయాల్సిన బాధ్యత సర్పంచులపై ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా పోడు భూముల్లో పదేళ్లకు పైగా వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్న గిరిజన రైతులను అటవీశాఖ అధికారులు అనవసరంగా ఇబ్బందులకు గురిచేయవద్దని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గిరిజన రైతుల సమస్యలను మానవతా దృక్పథంతో పరిశీలించి చట్టపరమైన పరిధిలో పరిష్కరించాలని అధికారులకు సూచించారు. సమావేశం సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ శాఖల ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు తీరు, పెండింగ్ పనుల వివరాలను ఎమ్మెల్యేకు వివరించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# గోదావరి పరివాహక ప్రాంత ప్రజలకు శాశ్వత రక్షణ కల్పిస్తున్నాం

**వరదలపై జిల్లా యంత్రాంగం అప్రమత్తం ముందస్తు చర్యలతో నష్టాల నివారణ.**

**లోతట్టు ప్రాంత ప్రజలకు పునరావాసం, ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు చర్యలు.**

**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క**



**ములుగు జిల్లా.మీడియా టుడే .01.08.2026.ఏటూరు నాగారం మండలం.** గోదావరి పరివాహక ప్రాంత ప్రజలకు శాశ్వత రక్షణ కల్పిస్తున్నామని, వరదలపై జిల్లా యంత్రాంగం నిరంతరం అప్రమత్తతో ముందస్తు చర్యలతో నష్టాలను నివారణ చేయడం జరిగిందని, లోతట్టు ప్రాంత ప్రజలకు పునరావాసం, ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు.శనివారం ఏటూరు నాగారం మండలం కేంద్రం లోని రామన్నగూడెం పుష్కర ఘాట్ వద్ద గోదావరి నది వరద ప్రవాహాన్ని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటిడిఏ పిఓ లెనిన్ వస్సల్ టోప్పో లతో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ గత రెండు రోజులుగా తెలంగాణ తో పాటు మహారాష్ట్ర, ఛత్తీస్గఢ్ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి నది ఉప్పొంగుతున్న సందర్భంగా జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా పనిచేస్తోందని తెలిపారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఐటిడిఏ పిఓ, సాగునీటి శాఖ అధికారులు, ఇతర శాఖల అధికారుల తో సమన్వయం చేసుకుంటూ ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామని అన్నారు. గత రెండేళ్లుగా ములుగు జిల్లాలో ప్రత్యేక వరద నిర్వహణ కమిటీని ఏర్పాటు చేసి, వాగులు, గోదావరి పరివాహక ప్రాంతాలు, ముంపు గ్రామాల్లో ప్రత్యేక అధికారులను నియమించి పరిస్థితిని నిరంతరం పరిశీలిస్తున్నామని వివరించారు.గోదావరి మూడో ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరుకున్నప్పటికీ ముందస్తు చర్యల కారణంగా ఎలాంటి నష్టం జరగలేదన్నారు. రెండు నెలల క్రితమే గోదావరి పరివాహక ప్రాంతాల్లో జిల్లా ఉన్నత అధికారులతో, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పర్యటించి అవసరమైన జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. గతంలో రామన్నగూడెంలోకి వరద నీరు చేరేదని, ఈసారి ముందస్తు చర్యలతో ఆ ప్రమాదాన్ని నివారించగలిగామని పేర్కొన్నారు.రామన్నగూడెం, మంగపేట ప్రాంతాల్లో కరకట్ట నిర్మాణ పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని, సుమారు 800 మీటర్ల మేర పనులు పూర్తయ్యాయని తెలిపారు. ప్రజలు వరదలు, వాగులు ఉప్పొంగిన సమయంలో వాటిని దాటే ప్రయత్నం చేయవద్దని విజ్ఞప్తి చేశారు. వర్షాల సమయంలో అడవుల్లోకి పశువులను మేపేందుకు వెళ్లడం, చేపల వేటకు వెళ్లడం ప్రమాదకరమని హెచ్చరించారు. 2022, 2023 సంవత్సరాల్లో గోదావరి, జంపన్నవాగు వరదల వల్ల ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మిగిలిన కరకట్ట పనులను కూడా పూర్తి చేసి గోదావరి పరివాహక ప్రాంత ప్రజలకు శాశ్వత రక్షణ కల్పిస్తామని తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న పేద కుటుంబాలను గుర్తించి రెండో విడతలో పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇండ్ల ను మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం ఏ ఎస్ పి మనన్ భట్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి,ఆర్డీవో కృష్ణవేణి, తహసిల్దార్, ఎం పి డి ఓ, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు బడిని మనమే కాపాడుకుందాం

**తెలంగాణ క్రాంతి దళ్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం**



**మీడియా టుడే,ఆగస్టు01/ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో శనివారం రోజు ఎంఎస్ఆర్ ఫంక్షన్ హాల్ ఆత్మకూరు(ఎం)తెలంగాణ క్రాంతి దళ్ మండల కమిటీ కొంపల్లి వెంకటేష్ మండల కో ఆర్డినేటర్ అధ్యక్షతన తెలంగాణ క్రాంతి దళ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సంగం రెడ్డి పృథ్వీరాజ్ మన ఊరు ప్రభుత్వ పాఠశాల మన పిల్లల భవిష్యత్తుకు పునాది పేద మధ్య తరగతి కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించే మన బడులను కాపాడుకుందాం ఇది మన అందరి బాధ్యత.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 23 వేల బడులను మూసివేసే దిశగా ప్రయత్నం చేస్తుంది.తక్షణమే మూసివేత దిశను వెనుకకు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం.మనబడి అభివృద్ధి కోసం పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి ఖాళీగా ఉన్న ఎంఈఓ డిఈఓ పోస్ట్ లను వెంటనే భర్తీ చేయాలి.ప్రతి సబ్జెక్టుకు ఒక్క ఉపాధ్యాయులను నియమించాలి. ప్రతి ప్రభుత్వ బడులలో ఆయాలను స్కవెంజర్లను నియమించాలి. విద్యార్థుల సంఖ్యకు సరిపడే బెంచీలను డిస్కులు ఏర్పాటు చేయాలి.తగినంత సంఖ్యలో గదులను నిర్మించాలి.శుభ్రమైన త్రాగు నీరును ఏర్పాటు చేయాలి.బాలురు బాలికలకు వేరు వేరు మరుగుదొడ్లను నిర్మించాలి. డిజిటల్ బోధనకు టీవీలను కంప్యూటర్లను ఏర్పాటు చేయాలి. ఇంటర్నెట్ స్మార్ట్ క్లాస్లను సదుపాయాలను కల్పించాలి.పాఠశాల భవన్ భద్రంగా ఉండాలి.ప్రహరీ గోడ గేటు ఉండాలి.అగ్ని భద్రత ఏర్పాటు చేయాలి.పిల్లల ఆటలు వ్యాయామానికి స్థలం ఉండాలి. ప్రత్యేకమైన వంటగది భోజనం చేసే ప్రదేశం శుభ్రంగా ఉండాలి.పాఠశాల ప్రాంగణంలో మొక్కలు పచ్చదనం ఉండాలి.ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులను పైన పేర్కొన్న వన్నీ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని, తెలంగాణ క్రాంతి దళ్ డిమాండ్ చేస్తున్నది.మన ఊరు బడి మన అందరి బాధ్యత.చదువు వెలుగు పంచే ప్రభుత్వ బడులను కాపాడుకుందాం. గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలల కోసం అడుగు వేద్దాం రేపటి భవిష్యత్తు తరాల కోసం నిలబడదాం.మన బడి మన గర్వం మన పిల్లల భవిష్యత్ బడి ఉంటేనే ఊరుకి వెలుగు ఉంటుంది. మన ఊరు బడిని భవిష్యత్తును మనమే నిర్మించుకుందాం.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్,స్థానిక ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్, లింగరాజుపల్లి ఉపసంర్పంచు ఇంజమూరి బిక్షపతి, శ్రీకృష్ణ యాధవ సంఘం జిల్లా సభ్యులు కావాటి స్వామి, దుర్గం రాచమల్లు, బాకిశ్రీధరు, మండల సభ్యులు తెలంగాణ ఉద్యమకారులు , ఇంజమూరి రామన్న , జక్కుల మచ్చగిరి, దుర్గం శంకర్, దుర్గం శివ, తదితరులు పాల్గొన్నారు.

# ర్యాగింగ్ సరదా కాదు.. శిక్షార్హమైన నేరం

**- విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి : మెజిస్ట్రేట్ కంబపు సూరిరెడ్డి.**



**మణుగూరు ,ఆగస్టు 1(మీడియా టుడే):** ఫన్ పేరుతో చేసే ర్యాగింగ్ సరదా కాదని, అది చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని మణుగూరు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్, మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ (ఎంఎల్ఎస్ఏ) చైర్మన్ కంబపు సూరిరెడ్డి అన్నారు.మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన న్యాయ చైతన్య సదస్సులో ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ర్యాగింగ్ అనేది సరదా కోసం చేసే చర్య కాదని, ఎదుటివారిని మానసికంగా, శారీరకంగా వేధించే నేరమని స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును రక్షించడానికే ర్యాగింగ్ నిరోధక చట్టాన్ని తీసుకొచ్చారని తెలిపారు.ఇంటర్మీడియట్ దశలో విద్యార్థులు భావోద్వేగాలకు, స్నేహితుల ప్రభావానికి లోనై అవగాహన లేకుండా తప్పులు చేసే అవకాశం ఉంటుందని, క్షణికావేశంలో తీసుకునే ఒక తప్పు నిర్ణయం జీవితాంతం భవిష్యత్తును దెబ్బతీస్తుందని హెచ్చరించారు.ప్రతి సీనియర్ విద్యార్థి జూనియర్లను భయపెట్టడం, అవమానించడం కాకుండా వారికి సోదర, సోదరీమణుల్లా అండగా నిలవాలని సూచించారు. గౌరవం అనేది మంచి వ్యక్తిత్వం, సత్ప్రవర్తనతో సంపాదించుకోవాలని చెప్పారు.మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, వాటి వినియోగం లేదా విక్రయాలపై సమాచారం తెలిసిన వెంటనే కళాశాల యాజమాన్యం లేదా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. బాల్యవివాహాలు కూడా చట్టరీత్యా నేరమని, అలాంటి ఘటనలు తెలిసినా వెంటనే సంబంధిత అధికారులకుసమాచారం అందించాలని కోరారు.ర్యాగింగ్, మాదకద్రవ్యాలు, బాల్యవివాహాలకు పాల్పడినా లేదా సహకరించినా క్రిమినల్ కేసుల్లో చిక్కుకుని భవిష్యత్తును కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.మణుగూరు సీఐ పాటి నాగబాబు, బార్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకుని క్రమశిక్షణతో ముందుకు సాగాలని, ఉన్నత లక్ష్యాలతో ఆదర్శ పౌరులుగా ఎదగాలని సూచించారు. అనంతరం పలు చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో మణుగూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గురు కృష్ణ, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ వీరంకి పద్మావతి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యప్రకాశ్, న్యాయవాదులు కందిమల్ల నరసింహారావు, విజయ్, సావిత్రి, అంకం సర్వేశ్వరరావు, పోషం భాస్కర్, వాసవి, అధ్యాపకులు ఎం.డి. ఖుర్షీద్, నస్రీన్ కౌసర్, గీత, ఎంఎల్ఎస్ఏ కోఆర్డినేటర్ రవీందర్, కోర్టు సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్య వైద్యరంగ సమస్యలపై ఉద్యమించాలి సిపిఐఎం

**పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ పిలుపు**

**నేలకొండపల్లి ఆగస్టు1 మీడియా టుడే ప్రతినిధి** గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న విద్యా వైద్యరంగ సమస్యలపై పార్టీ కార్యకర్తలు ఉధృతమైన పోరాటాలు నిర్వహించాలని సిపిఐ(ఎం) పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ పిలుపునిచ్చారు. శనివారం నేలకొండపల్లిలోని పార్టీ కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో పార్టీ మండల కమిటీ సమావేశం రచ్చ నరసింహారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు విద్య వైద్యరంగ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, హాస్టల్స్ లో కనీస సౌకర్యాలైన మంచినీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు, పారిశుద్ధ్య లోపం ప్రహరీ గోడలు లేకపోవడంతో పాటు శిథిలావస్థకు చేరిన భవనాలతో తీవ్ర భయాందోళనతో బిక్కుబిక్కుమంటూ విద్యార్థులు అవస్థలు పడుతున్నారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు, సబ్ సెంటర్లు, పశువుల ఆసుపత్రులలో అవసరమైన సిబ్బంది లేకపోవడం, కనీస సౌకర్యాలు విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు, మందుల కొరత, అవసరమైన పరికరాలు అందుబాటులో లేక రోగులు అవస్థలు పడుతున్నారన్నారు. ఆసుపత్రులు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, హాస్టల్స్ లో విద్యార్థులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పార్టీ కార్యకర్తలు సర్వే నిర్వహించాలన్నారు. సర్వేలో వచ్చిన సమస్యలపై ఉద్యమ కార్యాచరణ రూపొందించాలన్నారు.సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆందోళన చేసి అధికారులపై ఒత్తిడి పెంచాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన విద్యుత్ సరళీకరణ విధానాలు, లేబర్ కోడ్లు, విబిజి రాంజీ ఇతర ప్రజా వ్యతిరేక చట్టాలను నిరసిస్తూ రైతాంగం, కార్మికులు, వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.



ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి, నాయకులు భూక్య కృష్ణ, పగిడికత్తుల నాగేశ్వరరావు, బెల్లం లక్ష్మి, ఎడ్ల తిరుపతిరావు, పెద్దిరాజు నరసయ్య, దేగల వెంకటేశ్వరరావు, మందడపు మురళీకృష్ణ, బొడ్డు మధు, బలుసు ప్రమీల, శీలం అప్పారావు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా గీతం 17వ స్నాతకోత్సవం

**1990 మంది విద్యార్థులకు పట్టాల ప్రదానం -ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ దర్శకుడు రాజమౌళి**




**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 1 :** హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం తన 17వ స్నాతకోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన 1990 మంది విద్యార్థులకు (1532 మంది అండర్ గ్రాడ్యుయేట్, 372 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్, 86 మంది పీహెచ్.డీ. స్కాలర్లు) పట్టాలు ప్రదానం చేశారు. ప్రపంచ ప్రఖ్యాత భారతీయ చలన చిత్ర దర్శకుడు శ్రీ ఎస్.ఎస్. రాజమౌళి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కాగా, గీతం అధ్యక్షుడు-విశాఖపట్నం లోక్ సభ సభ్యుడు శ్రీ ఎం. శ్రీభరత్ అధ్యక్షత వహించారు. విశ్వవిద్యాలయ ఉప కులపతి ప్రొఫెసర్ ఎర్రోల్ డిసౌజా కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారంతా మహాత్మా గాంధీ విగ్రహానికి, గీతం వ్యవస్థాపకుడు డాక్టర్ ఎం.వి.వి.ఎస్.మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడంతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా, చేనేత రంగంలో విశేష కృషి, భారతదేశపు గొప్ప వస్త్ర వారసత్వాన్ని పరిరక్షించడంలో అందించిన సేవలకు గుర్తింపుగా, భారతీయ చేనేత కళాకారుడు శ్రీ గజం గోవర్ధనకు గీతం గౌరవ డాక్టరేట్ (డీ.లిట్) ప్రదానం చేసింది. విద్యలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొత్తం 17 బంగారు పతకాలను అందజేశారు. బీ.టెక్.లోని అన్ని విభాగాలలో టాపర్ గా నిలవడంతో పాటు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో ఫస్ట్ ర్యాంకు సాధించిన డిగుదాడి ప్రణవ్ రాహుల్ ప్రెసిడెంట్ పేరిట నెలకొల్పిన రెండు బంగారు పతకాలను అందుకున్నారు. అలాగే, పరిశోధన, ఆవిష్కరణల రంగంలో గణనీయమైన కృషి చేసిన 86 మంది పరిశోధక విద్యార్థుల (పీహెచ్.డీ. స్కాలర్లు)కు విశ్వవిద్యాలయం డాక్టరేట్ పట్టాలను ప్రదానం చేసింది. అత్యుత్తమ పరిశోధన విజయాలకు గాను, గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (అర్థశాస్త్ర విభాగం) అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మహ్మద్ అర్షద్ అన్సారీ, గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ (రసాయన శాస్త్ర విభాగం) ప్రొఫెసర్ ఎం.ఎస్. సురేంద్రబాబులకు 'ఉత్తమ పరిశోధకుడు' (బెస్ట్ రీసెర్చర్) అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ రాజమౌళి స్నాతకులను ఉద్దేశించి స్ఫూర్తిదాయకమైన, ఆలోచింపజేసే ప్రసంగం చేశారు. డాక్టర్ ఎం.వి.వి.ఎస్. మూర్తి తత్వాన్ని గుర్తుచేస్తూ పట్టభద్రులను ఉత్తేజపరిచారు. అచంచలమైన అంకితభావం, అభిరుచి, కఠోర శ్రమ ద్వారా తాము ఎంచుకున్న రంగాలలో శ్రేష్ఠతను సాధించాలని సూచించారు. ప్రతి ప్రయత్నాన్ని నిబద్ధతతో, లక్ష్యంతో కొనసాగించాలని ఆయన పట్టభద్రులను ప్రోత్సహించారు. తన అధ్యక్షోపన్యాసంలో, శ్రీభరత్ పట్టభద్రులైన విద్యార్థులు అభినందిస్తూ, విజయానికి ఏడు మార్గదర్శక సూత్రాలను వివరిస్తూ రాజమౌళి గారి సందేశాన్ని పునరుద్ఘాటించారు. పెద్ద కలలు కనండి, మిమ్మల్ని మీరు నమ్మండి, గొప్ప వ్యక్తులతో కలిసి ఉండండి. మీ లక్ష్యాల పట్ల అభిరుచితో నిబద్ధతతో ఉండండి. నిరంతరం నేర్చుకుంటూ, ఎదుగుతూ ఉండండి. వినయంగా ఉండండి, ఇచ్చిన మాటను ఎల్లప్పుడూ నిలబెట్టుకోండి అని సలహా ఇచ్చారు. వార్షిక నివేదికను సమర్పిస్తూ, హైదరాబాదులో అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు, గీతం సాధించిన విజయాలను వివరించారు. విద్య, పరిశోధన, ఆవిష్కరణలలో శ్రేష్ఠత ద్వారా సామాజిక బాధ్యత గల నాయకులను తీర్చిదిద్దడంలో విశ్వవిద్యాలయం యొక్క నిబద్ధతను పునరుద్ఘాటించారు. పట్టభద్రులైన విద్యార్థులు నైతిక ప్రవర్తన, వృత్తిపరమైన నైపుణ్యం, దేశ నిర్మాణానికి తమ నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ స్నాతకోత్సవ ప్రతిజ్ఞ చేశారు. రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్ వందన సమర్పణ చేశారు. 17వ స్నాతకోత్సవ కార్యక్రమం, విద్యాపరమైన నైపుణ్యం, పరిశోధన, నూతన ఆవిష్కరణలు, విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధి పట్ల గీతం హైదరాబాదు అచంచలమైన నిబద్ధతను ప్రతిబింబించింది. ఈ కార్యక్రమం ద్వారా పట్టభద్రులైన వారు బాధ్యతాయుతమైన నిపుణులుగా, సమాజంపై అర్థవంతమైన ప్రభావాన్ని చూపగల భవిష్యత్ నాయకులుగా ఎదిగేలా సాధికారత కల్పించింది.

# బోగత జలపాతాన్ని సందర్శించిన రాష్ట్ర మంత్రి అనసూయ సీతక్క

**పర్యాటకులు అప్రమత్తంగా ఉండాలి.. అనుమతి ఉన్న ప్రాంతాల్లోనే సందర్శించాలి: మంత్రి సీతక్క**



**మీడియా టుడే01-08-2026ములుగు జిల్లా** ములుగు జిల్లా వాజేడు మండలంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బోగత జలపాతాన్ని రాష్ట్ర మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క గారు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా జలపాతం పరిసర ప్రాంతాలను పరిశీలించిన మంత్రి, పర్యాటకుల భద్రతకు సంబంధించిన అంశాలపై అధికారులతో వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క గారు మాట్లాడుతూ.. వర్షాకాలంలో జలపాతాలు, వాగులు, సెలయేళ్ల వద్ద నీటి ప్రవాహం ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉన్నందున పర్యాటకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రకృతి అందాలను ఆస్వాదించేందుకు వచ్చే సందర్శకులు తమ భద్రతను దృష్టిలో పెట్టుకుని జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.అధికారులు అనుమతించిన, భద్రతా పరంగా సురక్షితమైన ప్రాంతాల్లో మాత్రమే పర్యాటకులు సందర్శించాలని మంత్రి సూచించారు. అడవుల్లోని అనుమతి లేని ఇతర జలపాతాలు, వాగులు, సెలయేళ్ల వద్దకు వెళ్లి ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దని స్పష్టం చేశారు.వర్షాలు కురుస్తున్న సమయంలో అడవుల్లోని వా

# తల్లిపాలే శిశువుకు తొలి రక్షణ కవచం

## - జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లేనినా



**భద్రాద్రి కొత్తగూడెం,ఆగస్టు 1(మీడియా టుడే):** భద్రాద్రి కొత్తగూడెం బస్టాండ్లో ఏర్పాటు చేసిన తల్లిపాలిచ్చే గదిని జిల్లా సంక్షేమ అధికారిణి జె. స్వర్ణలత లేనినా ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలింతలకు తల్లిపాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బిడ్డ పుట్టిన మొదటి గంటలోపే తల్లిపాలను ప్రారంభించడం అత్యంత ముఖ్యమని, తొలి ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. అనంతరం మరో ఏడాది పాటు అనుబంధ ఆహారంతో పాటు తల్లిపాలను కొనసాగించడం తల్లి, బిడ్డల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. నవజాత శిశువు ఎదుగుదలకు అవసరమైన అన్ని పోషకాలు తల్లిపాలలోనే లభిస్తాయని, తొలి ఆరు నెలల వరకు నీరు, తేనె, పంచదార లేదా ఇతర ఆహార పదార్థాలు ఇవ్వకూడదని సూచించారు. తల్లిపాలు శిశువును అనేక అంటువ్యాధుల నుంచి రక్షించడమే కాకుండా రోగనిరోధక శక్తిని పెంచుతాయని వివరించారు. మారుతున్న జీవనశైలిలో కూడా సంప్రదాయ పేరుతో అనుసరిస్తున్న కొన్ని మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని ఆమె సూచించారు. బిడ్డ పుట్టిన వెంటనే తేనె, పంచదార వంటి పదార్థాలు ఇవ్వకుండా మొదట ముర్రుపాలే (కొలస్ట్రం) పట్టించాలని, అదే శిశువుకు తొలి టీకా వంటిదని పేర్కొన్నారు. ప్రజా రద్దీ ఎక్కువగా ఉండే బస్టాండ్ల వంటి ప్రాంతాల్లో తల్లిపాలిచ్చే ప్రత్యేక గదుల ఏర్పాటు బాలింతలకు ఎంతో ఉపయోగకరమని, ఇలాంటి సౌకర్యాలను మహిళలు నిరభ్యంతరంగా వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం అర్బన్ సీడీపీవో, సూపర్వైజర్లు, పోషణ అభియాన్ సిబ్బంది, మహిళా సాధికారిత జిల్లా బృందం, ఆర్టీసీ డిపో మేనేజర్, ఆర్టీసీ సిబ్బంది, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన కాంగ్రెస్ నేత కుమార్తెను పరామర్శించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**సూర్యాపేట జిల్లా / పాలకీడు మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: ఆగస్టు 1.**

సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, పాలకవీడు మాజీ జెడ్పిటిసి మాలోత్ మోతిలాల్ నాయక్ కుమార్తె ప్రమాద వశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాలోత్ శిల్ప ను రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం రాత్రి పరామర్శించారు. ఆస్పత్రి వైద్యులను కలిసి మంత్రి ఉత్తమ్ ఆమె ఆరోగ్య పరిస్థితిపై వివరాలను అడిగి తెలుసు కున్నారు. శిల్ప త్వరగా కోలుకోవాలని, అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం మోతిలాల్ నాయక్ కుటుంబ సభ్యులను కలిసి వారికి ధైర్యం చెప్పారు. అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ హుజూర్ నగర్ నియోజకవర్గ సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి, చలసాని రాజీవ్, శూన్యపాడ్ సర్పంచ్ నీమా నాయక్ తదితరులు ఉన్నారు.

# ఉత్సాహంగా ముగిసిన ఇందూర్ విభాగ క్రీడా పోటీలు

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 1:** తెలంగాణ శ్రీ సరస్వతి విద్యాపీఠం ఆధ్వర్యంలో సరస్వతి విద్యా మందిర్ ఆర్మూర్ లో నిర్వహించిన ఇందూర్ విభాగ కేల్‌కూద్ జిల్లా స్థాయి క్రీడా పోటీలు అత్యంత అంగరంగ వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసాయి. ఆర్మూర్ పట్టణంలో ఈ విభాగ స్థాయి క్రీడా పోటీలు జరగడం ఇదే ప్రథమ కావడం విశేషం. ఈ పోటీలలో కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలలోని వివిధ శ్రీ సరస్వతి శిశు మందిరాలకు చెందిన శిశువర్గ, బాలవర్గ, కిశోర వర్గాల విద్యార్థులు విశేష సంఖ్యలో పాల్గొని తమ క్రీడా ప్రతిభను చాటుకున్నారు. క్రీడాకారుల ఉత్సాహంతో ఆర్మూర్ విద్యామందిరం ప్రాంగణం కోలాహలంగా మారింది. అనంతరం బహుమతుల ప్రధానోత్సవం జ్యోతి ప్రజ్వలన ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథి లోకా భూపతి రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి అధికారికంగా ప్రారంభించారు. క్రీడలు పిల్లల్లో క్రమశిక్షణను, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ వేదికను అలంకరించి, ఈ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతంలో భాగస్వాములైన వారిలో 16వ వార్డు కౌన్సిలర్ కవిత ఈశ్వర్, 17వ వార్డు కౌన్సిలర్ నదీమ్ పాల్గొన్నారు. బహుమతుల ప్రదానం పోటీల ముగింపు సభలో విభాగ ఉపాధ్యక్షులు బసంత రెడ్డి పాల్గొని, విజేతలకు బహుమతులను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సమిష్టి కృషితో సఫలీకృతం ఈ క్రీడోత్సవాన్ని ఇంతటి ఘనవిజయంగా తీర్చిదిద్దడంలో ఆర్మూర్ ప్రబంధకారిని కమిటీ, పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపల్ అందించిన పూర్తి సహకారం, అంకితభావం ఎంతో అభినందనీయం. అలాగే ఆర్మూర్ నియోజకవర్గ పరిధిలోని పీడీ లు, వివిధ శిశు మందిరాల నుంచి వచ్చిన పీఈటీ లు అందించిన నిరంతర శ్రమ, సహకారంతోనే ఈ కార్యక్రమం సంపూర్ణంగా దిగ్విజయమైంది. మొదటిసారే ఇంతటి భారీ విభాగియ క్రీడా పోటీలను అద్భుతంగా నిర్వహించి, విద్యార్థులందరిలో ఎనలేని సంతోషాన్ని నింపినందుకు పాఠశాల కమిటీకి, ప్రిన్సిపల్‌కు, ఉపాధ్యాయ బృందానికి సహకరించిన ప్రతీ ఒక్కరికీ నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




# అగ్నిప్రమాదంలో నష్టపోయిన ఫోటోగ్రాఫర్ చెన్నం రాజుకు మంత్రి సీతక్క పరామర్శ

**మీడియా టుడే 01-08-2026ములుగు జిల్లా**



రూ.20 వేల ఆర్థిక సాయం హామీ -- ఇందిరమ్మ ఇల్లు మంజూరుకు చర్యలు -- నిత్యావసర సామాగ్రి కార్పొరేషన్ ద్వారా రుణం అందేలా సహకారంవాజేడు మండల కేంద్రంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా పూరిల్లు దగ్ధమై తీవ్రంగా నష్టపోయిన ఫోటోగ్రాఫర్ చెన్నం రాజును రాష్ట్ర మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క గారు పరామర్శించారు. అగ్నిప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించిన మంత్రి, ప్రమాదానికి సంబంధించిన వివరాలను చెన్నం రాజును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అగ్నిప్రమాదం వల్ల ఇల్లు, ఇంట్లోని సామాగ్రి దగ్ధమై తీవ్రంగా నష్టపోయిన చెన్నం రాజుకు మంత్రి సీతక్క గారు ధైర్యం చెప్పారు. ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, ఆపద సమయంలో బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా కల్పించారు. తక్షణ సహాయంగా రూ.20 వేల ఆర్థిక సాయం అందజేస్తామని మంత్రి సీతక్క గారు హామీ ఇచ్చారు. అదేవిధంగా బాధిత కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అగ్నిప్రమాదంలో ఇల్లు కోల్పోయి ఇబ్బందులు ఎదు

# సదరం--యూడీఐడీ కార్డుల జారీని వేగవంతం చేయాలి

## -జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

### -అర్హులైన ప్రతి దివ్యాంగుడికి సదరం--యూడీఐడీ కార్డులు అందేలా చర్యలు

### -సదరం--యూడీఐడీ కార్డుల జారీపై సెర్ప్ సీఈఓ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :-**

అర్హులైన ప్రతి దివ్యాంగుడికి సదరం-- యూడీఐడీ కార్డులు సకాలంలో అందేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టి, సర్టిఫికెట్ల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సెర్ప్ సీఈఓ దివ్య సదరం-- యూడీఐడీ కార్డుల జారీ పురోగతిపై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా గ్రామీణాభి వృద్ధి అధికారులు, ముఖ్య వైద్యాధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఖమ్మం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. సదరం--యూడీఐడీ కార్డుల జారీ పురోగతి, జిల్లాల వారీగా నమోదవుతున్న దరఖాస్తులు, పెండింగ్ కేసులు, కేంద్రాల పనితీరు, మౌళిక వసతులపై సెర్ప్ సీఈఓ వీసీ ద్వారా సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. వీసీ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లాకలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ ప్రభుత్వం సదరం-- యూడీఐడీ కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులలో అర్హులైన వారందరికీ సదరం ధృవపత్రాల జారీని వేగవంతం చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి దివ్యాంగుడికి సదరం-- యూడీఐడీ కార్డులు అందేలా క్షేత్రస్థాయిలో చురుకుగా పని చేయాలని సూచించారు. జిల్లాలో యూడీఐడీ మూల్యాంకన కేంద్రంలో అవసరమైన పరికరాలు, స్పెషలిస్ట్ వైద్యులు, డేటా ఎంట్రీ ఆపరేటర్ల సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకుని దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన సదరం కేంద్రం వల్ల ప్రక్రియ మరింత క్రమబద్ధీకరించ బడిందని కలెక్టర్ తెలిపారు. అర్హులైన ప్రతి దివ్యాంగుడికి సకాలంలో సదరం-- యూడీఐడీ ధృవ పత్రాలు జారీకి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్, డిఆర్డిఓ శ్రీరామ్, సిపిఓ శ్రీనివాస్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక కోర్సులతో విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఉచిత డిజిటల్ శిక్షణకు చర్యలు



**నారాయణఖేడ్:** ఆధునిక సాంకేతిక కోర్సుల ద్వారా విద్యార్థులకు మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని భారత్ కేర్స్ సంస్థ సీనియర్ అసోసియేట్, సీఎస్ఆర్ ప్రోగ్రామర్ మఠం సాయిప్రసాద్ తెలిపారు. శనివారం నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాహారతిని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి ఈ కార్యక్రమం వివరాలను తెలియజేశారు. జిల్లా పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల విద్యార్థులకు ఉచితంగా ఐబీఎం స్కిల్‌బిల్డ్ డిజిటల్ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్ ద్వారా ఆధునిక సాంకేతిక కోర్సులను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. ఇందులో కృత్రిమ మేధస్సు (ఏఐ), జనరేటివ్ ఏఐ, సైబర్ సెక్యూరిటీ, డేటా అనలిటిక్స్, క్లౌడ్ కంప్యూటింగ్, ప్రొఫెషనల్ స్కిల్స్ తదితర అంశాల్లో శిక్షణ అందించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు పరిశ్రమలకు అవసరమైన ఆధునిక నైపుణ్యాలను ఉచితంగా అభ్యసించే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. శిక్షణ పూర్తిచేసిన విద్యార్థులకు ఉచిత డిజిటల్ సర్టిఫికేషన్లు అందించడంతో పాటు ఉద్యోగ అవకాశాలకు అవసరమైన సాంకేతిక, వృత్తిపరమైన సామర్థ్యాలు పెంపొందుతాయని తెలిపారు. త్వరలో భారత్ కేర్స్ సంస్థ, జిల్లా పరిపాలనా విభాగం మధ్య ఈ కార్యక్రమానికి సంబంధించి ఒప్పందం కుదుర్చుకునే అవకాశముందని చెప్పారు. సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని సబ్ కలెక్టర్ ఉమాహారతికి వివరించారు.

# గోదావరి వరద ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలి

## .వైద్య సేవల్లో అలసత్వం వద్దు

### పీహెచ్‌సీలను తనిఖీ చేసిన జిల్లా వైద్యధికారి డా. తుకారామ్ రాథోడ్



**కొత్తగూడెం,ఆగస్టు 1:వినోద్ మీడియా టుడే**

గోదావరి వరదల నేపథ్యంలో ప్రజలకు అత్యవసర వైద్య సేవలు నిరంతరాయంగా అందేలా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అప్రమత్తంగా పనిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. తుకారామ్ రాథోడ్ స్పష్టం చేశారు. శనివారం ఆయన పర్ణశాల, దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్య సేవలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రుల్లో వైద్య సేవలు, సిబ్బంది హాజరు, మందుల నిల్వలు, రికార్డుల నిర్వహణ, ప్రయోగశాల సేవలు, పారిశుధ్యం తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న చికిత్స, మందుల లభ్యత, వైద్య సిబ్బంది స్పందనపై వివరాలు తెలుసుకున్నారు. అవసరమైన చోట వెంటనే లోపాలను సరిదిద్దాలని అధికారులను ఆదేశించారు. వరద ప్రభావిత గ్రామాల్లో ప్రసవానికి సమీపంగా ఉన్న గర్భిణీలను ముందుగానే గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అవసరమైతే డెలివరీ వెయిటింగ్ హాళ్లలో ఉంచి తల్లి--శిశువు ప్రాణాలను కాపాడే చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే వృద్ధులు, చిన్నారులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రతి ఇంజెక్షన్ వయల్‌పై తెరిచిన తేదీని తప్పనిసరిగా నమోదు చేయాలని, అన్ని రికార్డులు, రిజిస్టర్లు, నివేదికలను ఎప్పటికప్పుడు నవీకరించాలని ఆదేశించారు. వరద ప్రభావిత గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, క్లోరిన్ మాత్రలు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఆసుపత్రుల పరిసరాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, పంచాయతీ శాఖతో సమన్వయం చేసుకుని పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే కార్యక్రమాలను కచ్చితంగా నిర్వహించి, దోమల పెరుగుదలకు కారణమయ్యే నీటి నిల్వలను తొలగించడం ద్వారా డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి సీజనల్ వ్యాధులను అరికట్టాలని ఆదేశించారు. వరద పరిస్థితులు పూర్తిగా సాధారణ స్థితికి చేరుకునే వరకు ఆరోగ్య సిబ్బంది ప్రధాన కేంద్రాలను విడిచి వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు అవసరమైన ప్రతి వైద్య సేవను సకాలంలో అందించాలని డా. తుకారామ్ రాథోడ్ సూచించారు. వ్యాధుల వ్యాప్తిని ముందుగానే గుర్తించి తక్షణ చర్యలు చేపట్టడం ద్వారా ప్రజారోగ్యాన్ని కాపాడాలని ఆయన వైద్యాధికారులకు స్పష్టం చేశారు.

# ముంపు ప్రభావిత కుటుంబాలకు మంత్రి సీతక్క చేయూత

## దూలాపురంలో 7 ముంపు బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు, దుప్పట్ల పంపిణీ



**మీడియా టుడే01-08-2026 ములుగు జిల్లా**

వాజేడు మండలం దూలాపురం గ్రామంలో ముంపు ప్రభావానికి గురయ్యే కుటుంబాలకు గౌరవ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క గారు అండగా నిలిచారు. గ్రామంలో ముంపు పరిస్థితుల నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తగా ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉన్న 7 కుటుంబాలను గుర్తించి, వారికి నిత్యావసర సరుకులు, దుప్పట్లను మంత్రి సీతక్క గారు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క గారు మాట్లాడుతూ.. భారీ వర్షాలు, వరదల కారణంగా ముంపు ప్రాంతాల్లో నివసించే ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ముంపు పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. ముంపు ప్రభావిత కుటుంబాలకు అవసరమైన నిత్యావసర వస్తువులు, దుప్పట్లు తదితర సహాయక సామగ్రిని అందించడం ద్వారా వారికి తక్షణ ఉపశమనం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో

# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**రాయికల్ -మీడియా టుడే-ఆగస్టు 1:**

రాయికల్ పట్టణంలోని వివిఎస్ గార్డెన్ లో శనివారం బిజెపి పట్టణ అధ్యక్షులు కుర్మ మల్లారెడ్డి ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన మచ్చ నారాయణను పట్టణ శాఖ తరపున ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మచ్చ నారాయణ మాట్లాడుతూ భవిష్యత్తులో పార్టీ పటిష్టం చేయడానికి తీసుకోవాల్సిన నిర్ణయాలతో పాటు రాష్ట్రంలో అధికారం లోకి రావాడానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఇట్టి కార్యక్రమంలో అల్లె నర్సయ్య, కడార్ల శ్రీను, బన్న సంజీవ్, కూనారపు భూమేష్, సురతాని భాగ్యలక్ష్మి, వాసం రమ, తోపారపు ప్రశాంతి, కూనారపు మానస, వేముల మౌనిక, కల్లెడ ధర్మపురి, పుర్రె శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



మీడియా టుడే

ఆదివారం,ఆగస్టు 2, 2026

## పాలేరు డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ జోగుపర్తి మృతి

### నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**నేలకొండపల్లి ఆగస్టు 1 మీడియా టుడే ప్రతినిధి**

నేలకొండపల్లి మండల పరిధిలోని అనాసాగరం గ్రామానికి చెందిన పాలేరు డివిజన్ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ జోగుపర్తి వీరభద్రయ్య. శనివారం మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజిని. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు. బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెర్రిపోతుల సత్యనారాయణ. అనాసాగరం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ షేక్ మదర్ సాబ్. అనా సాగరం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ చిలక బత్తిన వీరబాబు. యూత్ కాంగ్రెస్ నాయకుడు బొడ్డు మధు. బొడ్డు బిక్షం.నేలకొండపల్లి మండలం ప్రైవేట్ ఎలక్ట్రిషన్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ నాగులు మీరా.గ్రామ పంచాయతీ వర్కర్ల సంఘం మండల అధ్యక్షుడు షేక్ రహీంతుల్లా. తాటికొండ కృష్ణయ్య. జోగుపర్తి గోవిందయ్య. తదితరులు పాల్గొన్నారు.

## నిందితులకు 7సంవత్సరాల కఠిన కారాగార శిక్ష

**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 1:**

రాయికల్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన గంజాయి కేసులో ఇద్దరు నిందితులకు ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి సునీత రవీంద్రారెడ్డి 7సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. రాయికల్ మండలం అల్లిపూర్ శివారులో 31అక్టోబర్ 2023న వాహనాల తనిఖీల సందర్భంగా బోదాసు సతీష్ కుమార్, బెక్కం రేవంత్ ల నుండి 1.560 కిలోల డ్రై గంజాయి, ఒక హోండా యాక్టివా ద్విచక్ర వాహనం, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని పోలీసులు ఎన్ డిపిఎస్ చట్టం కింద కేసు నమోదు చేశారు. విచారణ అనంతరం ఇద్దరు నిందితులు నేరం చేసినట్లు నిర్ధారించి, ప్రతి ఒక్కరికి 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10వేల జరిమానా విధించింది. ఎస్సై అజయ్ కేసు నమోదు చేయగా దర్యాప్తు అధికారిగా రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్ వ్యవహరించారు. ప్రభుత్వ అభియోగ పక్ష న్యాయవాదిగా బిట్ల నరసయ్య, ఎస్ఐ శ్రీకాంత్, రాజు నాయక్, నరేష్ కోర్టు విధులు నిర్వహించారు. వీరు నిందితులకు శిక్ష పడే విధంగా సమర్ధవంతంగా దర్యాప్తు నిర్వహించి, కోర్టులో బలమైన సాక్ష్యాధారాలను సమర్పించి కేసులో సహకరించిన జిల్లా పోలీసు శాఖ అభినందించింది. మాదకద్రవ్యాల అక్రమ రవాణా చేసిన, విక్రయించిన, వినియోగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## విబిజీరామ్ జీ జెఏసి నిరసనకు ఫీల్డ్ అసిస్టెంట్లకు సంబంధం లేదు



**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 1:**

విబిజీ రామ్ జీ పథకంలో పనిచేస్తున్న ఏపివో, ఈసీ, టిఏ, సివో ఉద్యోగస్తులు ప్రకటించిన రోజువారి పెన్ డౌన్ నిరసన కార్యక్రమానికి ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎలాంటి సంబంధం లేదని రాయికల్ మండల ఫీల్డ్ అసిస్టెంట్లు స్పష్టం చేశారు. ఈ మేరకు మండల ఫీల్డ్ అసిస్టెంట్లు ఎంపీడీవో బింగి చిరంజీవికి శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్లు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో నిరుపేదలకు ఉపాధి కల్పించేందుకు, జలసిరి పనులు, ఫారం పాండ్లు, ఇంకుడు గుంతల నిర్మాణం వంటి కీలకమైన పనులను ఫీల్డ్ అసిస్టెంట్లు నిర్వహిస్తున్నామని... పెన్ డౌన్ నిరసనలో తాము పాల్గొనడం లేదని, విధులను యథావిధిగా కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు కనికరపు లక్ష్మణ్, మహమ్మద్ నషీర్, తిరుపతి, బైరి శ్రీనివాస్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## రాయిన్‌పల్లి బ్రిడ్జి అంశంపై మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యలు విడ్డూరం: కాంగ్రెస్ నాయకులు

**మెదక్ జిల్లా మీడియా టుడేఆగస్టు 1:**



రాయిన్‌పల్లి బ్రిడ్జి అంశంపై మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయని మెదక్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మందుగుల గంగాధర్, మెదక్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మార్గం నాగరాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఈగ రాజు విమర్శించారు.శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ, బీఆర్ఎస్ పాలనలో పదేళ్ల పాటు రాయిన్‌పల్లి దోని, కట్ట, బ్రిడ్జి సమస్యలను పట్టించుకోలేదని ఆరోపించారు. రాయిన్‌పల్లి కాల్వ, బ్రిడ్జి పరిసర ప్రాంతాల్లో జరిగిన ఇసుక అక్రమ తవ్వకాల కారణంగానే బ్రిడ్జి కుంగిపోయిందని, దీనిపై అప్పటి ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు.మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ సమస్య పరిష్కారానికి వెంటనే స్పందించి మంత్రులు, అధికారులతో చర్చించి రైతులు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రూ.2.31 కోట్ల నిధుల మంజూరుకు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. అలాగే ఎమ్మెల్యే స్థాపించిన మీఈూా స్వచ్ఛంద సంస్థ ద్వారా గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి నిధులు సమకూరుస్తున్నారని పేర్కొన్నారు.నియోజకవర్గంలో అవినీతికి తావులేకుండా ప్రజాపాలన అందిస్తున్న ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ప్రజలు తగిన సమాధానం చెబుతారని హెచ్చరించారు. గత బీఆర్ఎస్ పాలనలో ఇసుక దోపిడీ, అసైన్డ్ భూముల సమస్యలు, అభివృద్ధి లోపాలకు ఎవరు బాధ్యులో ప్రజలకు తెలుసని అన్నారు.ఏడుపాయల దేవస్థానం, మెదక్ ఖిల్లా, మెదక్ చర్చి వంటి పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తూ మెదక్‌ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే రోహిత్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ సమావేశంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మామిడి యాదగిరి గౌడ్, తిమ్మానగర్ సర్పంచ్ యాదగిరి, మంబోజిపల్లి సర్పంచ్ మానస రాములు, కాజిపల్లి సర్పంచ్ కొంగరి యాదగిరి, కాంగ్రెస్ నాయకులు బుదయ్య, నర్సింలు, చింతల వెంకట్, విజయ్, సాయిబాబా, మీఈూా నాయకులు మధు పటేల్, చింతకింది మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ అవసరాలకు నీటిని నిల్వ చేయాలి

### కడెం ప్రాజెక్టును పరిశీలించిన రాష్ట్ర మంత్రుల బృందం



**నిర్మల్ జిల్లా: కడెం (మీడియా టుడే) జర్నలిస్ట్ విలాస్**

భవిష్యత్తు తాగునీరు, సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రాజెక్టుల్లో నీటిని ప్రణాళికాబద్ధంగా నిల్వ చేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో ప్రాజెక్టుల పరిస్థితిని సమీక్షించేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిలతో కూడిన మంత్రుల బృందం శనివారం కడెం ప్రాజెక్టును సందర్శించింది.ప్రాజెక్టు వద్ద ఏర్పాటు చేసిన ఎల్ఈడీ తెరపై అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పూర్తి స్థాయి నీటిమట్టం (ఎఫ్ఆర్ఎల్), ప్రస్తుత ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో, గేట్ల ద్వారా దిగువకు విడుదల చేస్తున్న నీటి పరిమాణం, ప్రస్తుత పరిస్థితులను మంత్రులకు వివరించారు. భవిష్యత్తులో తాగునీరు, సాగునీటి అవసరాలపై కూడా సమగ్ర సమాచారం అందించారు.ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావం, భవిష్యత్తు నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని నీటి నిర్వహణకు శాస్త్రీయ విధానాన్ని అనుసరించాలని సూచించారు. ప్రజలకు ఎట్టి పరిస్థితుల్లోనూ తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రాజెక్టుల నీటిమట్టాలు, పరిస్థితులను ప్రభుత్వం నిరంతరం సమీక్షిస్తుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా కడెం ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితి, నీటిమట్టం, నీటి నిల్వ సామర్థ్యం, సిల్టేషన్ సమస్యలు, నీటి పారుదల నిర్వహణపై మంత్రులకు వివరించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని నీటి వినియోగాన్ని శాస్త్రీయంగా నిర్వహిస్తూ సాగునీటి అవసరాలను తీర్చేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ప్రాజెక్టులో సిల్టేషన్ ప్రధాన సమస్యగా మారిందని, సుమారు 7.5 టీఎంసీల సామర్థ్యం కలిగిన ప్రాజెక్టులో దాదాపు 50 శాతం వరకు పూడిక పేరుకుపోయినట్లు వివరించారు. దీనివల్ల నిల్వ సామర్థ్యం తగ్గుతున్న నేపథ్యంలో సమస్య పరిష్కారానికి దీర్ఘకాలిక కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. నీటిమట్టం 674--675 మీటర్లకు చేరినప్పుడు పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ రోజుల్లో నీటి విడుదల చేపట్టే విధంగా ప్రణాళిక సిద్ధం చేసినట్లు చెప్పారు. పూడిక సమస్యను దశలవారీగా తగ్గించి ప్రాజెక్టు నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు అవసరమైన సాంకేతిక చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ పర్యటనలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, ఏఎస్పీ సాయి కిరణ్, ప్రజాప్రతినిధులు, ఇరిగేషన్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగా నర్సింహులు బాధ్యతల స్వీకరణ

**మహబూబ్‌నగర్, మీడియా టుడే ప్రతినిధి ఆగస్టు 1:-**

మహబూబ్‌నగర్ జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి (సి.పి.ఓ)గా బి. నర్సింహులు శనివారం బాధ్యతలు స్వీకరించారు. గణాంక శాఖ డైరెక్టర్, హైదరాబాద్ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఆయనకు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.ఇటీవల జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి కె. రవీందర్ జూలై 31న పదవీ విరమణ చేయడంతో ఏర్పడిన ఖాళీని భర్తీ చేస్తూ, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయంలో గణాంక అధికారిగా విధులు నిర్వహిస్తున్న బి. నర్సింహులను సి.పి.ఓగా నియమించారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం నూతన జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి నర్సింహులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ప్రణాళిక, గణాంక విభాగాల పనితీరు మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. నూతన సి.పి.ఓగా బాధ్యతలు చేపట్టిన నర్సింహులకు జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, గణాంక శాఖ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది అభినందనలు తెలియజేసి, వారి పదవీకాలం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.



## అన్నాభావు సాటే ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలి ఎమ్మెల్యే



**భైంసా ఆగస్టు 01 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**

మహనీయుడు అన్నాభావు సాటే చూపిన మార్గం నేటి సమాజానికి ఆదర్శమని, ఆయన ఆశయా లకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ జీవించాలని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామరావు పటేల్ అన్నారు. శనివారం అన్నాభావు సాటే 106వ జయంతి సందర్భంగా భైంసా పట్టణంలోని అన్నాభావు సాటే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి అన్నాభావు సాటే చేసిన సేవలు చిరస్మరణీ యమని కొనియాడారు. తన రచనలు, ఆలోచనలు, ఉద్యమాల ద్వారా సమాజంలో చైతన్యాన్ని నింపిన గొప్ప రచయిత, సామాజిక సంస్కర్తగా ఆయన గుర్తింపు పొందారని తెలిపారు. కుల, మత, వర్గ భేదాలకు అతీతంగా సమానత్వ సమాజ నిర్మాణం కోసం ఆయన జీవితాంతం కృషి చేశారని పేర్కొన్నారు.సమాజంలో వెనుకబడిన వర్గాలకు విద్య, హక్కులు, ఆత్మగౌరవం కల్పించాలనే లక్ష్యంతో అన్నాభావు సాటే నిరంతరం పోరాడారని ఎమ్మెల్యే తెలిపారు. యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని సూచించారు. ఆయన బోధనలు నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు.అనంతరం అన్నాభావు సాటే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మెల్ల దత్తాత్రి, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొని అన్నాభావు సాటేకు ఘనంగా నివాళులర్పించారు.

## వైద్యులు సమయపాలన పాటించాలి

### - కలెక్టర్ సత్యప్రసాద్





**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 1:**

వైద్యులు సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశించారు. రాయికల్ పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంను శనివారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి సేవలు, ల్యాబ్ రికార్డ్స్, ఐపీ రికార్డ్స్, మెడికల్ ఫార్మసిలను పరిశీలించారు. ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషంట్లని వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలు మెరుగు పరచాలని, డాక్టర్లు సమయ పాలన పాటించాలని, ఆసుపత్రిలో అటెండెన్స్ బయోమెట్రిక్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. డెంగ్యూ, వైరల్ ఫీవర్లకు మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని....ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి కోఆర్డినేషన్ డాక్టర్ రామకృష్ణ, తహశీల్దార్ నాగార్జున, ఎంపిడివో చిరంజీవి, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్య అందించాలి**

మండలంలోని ఉప్పుమడుగు కస్తూర్బా గాంధీ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలను సందర్శించి విద్యార్థుల స్థితిగతులను, వారికి కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా విద్యా ప్రమాణాలు, మౌళిక సదుపాయాల తీరును పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రతీ విద్యార్థిపై ప్రత్యేక దృష్టి సారించాలని, సర్కారు బడుల్లో క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని, భావి తరాలకు అవసరమైన విద్యా బోధన చేయడం జరుగుతున్నదని తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేసి విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా..లేదా అనే విషయాన్ని పిల్లలను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, భోజన తయారీ విషయంలో నాణ్యతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని .... పరిసరాల పరిశుభ్రతను పాటించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న నూతన భవనాన్ని పరిశీలించి ఆగష్టు 31 లోగా నాణ్యత ప్రమాణాలతో పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఈవో రాము, తహసీల్దార్ నాగార్జున, ఎంపిడివో చిరంజీవి, ప్రిన్సిపాల్ శోభారాణి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ విద్యార్థులను నేరస్తులతో పోల్చిన సీఎం రేవంత్ రెడ్డి

**- నారాయణఖేడ్ లో భగ్గుమన్న నిరసనలు -?రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన బీజేపీ నాయకులు**

**- తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాం**



**నారాయణఖేడ్:**

?భవిష్యత్తును నిర్మించాల్సిన ఇంజనీరింగ్ విద్యార్థులను, నిరుద్యోగులను నేరస్తులతో (క్రిమినల్స్) పోలుస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై నారాయణఖేడ్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు సిందోల్ దశరథ్ పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ఆధ్వర్యంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు సీఎం రేవంత్ రెడ్డి ఇంజనీరింగ్ విద్యార్థులపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా నారాయణఖేడ్ పట్టణ కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు సిందోల్ దశరథ్, పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్, కార్యదర్శి రవికుమార్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ పట్నం మాణిక్, కో కన్వీనర్ సాయి, జ్ఞానేశ్వర్ సగుణాకర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తుంటే పోలీసులు అడ్డుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి వైఖరికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రాత్రింబవళ్లు కష్టపడి ఇంజనీరింగ్ చదువుకుంటూ, ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న విద్యార్థులను నేరస్తులతో పోల్చడం వారి ఆత్మగౌరవాన్ని తీవ్రంగా గాయపరచడమేనని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పి, తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు నిరుద్యోగులకు అనేక హామీలిచ్చి, ఇప్పుడు వారి సమస్యలను పరిష్కరించాల్సింది పోయి అవమానకరంగా మాట్లాడటం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు.?" తెలంగాణ సమాజానికి వెన్నుముక లాంటి ఇంజనీరింగ్ విద్యార్థులపై 'క్రిమినల్స్' అని ముద్ర వేయడం దారుణం. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడితే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారు. బీజేపీ నాయకులు, నారాయణఖేడ్ మండల ప్రధాన కార్యదర్శి సచిన్, సాయందర్,ఎస్టీ మోర్చా అధ్యక్షులు పవన్, కిసాన్ మోర్చా అధ్యక్షులు గౌడ దశరథ్,అరవింద్, అశోక్,మహమ్మద్ అబ్బు, విఠల్ సాగర్,మోహన్, సంగమేష్,తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103